ప్రజాహితమే మా అభిమతం
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
Telangana
హైదరాబాద్
బుధవారం, 05 ఫిబ్రవరి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.
సంపుటి: 16 | సంచిక: 35
పేజీలు: 08 | వెల: రూ.2:00
WWW.SAKSHYAM.COM



## నేడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు

- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
- హ్యాట్రిక్ విజయం సాధించాలని ఆప్ పోరాటం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి4(సాక్ష్యం): బుధవారం ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఢిల్లీ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. ఢిల్లీలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాల మిగతా 2 లో..



## టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలకు మార్గం సుగమం

### పిటిషన్లను కొట్టివేసిన సుప్రీంకోర్టు

హైదరాబాద్,ఫిబ్రవరి4(సాక్ష్యం): తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ప్రారంభమైంది. కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలపై చర్చ మొదలైంది. సామాజిక, ఆర్థిక సర్వే నివేదికలు ఉభయసభల ముందుకు తీసుకొచ్చింది ప్రభుత్వం. తెలంగాణ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కులగణన రిపోర్ట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సామాజిక, మిగతా 2 లో..

ఎస్సీ వర్గీకరణ కమిషన్ సారాంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. ఎస్సీలలో మొత్తం 59 ఉపకులాలను వర్గీకరణ కమిషన్ గుర్తించిందని ఆయన తెలిపారు. ఎస్సీలను మూడు గ్రూపులుగా వర్గీకరించాలని కమిషన్ సిఫార్సు చేసిందని ఆయన చెప్పారు. ఎస్సీ కులాలను గ్రూప్ 1, 2, 3లుగా వర్గీకరించాలని సిఫార్సు చేసిందని, మొత్తం 15 శాతం ఎస్సీ రిజర్వేషన్‌ను ఈ మూడు గ్రూపులకు పంచుతూ సిఫార్సు చేసినట్లు ఆయన వెల్లడించారు. గ్రూప్-1లోని 15 ఉపకులాలకు 1 శాతం, గ్రూప్-2లోని 18 ఉపకులాలకు 9 శాతం, గ్రూప్-3లోని 26 ఎస్సీ ఉపకులాలకు 5 శాతం రిజర్వేషన్‌ను కమిషన్ సిఫార్సు చేసిందని ఆయన తెలిపారు. గ్రూప్-1లోని 15 ఎస్సీ ఉపకులాల జనాభా 3.288 శాతం, గ్రూప్-2లోని 18 ఎస్సీ ఉపకులాల జనాభా 62.748 శాతం, గ్రూప్-3లోని 26 ఎస్సీ ఉపకులాల జనాభా 33.963 శాతం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

### కమిషన్ నివేదిక మేరకు
# రిజర్వేషన్ల అమలు
### ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ప్రకటన
### వర్గీకరణ అమలుకు కట్టుబడి ఉన్నట్లు సీఎం వెల్లడి

తనజీవితంలో చరిత్రలో నిలిచిపోయే రోజు
అసెంబ్లీలో ప్రకటన చేసిన సీఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్,ఫిబ్రవరి4(సాక్ష్యం): ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కోర్టు తీర్పు అమలు కోసం ఏకసభ్య కమిషన్ వేశామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన చేశారు. వర్గీకరణ చేయాలని ఏకసభ్య కమిషన్ సిఫారసు చేసింది. కమిషన్ పలు జిల్లాల్లో పర్యటించి సమగ్ర నివేదిక రూపొందించింది. నేరుగా ప్రజలను కలుసుకుని విజ్ఞప్తులు సేకరించింది. మరికొందరు కమిషన్‌కు ఆన్‌లైన్ ద్వారా విజ్ఞప్తులు అందించారు. 82 రోజుల్లో కమిషన్ తన నివేదికను అందించింది. 15 శాతం ఎస్సీ రిజర్వేషన్లను 3 గ్రూపులకు పంచుతూ కమిషన్ సిఫారసు చేసింది. ఎస్సీల్లో మొత్తం 59 ఉప కులాలను

## కులగణన సర్వేపై సభలో వాడీవేడి చర్చ

### బీసీలకు పథకాల్లో లబ్ధి చేకూర్చాలన్నదే లక్ష్యం

- పార్టీ పరంగా స్థానిక ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు ఇస్తాం
- విపక్ష పార్టీలు ఇందుకు సిద్ధంగా ఉన్నాయా చెప్పాలి
- దేశంలోనే తొలిసారిగా కులగణన సర్వే చేపట్టాం
- నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి
- కులగణన సర్వేపై రాజకీయాలు చేయొద్దన్న మంత్రి పొన్నం
- కులగణన సర్వేలో పాల్గొనని అధికార పార్టీ నేతలు
- భూముల వివరాలు ఇవ్వాల్సి వస్తుందని బాయ్‌కాట్
- అసెంబ్లీలో సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్,ఫిబ్రవరి4(సాక్ష్యం): బిసి కులగణన సర్వేపై తెలంగాణ అసెంబ్లీలో వాడీ వేడి చర్చ జరిగింది. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు చేసిన ఆరోపణలను సీఎం రేవంత్‌రెడ్డి తిప్పికొట్టారు. భారాస నేతలు సర్వేలో ఎందుకు పాల్గొనలేదని నిలదీశారు. ఇలా పాల్గొనని నేతలకు సభలో మాట్లాడే అర్హత లేదన్నారు. వారికి మైక్ ఇవ్వొద్దని స్పీకర్‌ను కోరారు. 'కులగణన సర్వే 50 రోజులు జరిగితే .. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు పద్మారావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మహబూబ్‌నగర్ భాజపా ఎంపీ డీకే అరుణ సర్వేలో పాల్గొనలేదు. సర్వేలో భూమి వివరాలు చెప్పాలని ఫామ్‌లో ఒక కాలమ్ ఉంటే.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఎవరూ సమాచారం మిగతా 2 లో..

### కులగణన సర్వేల లెక్కల్లో
## పొంతన లేదు

- జనాభాను తక్కువ చేసి చూపారన్న విపక్షాలు
- సర్వే తీర్మానంతో సరిపోదన్న భారాస, భాజపా
- సమగ్రత లేదన్న శ్రీనివాసయాదవ్, పాయల శంకర్
- కులగణన సర్వే పెట్టి చేతులు దులుపుకుంటే ఎలా?
- సభలో ప్రభుత్వాన్ని నిలదీసిన కూనంనేని
- కులగణన లెక్కలపై సమగ్ర చర్చ జరగాల్సి
- మండలిలో బిఆర్ఎస్ నేతలు కవిత, చారిల డిమాండ్

చర్చ అనంతరం మండలి నిరవధికంగా వాయిదా వేసిన గుత్తా

హైదరాబాద్,ఫిబ్రవరి4(సాక్ష్యం): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన కులగణన సర్వేపై వాడివేడి చర్చ జరిగింది. కులగణన సర్వే నివేదికలో పొందుపర్చిన అంశాలపై భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్, భారాస ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పలు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. కులగణన సర్వేపై కొన్ని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని భారాస నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. 'గత 15 ఏళ్లలో బీసీ జనాభా అంతగా పెరగలేదని, ఎస్సీ, ముస్లింల జనాభా తగ్గినట్లు సర్వే నివేదిక చెబుతోంది. జీహెచ్ఎంసీలో 30 శాతం కూడా సర్వేలో పాల్గొనలేదు. అంతేకాకుండా చాలామంది వివరాలు చెప్పలేదు. కేవలం సర్వే చేయించి, తీర్మానం చేస్తే సరిపోదు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు చట్టబద్ధత కల్పించాలి. ఏ కులం జనాభా ఎంతో ప్రభుత్వం వెల్లడించాలి. సర్వేలో 56 అంశాలు ప్రస్తావించారు. అందుకే చాలా మంది వివరాలు చెప్పలేదు. ఫార్మాట్ మార్చి మరోసారి సర్వే చేయించాలి. సర్వే నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని త మిగతా 2 లో..

# వికసిత భారత్ తమ ధృడసంకల్పం
### ఆ లక్ష్యం దిశగా పయనిస్తున్నాం

- రాష్ట్రపతి ప్రసంగంలో ఇదే స్పష్టం చేశాం
- రాబోయే 25 ఏళ్ల కాలానికి ప్రజల్లో విశ్వాసం పాదుకొల్పాం
- తప్పడు హామీలతో ప్రజలను మోసం చేయడం లేదు
- కొందరు సెల్ఫీలు దిగుతూ.. అద్దాల మేడల్లో ఉంటారు
- ప్రతి రూపాయి గ్రామానికి చేరుకునేలా చూస్తున్నాం
- రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి మోడీ సమాధానం



న్యూఢిల్లీ,ఫిబ్రవరి4(సాక్ష్యం): రాష్ట్రపతి ప్రసంగం 'వికసిత్ భారత్' లక్ష్యంపై దేశ దృఢసంకల్పాన్ని పునరుద్ఘాటించిందని ప్రధాని మోడీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని, మరోసారి తమ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి పధ్నాలుగు సార్లు సమాధానం ఇచ్చే అదృష్టాన్ని దేశ ప్రజలు తనకు ఇచ్చారని, ఇందుకు తాను ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంటులో రాష్ట్రపతి చేసిన ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి లోక్‌సభలో ప్రధాని సమాధానమిస్తూ, 'మనం 2025లో ఉన్నారు. ఒకరకంగా 21వ శాతాబ్దంలో 25 శాతం ముగిసిపోయింది. 20వ శతాబ్దంలో స్వాతంత్ర్యం తరువాత, 21వ శతాబ్దంలో 25 ఏళ్లలో ఏం జరిగిందనేది కాలమే చెబుతుంది. రాష్ట్రపతి ప్రసంగాన్ని జాగ్రత్తగా గమనిస్తే, రాబోయే 25 ఏళ్లలో, వికసిత్ భారత్ దిశగా ప్రజల్లో విశ్వాసం పాదుకొలపే దిశగా పనిచేయనున్నాం. వికసిత్ భారత్ లక్ష్యాన్ని రాష్ట్రపతి ప్రసంగం ప్రతిబింబించింది. సరికొత్త ధీమాను కల్పిస్తూ, సామాన్య ప్రజానీకానికి స్ఫూర్తిగా నిలిచిందని మోదీ అన్నారు. 'గరీబీ హటోవా' నినాదంపై మాట్లాడుతూ. ప్రభుత్వం తప్పుడు హామీలు ఇవ్వదని, ప్రజలకు నిజమైన అభివృద్ధిని అందిస్తుందని ప్రధాని అన్నారు. ఇంతవరకూ పేదలుకు 4 లక్షల గృహాలు ఇచ్చామని, గతంలో మహిళలు బహిర్భూమి సిస్టమ్ లేక అవస్థలు పడవారని, ఎవరైతే అన్ని సౌకర్యాలు ఉన్నారో వారికి ఇలాంటి అవసరాలు అర్థం కావని పరోక్షంగా ప్రతిపక్ష కాంగ్రెస్‌కు మిగతా 3 లో..

### ఫిరాయింపుదారులకు
# షాక్
### సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నోటీసులు

హైదరాబాద్,ఫిబ్రవరి4(సాక్ష్యం): పార్టీ మారిన ఎమ్మెల్యేకు షాక్ తగిలింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. పార్టీ ఫిరాయింపులపై లిఖిత పూర్వక సమాధానం చెప్పాలని నోటీసుల్లో పేర్కొన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని సుప్రీంకోర్టును బీఆర్ఎస్ ఆశ్రయించిన మిగతా 3 లో..



## దేశంలో మరిన్ని సివిల్ ఏవియేషన్ కాలేజీలు రావాలి

### కర్నాటక విజయపురికి విమానప్రయాణాలు సాగించండి
### రాజ్యసభలో ప్రశ్నించిన సుధామూర్తి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి4(సాక్ష్యం): దేశంలో మరిన్ని సివిల్ ఏవియేషన్ కాలేజీలు ఏర్పాటు చేయాలన్న రాజ్యసభ ఎంపీ సుధామూర్తి, విజయపురకు విమానాలు ఎప్పుడు వస్తాయని రాజ్యసభలో ప్రశ్నించారు. రాజ్యసభలో సుధామూర్తి మాట్లాడుతూ.. 'కర్ణాటకలో ప్రముఖ టూరిస్ట్ స్పాట్ విజయపుర. పర్యాటకుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఎయిర్ పోర్ట్ సిద్ధం చేశారు. దీనిపై కర్ణాటక ప్రభుత్వంతో నేను మాట్లాడాను. కేంద్ర ప్రభుత్వం తమకు అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. ఈ సందర్భంగా ఓ విషయం అడుగుతున్నాను. విజయపురకు విమానాలు ఎప్పుడు ప్రారంభం కానున్నాయి. నేను ఎప్పుడు అడిగినా త్వరలోనే తెలుస్తుందని చెబుతున్నారు. ఈసారి అలా కాదు. కచ్చితంగా దీనిపై మాకు సమాధానం కావాలి. 54 సివిల్ ఏవియేషన్ కాలేజీలు ఉన్నాయి. 140 కోట్ల భారతీయులకు ఇది చాలా తక్కువ అని నా అభిప్రాయం. దేశ వ్యాప్తంగా ఎన్నో ప్రాంతాల్లో మిగతా 3 లో..

### అక్రమ వలసదారులను లక్ష్యంగా
# ట్రంప్ చర్యలు

- కొనసాగుతోన్న బహిష్కరణ ఆపరేషన్
- ఆయా దేశాలకు ప్రత్యేక విమానాల్లో పంపిస్తున్న అధికారులు
- 205 మంది భారతీయులను విమానాల్లో పంపివేత



న్యూఢిల్లీ,ఫిబ్రవరి4(సాక్ష్యం): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులను లక్ష్యంగా చేసుకున్నారు. దీంతో అమెరికా చరిత్రలోనే అతిపెద్ద అక్రమ వలసదారుల బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. అక్రమంగా ఉంటున్న వారిని గుర్తించి అధికారులు ఆయా దేశాలకు ప్రత్యేక విమానాల్లో పంపిస్తున్నారు. తాజాగా భారత్‌కు చెందిన అక్రమ వలసదారులతో కూడిన మిలటరీ విమానం భారత్‌కు బయలుదేరింది. అందులో 205 మంది భారతీయులు ఉన్నారని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ విషయాన్ని అక్కడి అధికారులు వెల్లడించినట్లు ప్రముఖ న్యూస్ ఏజెన్సీ మిగతా 2 లో..

### కులగణనకు కేబినేట్
# ఆమోదం

- అన్ని రాష్ట్రాల్లో డిమాండ్ వస్తుందని వెల్లడి
- దేశవ్యాప్తంగా సర్వే చేయాలని కోరుతూ తీర్మానం
- ఫిరాయింపుదారులకు నోటీసులు రొటీన్ ప్రాసెస్
- కేబినేట్ భేటీలో సింఎం రేవంత్ రెడ్డి కామెంట్స్

హైదరాబాద్,ఫిబ్రవరి4(సాక్ష్యం): తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అవడం హాట్ టాపిక్‌గా మారింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. ఫిరాయింపు మీద లిఖిత పూర్వక సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. తాజాగా ఈ వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ప్రొసీజర్‌లో మిగతా 3 లో..


## ఉపాధిహామీలో 1.55 కోట్ల మంది కార్మికుల తొలగింపు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి4(సాక్ష్యం): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఉన్న వారిలో 2022-24 మధ్యకాలంలో 1.55 కోట్ల మంది కార్మికుల పేర్లను తొలగించినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయమంత్రి కమలేశ్ పాసవాన్ లోక్‌సభలో ఈ విషయాన్ని వెల్లడించారు.

2022-23 ఆర్థిక సంవత్సరంలో 86,17,887 మంది, 2023-24లో 68,86,532 మంది కార్మికుల పేర్లను తొలగించినట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. రెండేళ్లలో మొత్తంగా 1,55,04,419 మంది కార్మికుల పేర్లను తొలగించామన్నారు.

నకిలీ, తప్పుడు జాబ్ కార్డులు, గ్రామాల నుంచి కార్మికుల కుటుంబాలు తరలిపోవడం లేదా సంబంధిత గ్రామాలను పట్టణాలుగా వర్గీకరించడం తదితర అంశాలు ఇందుకు కారణంగా చెప్పారు.

### బంగారం ధరలకు
# రెక్కలు
### ట్రంపం నిర్ణయాలతో అంతర్జాతీయ ప్రభావం



న్యూఢిల్లీ,ఫిబ్రవరి4(సాక్ష్యం): మెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు, బంగారం ధరలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. కెనడా, మెక్సికో, చైనా ఉత్పత్తులపై టారిఫ్‌లు ప్రకటించిన ట్రంప్ .. తదుపరి మెక్సికోకు మాత్రం విరామం కల్పించారు. అమెరికా వస్తువులపై పన్ను విధిస్తామని కెనడా ప్రకటించగా, చైనా కూడా ప్రతిస్పందించనున్న నేపథ్యంలో సోమవారం అమెరికా సహా ప్రపంచవ్యాప్త స్టాక్‌మార్కెట్లు నష్టపోయాయి. అనిశ్చితి పరిస్థితుల్లో ఆర్థికంగా భరోసా ఇచ్చే పసిడిపైకి పెట్టుబడులు మళ్లడంతో అంతర్జాతీయ విపణిలో పుత్తడి ధర మిగతా 3 లో..

# సాక్ష్యం

హైదరాబాద్
బుధవారం, 05 ఫిబ్రవరి 2025




## సంపాదకీయం

### అవినీతి వ్యతిరేక పోరాటం పేరుతో వంచించిన కేజ్రీవాల్ !

అన్నాహజారే అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరి..ఆయనకు తానే ఏకలవ్య శిష్యుడిగా ప్రచారం చేసుకుని.. రాజకీయాల్లోకి వచ్చిన ఓ ఐఆర్ఎస్ అధికారి అరవింద్ కేజ్రీవాల్..అవినీతి మరకలతో ఇప్పుడు మరోమారు తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. అవినీతి మట్టుబెట్టేందుకు అవినీతికి వ్యతిరేకంగా జన లోక్‌పాల్ బిల్లుకోసం అన్నాహజారే నేతృత్వంలో జరిగిన ఉద్యమమే ఆమ్ ఆద్మీ పార్టీ పుట్టుకకు దారితీసింది. ఢిల్లీ వీధుల్లో ఒకప్పుడు ఆప్ సంచలనంగా మారింది. ఆప్ టోపీలు ధరించి హమ్ ఆమ్ ఆద్మీ హాం.. అనేవారు. అవినీతిపై పోరాటాలు చేశారు. సామాజిక సమస్యలపై నృత్య రూపకాలు ప్రదర్శిస్తూ ప్రజలను ఆకట్టుకునేవారు. సామాన్య ప్రజలకోసం ఇంతగా ఆలోచించిన పార్టీ లేదని, అవినీతికి అంతం ఆనాలంటే ఆప్ రావాలన్న పార్టీగా గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యమంత్రి అయిన కొత్తలో కేజ్రీవాల్ ప్రజా సమస్యలపై కేంద్రంపై పోరాడేందుకు నిరసన ప్రదర్శనలు నిర్వహించేవారు. దేశ వ్యాప్తంగా ఒకప్పుడు మాయావతి నేతృత్వంలోని బహుజన సమాజ్ పార్టీ సృష్టించిన సంచలనమే ఆప్ కూడా సృష్టించింది. కేజ్రీవాల్‌తో చేతులు కలిపేందుకు ఎందరో మేధావులు అనేక రాష్ట్రాల్లో ముందుకు వచ్చారు. వారిలో లోక్‌సత్తా జయప్రకాశ్ నారాయణ్ వంటి వారు ఉన్నారు. అలాంటి ఆప్ పూర్తిగా కనుమరుగు అయ్యే ప్రమాదం ఏర్పడింది. ఈ క్రమంలో తాజాగా ఢిల్లీ ఎన్నికల్లో గెలిస్తేనే.. కేజ్రీవాల్ రాజకీయ భవితవ్యం ఉన్నట్లు. లేకుంటే ఆయనకు రాజకీయ సమాధి తప్పదు. అవినీతిపై పోరాటంలో కాంగ్రెస్‌పై యుద్ధం ప్రకటించిన కేజ్రీవాల్..అనతి కాలంలోనే దేశ ప్రజల మనసులు గెల్చుకున్నారు. ప్రజలు రాజకీయ నాయకుల అవినీతి పట్ల ఎంత ఆగ్రహంగా ఉన్నారనడానికి కేజ్రీవాల్ ఎదుగుదలే కారణం. కానీ అనతి కాలంలోనే కేజ్రీవాల్ నిజస్వరూపం బయటపడింది. ఆయన ముసుగు తొలగింది. అవినీతికి కేంద్రంగా కేజ్రీవాల్ రాజకీయాలు నడిచాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఇందుకు పరాకాష్ట. అలాగే తన ఇంటిని వందల కోట్లతో అద్భుతంగా..అంటే బిజెపి మాటల్లో శీష్‌మహల్‌గా మార్చుకున్న తీరు ఆయన ప్రతిష్టను బాగా దిగజార్చింది. కాంగ్రెస్ అవినీతిని వ్యతిరేకించిన కేజ్రీవాల్.. కాంగ్రెస్ పంచనే చేరారు. ఇప్పుడు ఢిల్లీలో మాత్రం ఆయనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరాడు తోంది. ఆయన మంత్రులు అంతా అవినీతిలో పట్టుబడ్డారు. నిప్పులేనిదే పొగరాదన్నట్లు ...కేంద్రం ఎంతగా కక్షకట్టి కేసులు పెట్టినా..అవినీతి లేనిదే ఇవి నిలవవు. లిక్కర్ కేసులో బిఆర్ఎస్ అధినేత కవిత దొరకడంతోనే అవినీతి ఉందని స్పష్టం అయ్యింది. ఈ క్రమంలో కేజ్రీవాల్ ఎంతగా ఇప్పుడు అరిచి గీపెట్టినా ప్రజలు నమ్ముతారని అనుకోవడానికి లేదు. గెలుపు కోసం అవినీతి వ్యతిరేక పోరాటాన్ని పక్కన పెట్టిన కేజ్రీవాల్, ఉచిత పథకాలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నంలో రాజకీయాలు మొదలు పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలు పక్కన పోయాయి. కేవలం తన స్వార్థ రాజకీయాలు మొదలు పెట్టారు. అందుకే పదేళ్లుగా ఢిల్లీ పీఠం పట్టుకుని గద్దెకు అతుక్కు పోయిన కేజ్రీవాల్‌కు ఈ ఎన్నికలు అంత సులువు కాదు. ఆయన పక్కన ఉన్న ఎమ్మెల్యేలు అంతా పార్టీని వీడుతున్నారు. కేజ్రీవాల్తీరుపట్ల అసంతృప్తి తెలిసిన వారు బయట పడుతున్నారు. అందుకే ఢిల్లీలో 2013 నుంచీ ముఖ్యమంత్రిగా ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ భవిష్యత్ ఏమిటి అన్న విషయం గతంలో ఏనాడు లేని విధంగా చర్చ జరుగుతోంది. ఎందుకంటే అవినీతి అన్న వ్యవహారం నుంచి కేజ్రీవాల్ వైదొలిగారు. బిజెపిని ఢీకొంటున్నట్లు భ్రమలు తొలగిపోయాయి. పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ రాజకీయంగా బీజేపీని ఒంటరిగా ఢీకొంటున్నారు. ఆ తరవాత అంతటి తెగువతో అరవింద్ కేజ్రీవాల్ రాజకీయంగా బిజెపికి ఎదురొడ్డి నిలిచారు. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఢిల్లీలో బీజేపీ మొత్తం ఏడు లోక్‌సభ సీట్లు దక్కించుకున్నా, ఆపైనెల తర్వాత 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి పూర్తి మెజారిటీ తెచ్చిపెట్టింది. అది కేజ్రీవాల్ పట్ల ప్రజలకున్న విశ్వాసంగా చూడాలి. తన పథకాల్లో ప్రజల్లో ఆదరణ లభించడంతో తనకు తిరుగులేదని భావించి ఒక దశలో ప్రధానమంత్రి పదవి కోసం కూడా కలలు కన్న కేజ్రీవాల్, ఆ దిశగా రాజకీయాలు నడిపారు. అదే కేజ్రీవాల్ ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుంచి గట్టి పోటీ ఎదుర్కొంటున్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, అధునాతనంగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాలలు, మహిళలు బస్సెక్కితే ఉచితంగా ప్రయాణించేందుకు గులాబీ రంగు టికెట్, మొహల్లా వైద్యశాలలు.. వీటన్నిటితో ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్ వైపే మొగ్గు చూపారు. ఈ క్రమంలో పథకాలతో ప్రజలను బురిడీ కొట్టించవచ్చని కేజ్రీవాల్‌కు అర్థం అయిపోయింది. అందుకే అవినీతి వ్యతిరేక ఉద్యమకారుని వదిలేశారు. తానే అవినీతికి కేంద్రంగా మారారు. తన పార్టీవారు, మంత్రులు పలువురు ఇందులో కూరుకుపోయారు. చివరకు లిక్కర్ కేసులో కేజ్రీవాల్ జైలుకు వెళ్ల వచ్చారు. ఈ క్రమంలో 2020లో వచ్చిన ఫలితాలను ఇప్పుడు పునరావృత మవుతాయని చెప్పలేని పరిస్థితి ఢిల్లీలో నెలకొంది. 2019లో మాదిరి 2024లో కూడా బీజేపీ మరోసారి మొత్తం ఏడు లోక్‌సభ సీట్లు సాధించింది. దీన్ని బట్టి ఢిల్లీ ప్రజలు జాతీయ స్థాయిలో నరేంద్రమోదీనే ప్రధాని కావాలని ఆకాంక్షిస్తున్నారని రెండోసారి రుజువైంది. కాని అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి కేజ్రీవాల్‌ను ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారని ఖచ్చితంగా చెప్పేందుకు తగిన కారణాలు కానరావడం లేదు. ఎందుకంటే అవినీతి వ్యవహారంతో కేజ్రీవాల్ ప్రతిభ మసకబారింది. ఆమ్ ఆద్మీ పార్టీ కూడా స్వయంగా తన ప్రతిష్ట దిగజారిపోయేలా చేసుకుంది. ఏ అవినీతి పునాదిగా ఆయన పార్టీ అవతరించిందో ఆ అవినీతే కాలగాలంలో ఆయనని చుట్టుముట్టుకుంది. తనకుటుంబం విలాసవంతమైన భవనాన్ని నిర్మించుకోవడమే కాదు, ప్రభుత్వ పథకాల్లో కూడా వాటా కొట్టేయడం గురించి విజిలెన్స్ నివేదికల్లో బయటపడింది. మొహల్లా క్లినిక్‌లలో నకిలీ పేషంట్లను సృష్టించారని, జరగని వైద్య పరీక్షలను జరిగినట్లు చూపించారని, నాణ్యత లేని మందులు సరఫరా చేశారని ఈ నివేదికలు వెల్లడించాయి. ఒకప్పుడు ఎలాంటి మచ్చలేని ఆమ్ ఆద్మీ పార్టీ అవినీతి పాకాలు వంటబట్టించుకుంది. అణగారిన వర్గాల నుంచి అవతరించిన పార్టీలకు కూడా అవినీతి చెదలు పట్టడం రాజకీయాలకు దురదృష్టం. తెలంగాణ సాధనలో కెసిఆర్ ఎంతగానో పోరాడినా అవినీతి ఇప్పుడు ఆయన పార్టీని కూడా మింగేసింది. జగన్ అవినీతి రాజకీయాలు కూడా ఎపిలో వైసిపిని ముంచాయి. అవినీతికి సంబంధించి మాట్లాడితే ప్రజలు ఛీత్కరించే పరిస్థితి వచ్చింది. దీంతో ఇప్పుడు కేజ్రీవాల్ పతనం కూడా ఆశ్చర్యానికి గురిచేయదనే చెప్పాలి.

## కమిషన్ నివేదిక మేరకు
# రిజర్వేషన్ల అమలు

మొదటిపేజీ తరువాయి..

(గ్రూప్–1, 2, 3గా వర్గీకరించాలని కమిషన్ సిఫారసు చేసింది.(గ్రూప్–1లోని 15 ఉపకులాలకు 1 శాతం రిజర్వేషన్ (జనాభా 3.288 శాతం), (గ్రూప్–2లోని 18 ఎస్సీ ఉపకులాలకు 9శాతం రిజర్వేషన్ (జనాభా 62.74 శాతం), (గ్రూప్–3లోని 26 ఉప కులాలకు 5శాతం రిజర్వేషన్ (జనాభా 33.963శాతం) కల్పించాలని వర్గీకరణ కమిషన్ తన నివేదికలో పేర్కొంది. ఎస్సీ కులాల గ్రూప్‌లకు రోస్టర్ పాయింట్లు, క్రిమీలేయర్ విధానాన్ని కూడా అమలు చేయాలని కమిషన్ సిఫారసు చేసింది. ఎస్సీ వర్గీకరణ, కులగణన.. నా రాజకీయ జీవితంలో అత్యంత సంతృప్తినిచ్చిన అంశాలు. నా రాజకీయ జీవితంలో ప్రత్యేకంగా గుర్తుండి పోతుందని సీఎం రేవంత్ అన్నారు. ఎందరో ముఖ్యమంత్రులకు రాని అవకాశం నాకు వచ్చింది. చాలా రాజకీయ పార్టీలు ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ఓటు బ్యాంకుగా చూశాయి తప్ప.. ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే ప్రయత్నం చేయలేదు. అందుకే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించడం ద్వారా సమాజంలో తరతరాలుగా నిర్లక్ష్యానికి, దోపిడీకి గురైన వారికి న్యాయం చేయాలని సంకల్పించాం. వర్గీకరణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరుతున్నా అని రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. 30, 40 ఏళ్ల నాటి ఆకాంక్ష నేడు సాకారం అవుతోందని మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. ఎస్సీ వర్గీకరణ వల్ల కొందరిలో భయం, అభద్రతాభావం కలుగుతోంది. వర్గీకరణ వల్ల ఎవరి ప్రయోజనాలకు విఘాతం కలగదు. అంటరానితనం అనేది ప్రపంచం అంతటా ఉంది. ఎంత చదువుకున్నా.. ఎంత ఎదిగినా.. ఎక్కడో ఒకచోట వివక్ష ఎదుర్కోవాల్సి వస్తుంది. గాంధీజీ, అంబేద్కర్ వంటి మహనీయులకు కూడా వివక్ష తప్పలేదు. సామాజిక న్యాయం ఎక్కువగా కల్పించింది కాంగ్రెస్ పార్టీయే. 50 ఏళ్ల క్రితమే దళితనేత దామోదరం సంజీవయ్యను ఉమ్మడి రాష్ట్రానికి సీఎంను చేసింది కాంగ్రెస్ పార్టీ. జగ్జీవన్‌రామ్, దామోదరం సంజీవయ్య వంటి వారికి ఉన్నత పదవులు ఇచ్చింది. సామాజిక ఫలాలు అందరికీ అందాలనేదే కాంగ్రెస్ పార్టీ తపన. ఎస్సీ వర్గీకరణ నిర్ణయం రాజకీయ కారణాలతో తీసుకోలేదు. క్షేత్ర స్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసి తీసుకున్న నిర్ణయం ఇది. ప్రభుత్వానికి సంబంధం లేకుండా కమిషన్ అధ్యయనం చేసి నివేదిక ఇచ్చింది. ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఉంటుందని ఏఐసీసీ ఎప్పుడో చెప్పిందని పేర్కొన్నారు. 30 ఏండ్ల ఉద్యమానికి ఈ రోజు పరిష్కారం దొరికిందని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఎస్సీ వర్గీకరణ రిపోర్ట్ పై అసెంబ్లీలో తీర్మానం సందర్భంగా మాట్లాడిన ఆయన.. వర్గీకరణ ఏ వర్గానికి వ్యతిరేకం కాదన్నారు. సామాజిక న్యాయం అంబేద్కర్ కల అని చెప్పారు. ఇది మా ఏండ్ల నాటి కల అని అన్నారు. దేశంలో ఎస్సీలను ఏనాడు మనుషులుగా చూడలేదన్నారు. ఓ దళితున్ని పార్టీ అధ్యక్షుడిగా చేసింది కాంగ్రెస్ పార్టీనే అని కొనియాడారు.

## కులగణన సర్వేపై సభలో
# వాడీవేడి చర్చ


మొదటిపేజీ తరువాయి..

ఇవ్వలేదు. 3.54 కోట్ల మంది సర్వేలో పాల్గొంటే.. ఎమ్మెల్యేలు, ఎంపీలు అందరూ భూముల వివరాలు ఇచ్చారు. కానీ, భూముల వివరాలు అడగ్గానే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు భయపడి సర్వేలో పాల్గొనలేదు' అని అన్నారు. గత ప్రభుత్వం సమగ్రసర్వే నివేదికను ఎందుకు బయటపెట్టలేదోచెప్పాలన్నారు. దానిని పబ్లిక్డొమైన్‌లో ఎందుకు పెట్టలేదన్నారు. ఆనాడు అధికారికంగా అసెంబ్లో ఎందుకు పెట్టలేదని బిఆర్ఎస్‌ను నిలదీసారు. ఇదే సందర్భంలో రిజర్వేషన్లకు రాజ్యాంగ సవరణ అవసరం కనుక అసెంబ్లీలో తీర్మానం చేసినా లాభం లేదన్నారు. అందుకే పార్టీ పరంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పక్షాన బీసీలకు 42శాతం సీట్లు ఇస్తాం అని ప్రకటించారు. అన్ని పార్టీలు దీనికి కట్టుబడి ఉంటాయా అని ప్రశ్నించారు. రాజకీయాల్లో బీసీలకు మేం 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తాం. ఈ మేరకు పీసీసీ అధ్యక్షుడి నుంచి మాట తీసుకున్నా. అన్ని పార్టీలు బీసీలకు 42శాతం సీట్లు ఇవ్వాలి. కులగణన సర్వే డేటాను సంక్షేమ పథకాల విధానాల తయారీకి వాడతాం. 1931 నుంచి ప్రతి పదేళ్లకు ఓసారి జనగణన చేపట్టారు. 2014లో నరేంద్రమోదీ ప్రధాని అయిన తర్వాత ఇప్పటివరకు జనగణన జరగలేదు. 2021 నుంచి ఇప్పటి వరకు సర్వే చేయకుండా వదిలేశారు. దీనిపై బిజెపి నేతలు ప్రధాని మోడీపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదన్నారు. బలహీనవర్గాలకు వారి హక్కులు ఇవ్వడం భాజపాకు ఇష్టం లేదు. ప్రధాని మోదీ .. బలహీనవర్గాలకు ఏదైనా సాయం చేయాలనుకుంటే 2021లో లెక్కించాల్సిన జనాభాను ఇంతవరకు ఎందుకు చేయలేదని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, రాజకీయ, కులగణన సర్వే నివేదికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా నివేదికలోని అంశాలను సీఎం వివరించారు. 'రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి కులగణన సర్వే చేయాలని ఫిబ్రవరి 2024లో నిర్ణయం తీసుకున్నాం. కర్ణాటక, బిహార్ సహా వివిధ రాష్ట్రాల్లో జరిగిన సర్వేలను క్షుణ్ణంగా అధ్యయనం చేశాం. సర్వే నిర్వహించే విధానాలపై వివిధ సంఘాలు, మేధావుల అభిప్రాయాలు తీసుకున్నాం. దాదాపు 50 రోజుల పాటు సర్వే జరిగింది. గ్రామాల్లో 66.39 లక్షల కుటుంబాలు, పట్టణాల్లో 45.15 లక్షల కుటుంబాల్లో సర్వే నిర్వహించాం. రాష్ట్రంలో మొత్తంగా 1.12 కోట్ల కుటుంబాల వివరాలు సర్వే చేశాం. సర్వే ప్రకారం ఎస్సీలు 61,84,319 (17.43 శాతం), బీసీలు (ముస్లిం మైనారిటీ మినహా) 1,64,09,179 (46.25 శాతం), ఎస్టీలు 37,05,929 (10.45 శాతం), ముస్లిం మైనారిటీలు 44,57,012 (12.56 శాతం) మంది ఉన్నారు. ఈ నివేదికను సంక్షేమ విధానాల తయారీకి వినియోగిస్తాం. జనగణన కంటే పకడ్బందీగా కులగణన చేశాం. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటికీ స్టిక్కర్ అంటించాం. ఒక ఎన్యుమరేటర్ రోజుకు 10 ఇళ్లకంటే ఎక్కువ ఇళ్లలో సర్వే చేయలేదు. 8 పేజీలతో ఉన్న ప్రశ్నపత్రంలో సమగ్ర వివరాలు నమోదు చేశాం. 76 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు 36 రోజుల పాటు పనిచేసి డేటా క్రోడీకరించారు. మొత్తంగా రూ. 125 కోట్లు ఖర్చు చేసి సర్వే ద్వారా సమగ్ర వివరాలు సేకరించాం. మేం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే సర్వే చేయించాం' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సర్వే ఆధారంగా ఆయా కులాల వారికి న్యాయం చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ సర్వే దేశానికే దిక్సూచిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. 'భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలకు ఈ సర్వే రోడ్‌మ్యాప్‌లా పనిచేస్తుంది. భావితరాలకు న్యాయం చేయడానికి సమగ్రంగా వివరాలు సేకరించాం. బలహీనవర్గాలకు న్యాయం చేయాలనే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి ఉంది. బీసీలకు న్యాయం చేసేందుకు చేపట్టాల్సిన పథకాలపై విపక్షాలు సూచనలు చేయాలి' అని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. అంతకుముందు సమగ్ర కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలకు తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ హాల్లో సుమారు 2 గంటలపాటు క్యాబినెట్ భేటీ కొనసాగింది. ఈ నివేదికలను మధ్యాహ్నం 2 గంటలకు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. క్యాబినెట్ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ 'దేశంలో మొదటిసారి కులగణన చేసి చరిత్ర సృష్టించాం. పకడ్బందీగా సర్వేచేసి సమాచారం సేకరించాం. కులగణన, ఎస్సీ వర్గీకరణకు రోడ్ మ్యాప్ తెలంగాణ నుంచి ఇస్తున్నాం. కులగణన విషయంలో ప్రధానిపైనా ఒత్తిడి పెరుగుతుంది. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుతో పాటు మంత్రివర్గ ఉప సంఘం, ఏకసభ్య కమిషన్ సిఫార్సుల ప్రకారం ముందుకెళ్తాం. ప్రతిపక్ష నేత సభకు రావాలి కదా! ప్రధాన ప్రతిపక్షానికి బాధ్యత, చిత్తశుద్ధి లేదని వ్యాఖ్యానించారు. కులగణన, ఎస్సీ వర్గీకవరణపై తెలంగాణ అసెంబ్లీలో చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సామాజిక కులగణన సర్వేలో అనేక మంది ప్రముఖులు పాల్గొనలేదని అసెంబ్లీలో తెలిపారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకం ఇంటింటి సర్వే చేస్తే కొందరు ప్రముఖులు ఈ సర్వేలో పాల్గొనలేదన్నారు. సర్వేలో పాల్గొనని వారు ఎవరెవరో పేర్లతో సహా సభ ముందు పెట్టారు సీఎం. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు, మాజీ మంత్రులు కల్వకుంట్ల తారకరామారావు, తన్నీరు హరీష్ రావు, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ సర్వేలో పాల్గొనలేదని అన్నారు. ఇదే విషయంపై పలువురిని అడిగితే 'నువ్వు ఇచ్చిన సర్వేలో ఐదో పేజీలో భూమి వివరాలు అడిగాం. ఒక్క దెబ్బకు ఎవరూ సమాచారం ఇవ్వలేదు' అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మూడు కోట్ల 54 లక్షల మంది సర్వేలో పాల్గొంటే ఇక్కడున్న ఎమ్మెల్యేలు, మంత్రులంతా వివరాలు ఇచ్చారని తెలిపారు. కానీ భూముల వివరాలు అడిగినందుకే కొందరు సర్వేలో పాల్గొనకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇంత ముఖ్యమైన చర్చలో తప్పుడు నివేదకలు తీసుకువచ్చి రచ్చ చేస్తున్నారని మండిపడ్డారు. మేము చెప్పిన ప్రకారం 15 శాతం ఓసీలు ఉంటే, ఓసీలు 21శాతం అంటూ తప్పుడు లెక్కలు చెబుతున్నారన్నారు. సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీ జనాభా 51 శాతం అని.. మేం చేసిన సర్వే ప్రకారం బీసీ జనాభా 56 శాతంగా ఉందన్నారు. సర్వేపై అపోహలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. పాయల్ శంకర్ అపోహలు సృష్టించేలా మాట్లాడుతున్నారని వ్యాఖ్యలు చేశారు. 1930 నుంచి ప్రతీ పది సంవత్సరాలకు జనాభా లెక్కలు చేశారని తెలిపారు. 2014లో నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యత స్వీకరించక ఈరోజు వరకు జనాభా లెక్కలు చేయడం లేదని అన్నారు. బలహీన వర్గాలకు వారి హక్కులు ఇవ్వడం బీజేపీ ఇష్టం లేని కారణంగా జనాభా లెక్కలు చేయడం లేదని విమర్శించారు. స్వాతంత్య్రం వచ్చాక 70 సంవత్సరాలు కొనసాగిన జనాభా లెక్కల పక్రియ మోదీ ప్రధాని అయ్యాక ఎందుకు జరగడం లేదని నిలదీశారు. 2024లో చేపట్టిన ఈ లెక్కలే.. అధికారిక లెక్కలని స్పష్టం చేశారు. ప్రభుత్వం అధికారికంగా సేకరిస్తున్న సమాచారాన్ని ప్రజాప్రతినిధులుగా ఉండే పక్కదారి పట్టించి... వివరాలు ఇవ్వకుండా సభలో తప్పుడు లెక్కలు చూపుతున్నారని మండిపడ్డారు. సర్వలో పాల్గొనని ఎమ్మెల్యేలు సర్వేలో పాల్గొని వివరాలు ఇవ్వాలన్నారు. ఇన్ని సంవత్సరాలు ఆలస్యమైనప్పటికీ ఇప్పటికైనా బలహీన వర్గాల కోసం పనిచేద్దామని అన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## కులగణన సర్వేల లెక్కల్లో
# పొంతన లేదు

మొదటిపేజీ తరువాయి..

లసాని కోరారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయ పార్టీలకు బీసీలు గుర్తుకు వస్తున్నారని భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఓట్లు పొందేందుకే బీసీ నినాదం అందుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వం చెబుతున్న లెక్కలు, రాష్ట్ర జనాభా సంఖ్యకు పొంతన లేదన్నారు. 'ప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్ర జనాభా 4.33 కోట్లు అని తెలుస్తోంది. కులగణన సర్వే ప్రకారం రాష్ట్ర జనాభా 3.76 కోట్లుగా తెలుస్తోంది. టికెట్ల కేటాయింపు దగ్గర నుంచే




బీసీలకు అన్యాయం జరుగుతోంది. జనాభా ప్రకారం బీసీలకు సగం సీట్లు ఇస్తామని రాజకీయ పార్టీలు చెబుతున్నాయి. గెలుపు అవకాశాలు లేని స్థానాలకు బీసీలను పరిమితం చేస్తున్నారు. కులసంఘాల భవనాలకు స్థలం కేటాయింపులోనూ బీసీలకు అన్యాయం జరుగుతోంది. హైదరాబాద్‌కు 60 కిలోమీటర్ల దూరంలో బీసీ సంఘాల భవనాలకు స్థలం కేటాయిస్తున్నారు. అగ్రవర్ణాల వారి కులసంఘాల భవనాలకు మాత్రం జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో కేటాయించారు. బలహీనవర్గాల విషయంలో కేవలం తీర్మానాలు చేసి వదిలేస్తున్నారు. ఈ సర్వేలో హిందూ బీసీలు, ముస్లిం బీసీలు అని కొత్త పదాలు సృష్టించారు. కోర్టుల్లో కేసులు వేసి బీసీలకు రిజర్వేషన్ల పెంపును జాప్యం చేయాలని చూస్తున్నారు. కోర్టుల పేరు చెప్పి ప్రభుత్వం బీసీల రిజర్వేషన్ల పెంపును పక్కకు పెడుతోంది' అని ఆరోపించారు. తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం సందర్భంగా ఉభయ సభల్లో కులగణన , ఎస్సీ వర్గీకరణ అంశాలపై చర్చ జరిగింది. ఈ చర్చలో శాసనమండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి మాట్లాడారు. మధుసూదనాచారి మాట్లాడుతూ, కులగణన లెక్కలపై సమగ్ర చర్చ జరగాల్సిన అవసరం ఉందని, తమకు ఈ విషయంలో తగిన అవకాశం ఇవ్వాలని కోరారు. ఆయన చెప్పిన ప్రకారం, ఈ డేటా వివరాలు ఇప్పటివరకు అందరికీ అందుబాటులో లేవని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో బీసీలకు అనేక హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిందని, కానీ ప్రభుత్వం కొంత కాలయాపన చేశిందని విమర్శించారు. అటు, కోర్టు జోక్యం చేసుకున్న తర్వాత కులగణన జరిగిందని ఆయన వెల్లడించారు. కులగణనపై ప్రజలు ఆశలు పెట్టుకున్నారని, కానీ ప్రస్తుతం జరుగుతున్న సర్వేను కొండను తవ్వి ఎలుకను పట్టినట్టు అభివర్ణించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కుటుంబ సర్వే నిర్వహించినప్పుడు, దానికి విదేశాల్లోని తెలంగాణవారు కూడా పాల్గొన్నారని కవిత గుర్తుచేశారు. కానీ, ఇప్పుడు చేసిన సర్వేలో బీసీ జనాభా 20 లక్షల మేర తగ్గినట్లు ఆరోపించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆ డేటాను బయట పెట్టే అంశాన్ని ఆశించామని, కానీ అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ, ఈ డేటాతో ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవాలని ఉద్దేశించింది అనే ఎ÷–లాన్ ఆఫ్ యాక్షన్ ఏమీ ప్రకటించలేదని ఆమె వ్యాఖ్యానించారు. కవిత, బీసీలకు హామీలను పటిష్టంగా అమలు చేస్తారా అని ప్రశ్నించారు. ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం చెప్పినట్లు కులగణనలో ఓసీల జనాభా పెరిగిందని, మిగతా కులాల జనాభా ఎందుకు తగ్గిందని ప్రశ్నించారు. ఈ సందర్భంగా, కులగణనపై కొనసాగుతున్న చర్చలు, ప్రభుత్వం తీసుకునే చర్యలు ఇంకా స్పష్టతకు రాలేదు. అయితే.. ఈ క్రమంలోనే తెలంగాణ శాసనమండలిని మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నిరవధిక వాయిదా వేశారు. కులగణనపై అసెంబ్లీలో చర్చపెట్టి కేంద్రానికి పంపి చేతులు దులుపుకోవద్దని సీపీఎం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కులగణనపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా మాట్లాడిన ఆయన.. కులగణన సర్వేపై అనేక అభ్యంతరాలు ఉన్నాయన్నారు. సర్వేను సభలో పెట్టారు..దీని ఉద్దేశమేంటో చెప్పాలన్నారు. 3 లక్షల కుటుంబాలు సర్వేలు పాల్గొనలేదని చెప్పారు. ఒక పనిచేస్తే విమర్శలు సాధారణమని అన్నారు. సమాచారం దాస్తే ఎవరికేం ఉపయోగమో తనకు తెలియదన్నారు. ప్రభుత్వంపై విమర్శల కంటే సూచనలు ఇస్తే మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు.

కులగణన జాబితాను గ్రామాల్లో పెట్టి మిగిలిన వారి పేర్లు నమోదు చేయాలి. రీ సర్వే చేయాలంటే ఎప్పటికీ అవ్వదు. 2014 సర్వేను ఈ సర్వేతో పోల్చకూడదన్నారు. ఒక్కరోజులో హడావిడిగా చేసిన సర్వేకు ఈ సర్వేకు చాలా తేడా ఉంటది. సర్వేను సభలో పెట్టారు దీని ఉద్దేశం ఏంటి.?. బీసీ రిజర్వేషన్లు పెంచుతారా లేదా..పెంచితే ఎంత. లేకపోతే ఈ సర్వే కాగితాలకే పరిమితమవుతుంది. 50 శాతం రిజర్వేషన్లు దాటొద్దని సుప్రీం చెప్పింది. జడ్జిమెంట్ కు లోబడే ప్రభుత్వం పనిచేస్తుందా?. కామారెడ్డి లో 44 శాతం పెంచుతామని హామీ ఇచ్చారు. ఎంత పెంచినా ప్రాక్టికల్ గా ఉండాలి. ఇక్కడ చర్చపెట్టి కేంద్రానికి పంపి చేతులు దులుపుకోవద్దు. బీసీ, ఎస్సీలకు ఉన్న మేధస్సు, పనితనం ఎవరికీ లేదు. నైపుణ్యం ఎక్కువున్న వాళ్లలో బీసీలే ఎక్కువ. నేర్పరితనం ఉన్నవాళ్లను కులంపేరుతో బంధించారు. గ్రామంలో ఒకరికి ఉద్యోగం వస్తే వందల మందిని ప్రభావితం చేస్తాడు. తెలుగు రాష్ట్రాల్లో కులగణన ప్రయత్నం ఎప్పుడు జరగలేదు అని కూనంనేని అన్నారు.

## అక్రమ వలసదారులను లక్ష్యంగా
# ట్రంప్ చర్యలు

మొదటిపేజీ తరువాయి..

రాయిటర్స్ పేర్కొంది. సీ17 ఎయిర్‌క్రాఫ్ట్‌లో అక్రమ వలసదారులను తరలిస్తున్నట్లు సమాచారం. ఈ విమానం భారత్‌కు చేరుకోవడానికి సుమారు 24 గంటలు పడుతుందని అంచనా. అయితే ఎంత మంది వలసదారులను తరలిస్తున్నారనే విషయంపై కచ్చితమైన



సమాచారం లేదు. అక్రమవలసదారులపై ట్రంప్ మొదటి నుంచి కఠినంగా ఉంటున్నారు. ఆయన పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత అక్రమ వలసదారుల గుర్తింపు, తరలింపు ప్రక్రియను వేగవంతం చేశారు. తొలుత 538 మందిని అరెస్టు చేసి ఆయా దేశాలకు తరలించారు. ఇక ఎల్ పాసో, టెక్సాస్, శాన్ డియాగో, కాలిఫోర్నియాలో ఉన్న 5,000 మంది అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తరలించేందుకు పెంటగాన్ సిద్ధమైంది. ఇప్పటికే గటేమాలా, పెరు, హొండూరస్ తదితర దేశాలకు అమెరికా విమానాల్లో పలువురు వలసదారులను తరలించింది. ఒక్కొక్క వలసదారుడిని తరలించేందుకు అమెరికాకు భారీ ఖర్చు అవుతోందని సమాచారం. గతవారం గటెమాలాకు తరలించిన ఒక్కో వ్యక్తిపై అగ్రరాజ్యం సుమారు 4,675 డాలర్లను ఖర్చు పెట్టినట్లు తెలుస్తోంది. అక్రమ వలసదారులపై అమెరికా అనుసరిస్తున్న విధానాల పట్ల ఇప్పటికే ఇండియా తన స్పందనను తెలిపింది. అక్రమ వలసలకు తాము వ్యతిరేకమని, ఈ అంశం అనేక వ్యవస్థీకృత నేరాలతో ముడిపడి ఉందని పేర్కొంది. వీసా గడువు ముగిసినా లేదా సరైన దస్త్రాలు లేకుండా భారతీయులు అమెరికాతో సహా ఎక్కడ ఉన్నా వారిని తిరిగి తీసుకువచ్చేందుకు వీలు కల్పిస్తామని భారత విదేశాంగశాఖ స్పష్టం చేసింది. అమెరికాలో సరైన ధ్రువపత్రాలు లేకుండా భారత్‌కు చెందిన వలసదారులు దాదాపు 7,25,000 మంది ఉన్నట్లు సమాచారం. వీరిలో 18,000 మందిని భారత్‌కు తరలించేందుకు అమెరికా ప్రభుత్వం జాబితాను రూపొందించింది. అమెరికాలో మెక్సికో, సాల్వెడార్ ప్రజల తర్వాత ఎక్కువగా ఉన్నది భారతీయులే. త్వరలో ప్రధాని మోదీ అమెరికా పర్యటనకు వెళ్లనున్న తరుణంలో అక్రమంగా వలస వెళ్లిన భారతీయుల తొలివిడత తరలింపు జరుగుతుండడం గమనార్హం.

## నేడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు


మొదటిపేజీ తరువాయి..

పరిధిలోని మొత్తం 1.56 కోట్ల మంది ఓటర్లు బుధవారం తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. ఢిల్లీలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని మొత్తం 1.56 కోట్ల మంది ఓటర్లు రేపు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. బుధవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. మొత్తం ఎన్నికల పక్రియ ఫిబ్రవరి 10 తో ముగియనుంది. ఢిల్లీలోని 70 నియోజకవర్గాల్లో 58 జనరల్ సీట్లు కాగా.. మరో 12 ఎస్సీ రిజర్వ్‌డ్ సీట్లు. మొత్తం 1.56 కోట్ల మంది ఓటర్లలో 83.49 లక్షల మంది పురుష ఓటర్లు కాగా.. 71.74 లక్షల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. వారిలో 20 నుంచి 29 ఏళ్ల వయస్సు గల యువ ఓటర్ల సంఖ్య 25.89 లక్షలుగా ఉంది. 18 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల తొలిసారి ఓటేసే వారి సంఖ్య 2.08 లక్షలు. ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక అవసరాలు ఉన్న వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు ప్రకటించారు. పీడబ్ల్యూడీ వర్గం నుంచి 79,430 మంది ఓటర్లు ఉన్నారు. ఇక 100 సంవత్సరాలు దాటిన ఓటర్ల సంఖ్య 830 గా ఉంది. 85 ఏళ్ల వయస్సు దాటిన ఓటర్లు 1.09 లక్షల మంది ఉన్నారు. ఢిల్లీలో ట్రాన్స్‌జెండర్ ఓటర్ల సంఖ్య 1,261 గా ఉంది. ఈ ఎన్నికల్లో మరోమారు అధికారం దక్కించుకుని హ్యాట్రిక్ కొట్టాలని ఆప్ భావిస్తోంది. బిజెపి దీటుగా ప్రచారం నిర్వహించింది. కాంగ్రెస్ కూడా ఒంటరి పోరాటం చేస్తోంది. తృణమూల్, సమాజ్‌వాది పార్టీలు ఆప్‌కు మద్దతుగా నిలిచాయి.

## టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలకు మార్గం సుగమం

మొదటిపేజీ తరువాయి..

ఆర్థిక, ఉపాధి, విద్య, కులసర్వే నివేదిక సమగ్ర ఇంటింటి కులసర్వే నిర్వహించాలని 2024 ఫిబ్రవరిలో ప్రభుత్వ నిర్ణయం తీసుకుందన్నారు. బీసీ లెక్కలు తేల్చి వారికి అవకాశాలు కల్పిస్తామని రాహుల్ గాంధీ పాదయాత్రలో హామీ ఇచ్చారని.. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం మేము కుల గణన చేపట్టామన్నారు. మంత్రి ఉత్తమ్ నేతృత్వంలో కమిటీ వేసి ప్రక్రియను ముందుకు తీసుకువెళ్ళామని తెలిపారు. కర్నాటక, బిహార్ సహా వివిధ సర్వేలను అధ్యయనం చేశామని తెలిపారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం సర్వే చేపట్టామని చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా ఈ సర్వేను నిర్వహించామన్నారు. సర్వేల తయారీలో వివిధ సంఘాలు, మేధావుల అభిప్రాయాలు తీసుకున్నామని.. 75 అంశాల ప్రాతిపదికగా సర్వేను నిర్వహించామని చెప్పారు. నవంబర్ 9 నుంచి 50 రోజుల పాటు సర్వే నిర్వహణ జరిగిందని తెలిపారు. తెలంగాణలో 1.12 కోట్ల కుటుంబాల సర్వే జరిగిందని వెల్లడించారు. పట్టణాల్లో 45.15 లక్షల కుటుంబాల్లో సర్వే జరుగగా.. గ్రామాల్లో 66.39 లక్షల కుటుంబాల్లో సర్వే జరిగిందన్నారు. కులసర్వే డేటాను సంక్షేమ విధానాల తయారీకి వాడుతామని సీఎం తెలిపారు. పకడ్బంధీగా కులగణన నిర్వహించామని.. ఇందు కోసం రూ.161 కోట్లు ఖర్చు చేసి సర్వే చేశామన్నారు. ఇది ఒక మోడల్ డాక్యుమెంట్‌గా పనిచేస్తుందని తెలిపారు. పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించేందుకు కేబినెట్ ఆమోదం తరువాత సభలో ప్రవేశపెట్టామన్నారు . విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయ అవకాశాలు కల్పించడానికి సర్వే పని చేయాలన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వాన్ని అన్ని పార్టీలు అభినందించాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతీ గ్రామంలో, తండాల్లో ఎన్యూమరేటర్లు పకడ్బందీగా వివరాలు సేకరించారని తెలిపారు. ప్రతీ 150 ఇండ్లను ఒక యూనిట్‌గా గుర్తించి ఎన్యూమరేటర్లను కేటాయించి వివరాలు సేకరించామని 76 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు 36 రోజులు కష్టపడి ఈ నివేదికను రూపొందించారని చెప్పారు. 56 శాతం ఉన్న బీసీలకు సముచిత గౌరవం కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. దేశానికి ఆదర్శంగా నిలిచేలా నివేదికను రూపొందించడానికి కృషి చేసిన అందరికీ ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేశారు. సర్వే లెక్కల ప్రకారం.. తెలంగాణలో ఎస్సీలు 17.43 శాతం, సర్వే ప్రకారం ఎస్సీలు 61,84,319 మంది, బీసీలు (ముస్లిం మైనార్టీ మినహా) 46.25 శాతం, బీసీలు (ముస్లిం మైనార్టీ మినహా) 1,64,09,179 మంది, ఎస్టీలు 37,05,929 మంది 10.45 శాతం. ముస్లిం మైనార్టీలు 44,57,012 మంది 12.55 శాతం. ముస్లిం మైనార్టీల్లో బీసీలు 35,76,588 మంది 10.08 శాతం. ముస్లిం మైనార్టీల్లో బీసీలు 8,80,424 మంది 2.48 శాతం. ఓసీలు 56,01,539, మంది 15.79 శాతం, ముస్లిం మైనార్టీలు మినహా ఓసీలు 47,21,115 మంది 13.31 శాతం, ఎస్టీలు 37,05,929 మంది 10.45 శాతం, ముస్లిం మైనారిటీ ఓసీలు 8,80,242 మంది 2.48 శాతం ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.



సాక్ష్యం
హైదరాబాద్
బుధవారం, 05 ఫిబ్రవరి 2025


## యధాతథంగా పాతపన్ను విధానం

### రద్దుచేసే ఆలోచన లేదన్న నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి4(సాక్ష్యం): యధాతథంగా పాతపన్ను విధానం ఉంటుందని, దానిని రద్దు చేసే ఆలోచన లేదని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. కొత్త పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన నేపథ్యంలో పాత పన్ను విధానాన్ని రద్దు చేస్తారన్న ప్రచారం నేపథ్యంలో దీనిపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. పాత పన్ను విధానం రద్దు చేసే ఆలోచన లేదని స్పష్టం చేశారు. ఇండియాటుడే- బిజినెస్‌టుడే నిర్వహించిన 2025 రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న సందర్భంగా దీనిపై మాట్లాడారు. 'పన్ను చెల్లింపుదారులందరూ కొత్త పన్ను విధానంలోకి మారాలని మీరు భావిస్తున్నారా?' అంటూ ఎదురైన ప్రశ్నకు నిర్మలా సీతారామన్ స్పందిస్తూ.. పాత పన్ను విధానం రద్దు చేయాలన్న ప్రతిపాదన తమ వద్ద లేదన్నారు. పన్ను ఫైలింగ్ విధానం సరళంగా ఉండాలనే ఉద్దేశంతో కొత్త పన్ను విధానం తీసుకొచ్చినట్లు చెప్పారు. కొత్తగా తీసుకురాబోయే ఆదాయపు పన్ను చట్టం గురించి కూడా ఈ సందర్భంగా ప్రస్తావన వచ్చింది. 1961లో తీసుకొచ్చిన పాత ఆదాయపు పన్ను చట్టం స్థానంలో అనేక మార్పులు, చేర్పులతో కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని ప్రవేశపెట్టనున్నట్టు వెల్లడించారు. మరికొద్ది రోజుల్లో ప్రవేశపెట్టబోయే ఈ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందుతుందని భావిస్తున్నట్లు ఆమె తెలిపారు.

## నేడు ప్రయాగ్‌రాజ్‌కు ప్రధాని

### త్రివేణి సంగమంలో స్నానం ఆచరించనున్న మోడీ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి4(సాక్ష్యం): ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ బుధవారం పాల్గొనన్నారు. ఆయన త్రివేణీ సంగమంలో పుణ్యస్నానం ఆచరించనున్నట్లు సమాచారం. ఈమేరకు ప్రధాని షెడ్యూల్‌ను ఓ సీనియర్ ఐపీఎస్ అధికారి చెప్పినట్లు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. 'బుధవారం ఉదయం 10 గంటలకు ప్రధాని ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి ఉదయం 10.45 గంటలకు అరైల్ ఘాట్‌కు వెళ్తారు. ఘాట్ నుంచి బోటులో ప్రయాణించి మహాకుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకుంటారు. ఉదయం 11 నుంచి 11.30 గంటల మధ్య త్రివేణీ సంగమంలో ప్రధాని పుణ్యస్నానం ఆచరిస్తారు. 11.45 గంటలకు బోటులో తిరిగి అరైల్ ఘాట్‌కు వెళ్తారు. అక్కడి నుంచి ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు వెళ్లి దిల్లీ బయల్దేరుతారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని ఎలాంటి కార్యక్రమాల్లో పాల్గొనబోరని తెలుస్తోంది. కేవలం పుణ్యస్నానం ఆచరించి గంగానదికి పూజలు చేయనున్నారని సమాచారం. దాదాపు గంటన్నర పాటు మోదీ ప్రయాగ్‌రాజ్‌లో ఉండనున్నారు. ఈ క్రమంలోనే నగరంతో పాటు కుంభమేళా వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. ప్రధాని వెంట యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పాల్గొంటారు. మహా కుంభమేళా ప్రారంభానికి ముందు ప్రధాని మోదీ ప్రయాగ్‌రాజ్ వెళ్లిన సంగతి తెలిసిందే. రూ.5500 కోట్లతో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. 144 ఏళ్లకోసారి వచ్చే జనవరి 13న కుంభమేళా ప్రారంభం కాగా.. ఫిబ్రవరి 26వ తేదీ వరకు కొనసాగనుంది. ఇప్పటికే దాదాపు 35 కోట్లకు పైగా భక్తులు కుంభమేళాకు వెళ్లి పుణ్యస్నానాలు ఆచరించారు.

## కుంభమేళా మృతుల సంఖ్యను దాస్తున్నారు

### లోక్‌సభలో అఖిలేశ్ యాదవ్ విమర్శలు

### దాయాల్సిన అవసరం లేదన్న ఎంపి హేమమాలిని

న్యూఢిల్లీ,ఫిబ్రవరి4(సాక్ష్యం): అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాలో ఇటీవల తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన వారి సంఖ్యను ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం దాచిపెడుతోందని సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ ఆరోపించారు. మంగళవారం పార్లమెంటులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'ప్రభుత్వం నిరంతరం బడ్జెట్ గణాంకాలు ఇస్తూనే ఉంది. అదేవిధంగా.. మహాకుంభమేళా లో మరణించిన వారి గణాంకాలు సైతం ఇవ్వాలి. అక్కడి ఏర్పాట్లపై స్పష్టత ఇవ్వడానికి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి. కుంభమేళా నిర్వహణ బాధ్యతలు ఆర్మీకి అప్పగించాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు. మృతుల సంఖ్య, క్షతగాత్రులకు అందించిన వైద్యం, మందులు, ఆహారం, రవాణా వంటి అన్ని వివరాలను పార్లమెంటులో సమర్పించాలి. ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు నిజాన్ని దాచిన వారిని శిక్షించాలని డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని కోరుతున్నాం అన్నారు. నేరం లేకుంటే ఆ గణాంకాలను ఎందుకు దాచారని అఖిలేశ్ యాదవ్ ప్రశ్నించారు. అఖిలేశ్ యాదవ్ చేసిన ఆరోపణలపై మంగళవారం భాజపా ఎంపీ హేమమాలిని స్పందించారు. ఆ ఘటనను పెద్దదిగా చేసి చూపుతున్నారని అన్నారు. సమాజ్‌వాదీ పార్టీ ఆరోపణలను తోసిపుచ్చారు.'అసత్యాలు మాట్లాడటమే అఖిలేశ్ యాదవ్ పని. మేం కూడా కుంభమేళాను సందర్శించాం. కుంభమేళాకు ఎంతోమంది వస్తున్నారు. అంతమంది వస్తున్నప్పుడు నిర్వహణ కష్టమైనప్పటికీ.. యూపీ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చాలా బాగా నిర్వహిస్తోందని అన్నారు.

## నేనే మిమ్ములను కలుసుకుంటా

### నన్ను కలిసేందుకు ఎవరూ రావద్దు

### అభిమానులకు నటుడు జూనియర్ ఎన్టీఆర్ వినతి

హైదరాబాద్,ఫిబ్రవరి4(సాక్ష్యం): తనపై అభిమానులు చూపిస్తున్న ప్రేమకు ఎన్టీఆర్ (ఔ÷ఖీ) కృతజ్ఞతలు తెలిపారు. తనను కలుసుకోవడానికి పాదయాత్రల్లాంటివి చేయొద్దని వారికి విజ్ఞప్తి చేశారు. వారి ఆనందమే కాదు సంక్షేమం కూడా తనకు ముఖ్యమన్నారు. తనను కలుసుకోవాలని ఎదురుచూస్తున్న అభిమానుల ఆసక్తిని అర్థం చేసుకుని.. త్వరలో వారి కోసం ఓ సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆ సమావేశానికి సంబంధించి పోలీసుల అనుమతి, అధికారులతో సమన్వయం, శాంతి భద్రతల సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఇందుకు కొంత సమయం పడుతుందని, అప్పటి వరకు అభిమానులు ఓపికగా ఉండాలని ఎన్టీఆర్ కోరారు. సంబంధిత స్టేట్‌మెంట్‌ను ఎన్టీఆర్ టీమ్ విడుదల చేసింది. కుప్పం నుంచి పాదయాత్ర చేసి హైదరాబాద్‌లో పలువురు ఫ్యాన్స్ ఎన్టీఆర్‌ను ఇటీవల కలిసిన సంగతి తెలిసిందే. సినిమాల విషయానికొస్తే.. 'దేవర'తో గతేడాది విజయాన్ని అందుకున్న ఎన్టీఆర్ ప్రస్తుతం 'వార్ 2'తో బిజీగా ఉన్నారు. ఇందులో హృతిక్ రోషన్ మరో హీరో. 'కేజీయఫ్' ఫేమ్ ప్రశాంత్ నీల్‌తో ఎన్టీఆర్ ఇప్పటికే ఓ సినిమా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ యాక్షన్ మూవీకి 'ఎంటర్ ది డ్రాగన్', 'ఎన్టీఆర్ ది డ్రాగన్' లాంటి పేర్లను టైటిల్‌గా పెట్టే ఆలోచనలో చిత్ర బృందం ఉందని ఇటీవల వార్తలొచ్చాయి. ఇందులో రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా ఎంపికైనట్టు సమాచారం. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ సినిమాని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

## చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వంతో రిటైర్మెంట్ ఉద్యోగులకు ఇబ్బందులు

హైదరాబాద్,ఫిబ్రవరి4(సాక్ష్యం): చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల ప్రతి ఒక్కరు ఇబ్బందులు పడుతున్నారని, దీనిలో భాగంగానే రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులూ తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. ఈ పోలీస్ అధికారి ఆవేదన చూస్తే హృదయం కలచివేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 30 ఏళ్లకు పైగా ప్రభుత్వ ఉద్యోగిగా సేవలందించిన ఠాగూర్ నారాయణ సింగ్ ఇలాంటి పరిస్థితుల్లో ఉండటం చాలా బాధాకరమని హరీష్‌రావు వాపోయారు. ఒకవైపు ఆ అధికారి రెండు కిడ్నీలు చెడిపోయి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు, మరోవైపు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందక ఆర్థిక సమస్యలు చుట్టుముట్టి ఆందోళన చెందుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరోగ్య భద్రత కార్డుతో చికిత్స చేయించుకుందామని ఆస్పత్రికి వెళ్తే ఆ కార్డు చెల్లదని పంపిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం ఈ విశ్రాంత పోలీసు ఉద్యోగికి శాపంగా మారిందని హరీష్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఒక నారాయణ సింగ్ సమస్య కాదని.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రిటైర్డ్ అయిన 8000 మంది ప్రభుత్వ ఉద్యోగుల జీవన్మరణ సమస్య అని చెప్పారు. రేవంత్ రెడ్డికి ఉద్యోగుల పట్ల ఏమాత్రం ప్రేమ ఉన్న వెంటనే ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు.



# బంగారం ధరలకు రెక్కలు

మొదటిపేజీ తరువాయి..

కొండెక్కింది. డాలర్ విలువ రూ.87.11కు చేరినందున, దేశీయంగా బంగారం ధర పెరుగుదల మరింత అధికంగా కనపడుతోంది. హైదరాబాద్ బులియన్ విపణిలో 10 గ్రాముల మేలిమి (24 క్యారెట్లు/999 స్వచ్ఛత) బంగారం ధర తొలిసారిగా సోమవారం రూ.86,000ను తాకింది. అంతర్జాతీయంగా ఔన్సు (31.10 గ్రాముల) ధర 2,829.57 డాలర్లకు చేరడం ఇందుకు నేపథ్యం.

అయితే తదుపరి కొంత లాభాల స్వీకరణతో రాత్రి 11.30 గంటల సమయానికి ఔన్సు బంగారం ధర 2820 డాలర్లకు దిగి రావడంతో, హైదరాబాద్ బులియన్ విపణిలోనూ రూ.85,880 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇది కూడా ఇప్పటివరకు బంగారానికి గరిష్ఠస్థాయే. జనవరి 30న తొలిసారిగా 10 గ్రా.మేలిమి బంగారం ధర రూ.84,000కు, మరుసటిరోజు రూ.85,000ను తాకగా, సోమవారం రూ.86,000కు చేరడంతో కొనుగోలుదార్లు బెంబేలెత్తుతున్నారు.

కిలో వెండి ధర రూ.96,400 వద్ద ఉంది.

# వికసిత భారత్ తమ ధృడసంకల్పం

మొదటిపేజీ తరువాయి..

చురకలు వేశారు. పేదల కోసం 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మించామని అన్నారు. గత ఐదు దశాబ్దాలుగా 2కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేశామని చెప్పారు. అంకితభావంతో పథకాలు అమలు చేసినప్పుడే ఇలాంటి మార్పు సంభవమని అన్నారు. పేదల గురించి ఉత్తుత్తి హామీలు తాము ఇవ్వమని, అభివృద్ధి చేసి చూపిస్తామని చెప్పారు.

పేదలు, సామాన్య ప్రజలు, మధ్యతరగతి సవాళ్లను అవగాహన చేసుకుని, వాటిని అధిగమించేలా చేసేందుకు కట్టుబడి ఉంటామని చెప్పారు. 'ప్రజల సొమ్ము ప్రజల చేతికే' అనేది మా నినాదం. డిజిటల్ సాంకేతికత ద్వారా పారదర్శకత పెంచాం. పది కోట్ల నకిలీ ఖాతాలను గుర్తించి తొలగించాం. ఇథనాల్ బ్లెండింగ్ ద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేశాం. గతంలో తరచూ రూ.లక్షల కోట్ల అవినీతిపై రోజూ వార్తలు వచ్చేవి. గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలే లేవు. మా హయాంలో మౌలిక వసతుల కల్పనపై భారీగా వెచ్చించాం. కేంద్రంలో పదేళ్లుగా అవినీతి లేకపోవడంతో జనం లాభపడ్డారు. ఆయుష్మాన్ భారత్, జన్ ఔషధి కేంద్రాల ఏర్పాటుతో రోగులకు ఎంతో మేలు జరిగిందన్నారు. మా హయాంలో ప్రతి రూపాయిని ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నాం. ప్రజల డబ్బును మేం అద్దాల మేడలు నిర్మించడానికి ఉపయోగించలేదు.. దేశాభివృద్ధికి వినియోగించాం. ప్రపంచ గేమింగ్ రాజధానిగా భారత్ తయారవుతోంది. మే అధికారంలోకి రాకముందు ఎల్‌ఈడీ బల్బు ధర రూ.400 ఉండేది. మా ప్రభుత్వం రాగానే ఎల్‌ఈడీ బల్బును రూ.40కే పంపిణీ చేశాం. దీని ద్వారా దేశ ప్రజలకు రూ.20వేల కోట్లు ఆదా అయింది. మా పాలన బాగుండటం వల్లే మళ్లీ గెలుస్తున్నాం. హరియాణాలో మూడోసారి అధికారంలోకి వచ్చాం. మహారాష్ట్రలోనూ తిరిగి అధికారంలోకి వచ్చాం'అని ప్రధాని వివరించారు. అలాగే ప్రధాని తన ప్రసంగంలో రాహుల్ గాంధీ, కేజీవ్రాల్‌పై పరోక్ష విమర్శలు గుప్పించారు. రాష్ట్రపతి ప్రసంగం బోరింగ్‌గా ఉందంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను పరోక్షను ప్రస్తావిస్తూ, పేదల గుడిసెల్లో ఫోటో సెషన్లతో సరదాగా గడిపేవారికి పార్లమెంటులో పేదల గురించి మాట్లాడుతూ చేసే ప్రసంగాలు బోర్‌గానే ఉంటాయని అన్నారు. కొందరు నాయకులు విలాసవంతమైన షవర్లు కోరుకుంటారని, తమ ప్రభుత్వం మాత్రం ప్రతి ఇంటికి నీళ్లు ఇవ్వడంపై దృష్టిసారిస్తుందని కేజీవ్రాల్ విలాసవంతమైన శీష్ మహల్ పై పరోక్ష విమర్శలు గుప్పించారు. ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామలకు 16 పైసలే చేరుతోందని గతంలో ఒక ప్రధాని వాపోయారని, ఢిల్లీ నుంచి గల్లీ వరకూ అప్పట్లో అదే పరిస్థితి ఉండేదని ప్రధాని అన్నారు. అయితే ఇప్పుడు ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామానికి రూపాయి అందుతోందని, నగదు బదిలీతో నేరుగా ప్రజలకే సొమ్ము అందుతోందని వివరించారు. ప్రధాని ప్రసంగిస్తున్నంత సేపు అధికారపక్షం సభ్యులు చప్పట్లతో అభినందించారు.



# దేశంలో మరిన్ని సివిల్ ఏవియేషన్ కాలేజీలు రావాలి

మొదటిపేజీ తరువాయి..

సివిల్ ఏవియేషన్ కాలేజీలు, కేంద్రాలు లేవు. దీనిపై కేంద్రం ఫోకస్ చేయాలి. ఇది మా రిక్వెస్ట్' అని సుధామూర్తి రాజ్యసభలో ప్రశ్న లేవనెత్తారు. సుధామూర్తి అడిగిన ప్రశ్నకు పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించి



ఇచ్చిన సమాధానం అందర్నీ ఆకట్టుకుంటోంది. రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. ఇది తిరుపతికి సంబంధించిన విషయం. అయితే సుధామూర్తిగారు విజయపుర పేరును ఇక్కడ ప్రస్తావించారు. విజయపురకు త్వరలోనే విమానాలు వస్తాయి. ఇదే ఏడాది అది అమలు చేస్తాం. కావాలంటే లిఖిత పూర్వకంగా మీకు సమాధానం ఇస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి దీనిని సాధ్యం చేస్తాం. సివిల్ ఏవియేషన్ కాలేజీలు 54 మాత్రమే ఉన్నాయి. అందులో పైలట్లతో పాటు మెయింటనెన్స్ ఇంజినర్లకు ట్రైనింగ్ ఇస్తారు. మరో 3 కాలేజీకు అప్రూవల్ వచ్చింది. మరో 9 ఏవియేషన్ కాలేజీల కోసం కేంద్రం చర్యలు ప్రారంభించింది. ప్రతి ఏడాది 1500కు పైగా పైలట్లు శిక్షణ తీసుకుంటున్నారు. దేశంలో మరికొన్ని కాలేజీలు అవసరం ఉంది కనుక ఎవరైనా ప్రైవేట్ సంస్థలు ఇందుకోసం ముందుకొస్తే కేంద్రం వారికి సహకారం అందిస్తుంది. వచ్చే 5 ఏళ్లలో దేశంలో 50 ఎయిర్ పోర్టులు అందుబాటులోకి రానున్నాయి. 10 ఏళ్లలో 100, 20 ఏళ్లలో 200 విమానాశ్రయాలు నిర్మించి విమాన సర్వీసులు అందించాలని కేంద్రం భావిస్తోంది. కానీ విమానాశ్రయాలతో పాటు అక్కడ పార్కింగ్, ఆ స్థాయిలో స్థలం సేకరణ లాంటి చాలా అంశాలు ఆలోచించాలి. మౌలిక సదుపాయాలు కల్పించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. అవసరమైతే సుధామూర్తి గారితో ప్రత్యేకంగా సమావేశమై వివరాలు ఇస్తాం. సెషన్స్ లో మరోసారి ఈ విషయం ప్రస్తావన అవసరం లేదని' రామ్మోహన్ నాయుడు ఎంపీ సుధామూర్తి అడిగిన ప్రశ్నకు ఇచ్చి సమాధానం అందర్నీ ఆకట్టుకుంటోంది.

# ఫిరాయింపుదారులకు షాక్

మొదటిపేజీ తరువాయి..

విషయం తెలిసిందే. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నాలుగు నెలల్లో చర్యలు తీసుకోవాలని గతంలోనే తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అయినప్పటికీ ఎలాంటి పురోగతి లేకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిపై అనర్హత వేటు వేయాలంటూ ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ హైకోర్టులో పిటిషన్ వేసింది. ఎమ్మెల్యేలపై నాలుగు నెలల్లో చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించినప్పటికీ ఈ వ్యవహారం ముందుకు జరగలేదు. దీంతో బీఆర్ఎస్ పార్టీ సుప్రీంలో పిటిషన్ వేసింది. మొదట తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ పిటిషన్ వేసింది. ఆ తరువాత మరొక ఏడుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయించింది బీఆర్ఎస్. అయితే వీటన్నింటినీ కలిపి ఒకేసారి విచారణ చేస్తామంటూ.. ఈ కేసు విచారణను సుప్రీం కోర్టు ఈనెల 10కి వాయిదా వేసింది. ఓ వైపు కోర్టులో విచారణ జరుగుతుండగానే.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌ను కూడా కోరింది బీఆర్ఎస్. దీనిపై స్పందించిన స్పీకర్.. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. లిఖితపూర్వకంగా సమాధానాలు చెప్పాలంటూ నోటీసుల్లో పేర్కొన్నారు.

# కులగణనకు కేబినేట్ ఆమోదం

మొదటిపేజీ తరువాయి..



భాగంగానే ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయని తెలిపారు. సమగ్ర కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా క్యాబినెట్ భేటీలో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. ఈ రోజు దేశ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ నిర్ణయంతో ప్రధాని మీద ఒత్తిడి పెరుగుతుందన్నారు. అన్ని రాష్ట్రాల్లో కులగణన చేయాలనే డిమాండ్ రానుందన్నారు. భవిష్యత్తులో ఈ రోజు తాము ప్రవేశపెట్టే డాక్యుమెంట్ రిఫరెన్స్ తీసుకోవాలన్నారు. 2011 జనాభా లెక్కల తర్వాత మళ్లీ తామే చేశామన్నారు. 2014 లెక్కలు ఎక్కడ ఉన్నాయో చేసిన వాళ్లే చెప్పాలన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం కులగణన చేయడం లేదన్నారు. కులగణన వల్ల 76 శాతం బీసీ, ఎస్సీ, మైనార్టీలకు న్యాయం జరుగుతుందన్నారు. కులగణన చేసి చరిత్ర సృష్టించామన్నారు. పకడ్బందీగా సర్వే చేసి సమాచారం సేకరించామని చెప్పారు. ప్రధాన ప్రతిపక్షానికి బాధ్యత లేదని ముఖ్యమంత్రి సీరియస్ అయ్యారు. బీఆర్ఎస్‌ను తాము పరిగణనలోకి తీసుకోవడం లేదన్నారు. ప్రతిపక్ష నేత సభకు రావాలి కదా అని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల మీదా ఆయన రియాక్ట్ అయ్యారు. కోర్టు ఆదేశాలతో బీసీ రిజర్వేషన్లపై కమిషన్ వేశామన్నారు. కోర్టు ఆదేశాల మేరకు కమిషన్ డెసిషన్ తీసుకుంటుందని పేర్కొన్నారు.

## మా ఇంట్లో రేవంత్‌రెడ్డి ఫొటో లేదు

### ఇంకా కేసీఆర్ ఫొటోనే ఉంది

### హైడ్రా తీరుపై మరోసారి మండిపడ్డ దానం నాగేందర్

హైదరాబాద్,ఫిబ్రవరి4(సాక్ష్యం): ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రాపై పలు సందర్భాల్లో నోరువిప్పారు. హైడ్రా వల్ల పేదల జీవితాలు ఆగం అవుతున్నాయని, పిల్లల పుస్తకాలు, సామగ్రి బయటపడేయడంతో బాధకలుగుతుందని అప్పట్లో ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తాజాగా మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. "నేను పోలీసులతో, హైడ్రా విషయంలో కాంప్రమైజ్ అయ్యే ప్రసక్తే లేదు. మా ఏరియాకు వస్తే ఊరుకునేది లేదని రంగనాథ్‌కు చెప్పిన. పేదల ఇండ్లను కూలుస్తాం అంటే ఊరుకోను. అవసరమైతే జైలుకు పోతా కానీ కాంప్రమైజ్ కాను. నా ఇంట్లో వైఎస్, కేసీఆర్ ఫొటోలు ఉన్నాయి. రేవంత్ రెడ్డి ఫొటో ఇంకా రాలేదు" అంటూ దానం నాగేందర్ వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడీ వ్యాఖ్యలు సొంత పార్టీలో పెను సంచలనంగా మారాయి. అధికార పార్టీలో ఉండి ప్రభుత్వానికి వ్యతిరేకంగా దానం వ్యవహరిస్తున్న తీరుపై పార్టీ నేతలు కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే చింతల్ బస్తీ కూల్చివేతలకు సంబంధించి దానం వ్యవహారతీరును పరిశీలిస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ తెలిపారు. తాజాగా మరోసారి అధికారులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలతో పాటు రేవంత్ రెడ్డి ఫొటో విషయంలో ఆయన తీరుపై కాంగ్రెస్ పెద్దల నుంచి రియాక్షన్ ఎలా ఉంటుందో చూడాలి. కాగా.. ఆపరేషన్ రోప్‌లో భాగంగా ఇటీవలకాలంలో చింతల్‌బస్తీలో అక్రమ నిర్మాణాలను జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు గుర్తించి కూల్చివేతలు చేపట్టారు. స్థానికుల సమాచారం మేరకు అక్కడకు చేరుకున్న ఎమ్మెల్యే.. అధికారులపై విరుచుకుపడ్డారు. నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడి నుంచి ఇక్కడికి బతకాడానికి వచ్చి.. ఇక్కడే ఉన్న మమ్మల్ని బతకనివ్వరా అంటూ ప్రశ్నించారు. వెంటనే కూల్చివేతలను నిలిపివేయాలంటూ ఎమ్మెల్యే దానం నాగేందర్ హెచ్చరించడంతో అధికారులు అక్కడి నుంచి వెనుదిరిగారు. కానీ దానం చేసిన మాస్ వార్నింగ్ సంచలనం రేపింది.

## చైనా దురాక్రమణలో భారత్ భూభాగాలు

### రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డ రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి4(సాక్ష్యం): సరిహద్దులో చైనా దురాక్రమణ అంటూ..లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ మండిపడ్డారు. భారత్- చైనా సరిహద్దు పరిస్థితి గురించి ఆర్మీ చీఫ్ చేసిన ప్రకటనపై రాహుల్ వ్యాఖ్యలు చేయడంపై ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేత తప్పుడు ఆరోపణలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్-చైనా సరిహద్దు పరిస్థితి గురించి ఆర్మీ చీఫ్ చేసిన ప్రకటనపై రాహుల్ గాంధీ పార్లమెంటు ప్రసంగంలో తప్పుడు ఆరోపణలు చేశారంటూ రాజ్‌నాథ్ సింగ్ మండిపడ్డారు. ఆర్మీ చీఫ్ వ్యాఖ్యలను తప్పుగా ప్రచారం చేస్తున్నారు. జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై ఆయన బాధ్యతారహిత రాజకీయాలకు పాల్పడడం విచారకరం. ఆయన చరిత్రపై అవగాహన పెంచుకోవాలని అంటూ 'ఎక్స్' వేదికగా విమర్శించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో రాహుల్ గాంధీ.. భారత్ భూభాగాలు, మేకిన్ ఇండియా గురించి ప్రస్తావించారు. 'చైనా బలగాలు మన భూభాగంలో ఉన్నాయనే విషయాన్ని ప్రధాని మోదీ ఖండించారు. దీనిపై ఆర్మీ చీఫ్ వాస్తవం మాట్లాడారు. చైనా బలగాలు మన భూభాగంలో ఉన్నాయని ఆయన అన్నారు' అని రాహుల్ అన్నారు. అదే విధంగా తయారీ రంగంలో భారత్ కంటే చైనా పదేళ్లు ముందుందన్నారు. ఆ దేశానికి చెందిన మోటార్లు, బ్యాటరీలు, ఆప్టిక్స్‌ల దిగుమతులపై ఇప్పటికీ భారత్ ఆధారపడటాన్ని ఆయన తప్పుబట్టారు. ప్రధాని మోదీచేపట్టిన 'మేకిన్ ఇండియా' విఫలం కావడం వల్లే బీజింగ్ నుంచి వస్తువులు దేశంలోకి వస్తున్నాయని ఆయన ఆరోపించారు.

# కేంద్రానికి కులగణన దారి చూపిస్తుంది

### కులగణనతో చరిత్ర సృష్టించాం సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి4(సాక్ష్యం): తెలంగాణలో కులగణన కేంద్రానికి దారి చూపిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రత్యేక అసెంబ్లీ సమావేశం సందర్భంగా మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. 56 శాతం బీసీలు, 17.5 శాతం



ఎస్సీలు మొత్తం 73.5 శాతం ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రధానిపై కూడా ఒత్తిడి పెరుగుతుందని.. కులగణన, ఎస్సీ వర్గీకరణకు రోడ్ మ్యాప్ తెలంగాణ నుంచి ఇస్తున్నామని తెలిపారు. సభలో ప్రవేశపెట్టే డాక్యుమెంట్ భవిష్యత్‌లో ఎపుడైనా రిఫరెన్స్ డాక్యుమెంట్ అవుతుందని రేవంత్ రెడ్డి తెలిపారు. దేశంలోనే మొదటిసారి కులగణన చేసి చరిత్ర సృష్టించామని.. పకడ్బందీగా సర్వే చేసి సమాచారం సేకరించామని ముఖ్యమంత్రి తెలిపారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పు, మంత్రివర్గ ఉపసంఘం, ఏక సభ్య కమిషన్ సిఫార్సుల ప్రకారం వెళ్తామని తెలిపారు. ప్రధాన ప్రతిపక్షానికి బాధ్యత, చిత్తశుద్ధి లేదన్నారు. వారిని పరిగణనలోకి తీసుకోవడం లేదని.. ప్రతిపక్ష నాయకుడు సభకు రావాలి కదా అని ప్రశ్నించారు. కులగణన రాజకీయం కోసం చేయడం లేదు ఈ డాక్యుమెంట్ ను డెడికేటెడ్ కమిషన్ తీసుకుటుందని.. కమిషన్ తగిన నిర్ణయం తీసుకొంటుందన్నారు.

88 జనరల్ సీట్లలో 30 సీట్లు బీసీలకు ఇచ్చాం, 33 శాతం సీట్లు ఇచ్చామని తమకు చిత్తశుద్ధి ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. కోర్టు ఇచ్చిన క్లిమిలేయర్ ను తిరస్కరించామని.. బీసీ రిజర్వేషన్ల పై కోర్టు ఆదేశాల మేరకు కమిషన్ వేశామన్నారు. కోర్టు ఆదేశాల మేరకే కమిషన్ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. అసెంబ్లీ కి రాని వారు అసెంబ్లీ టైం గురించి మాట్లాడుతున్నారుని విమర్శించారు. ఉదయమే సభ ప్రారంబించి వెంటనే వాయిదా వేయడంపై బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలకు కౌంటర్ ఇచ్చారు. సమగ్ర కుటుంబ సర్వే గురించి కొంత మంది మాట్లాడుతున్నారని.. ఆ రిపోర్ట్ ఎక్కడ ఉందో కూడా తెలియదని రేవంత్ చెప్పుకొచ్చారు. సమగ్ర కుటుంబ సర్వే ఎవరు చేసారు.. ఎలా చేసారు.. ఆ రిపోర్ట్ ఎక్కడ పెట్టారో ఎవరికీ తెలియదన్నారు. మేము ఎన్నికల కోసం కులగణన చేయలేదు..అభివృద్ధి ఫలాలు అందించడం కోసమే మా తాపత్రయం అంతా.. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొందరు ఉప ఎన్నిక గురించి మాట్లాడుతున్నారు.. సిరిసిల్ల లో కేటీఆర్ సూసైడ్ చేసుకుంటడేమో అని వ్యంగ్యంగా రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు ప్రొసీజర్ లో భాగమని రేవంత్ అన్నారు. సుప్రీంకోర్టు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేయడంతో తాము ఉపఎన్నికలకు రెడీ అని కేటీఆర్ ట్వీట్ చేయడంపై రేవంత్ ఇలా స్పందించారు.

# కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండి చెయ్యి




* మిర్యాలగూడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ డబ్బికార్ మల్లేష్

**మిర్యాలగూడ డివిజన్ ఫిబ్రవరి 04 (సాక్ష్యం న్యూస్)** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ సమావేశం డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్ అధ్యక్షతన రాగిరెడ్డి వీరారెడ్డి భవనంలో నిర్వహించడం జరిగింది.అనంతరం మిర్యాలగూడ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ డబ్బికారి మల్లేష్ ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి విద్యారంగానికి మొండిచేయి చూపిందని ఆందోళన వ్యక్తం చేయడం జరిగినది. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసం కంకణం కట్టుకుందని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వానికి నూతన జాతీయ విద్యా విధానం పై ఉన్న శ్రద్ధ విద్యారంగానికి అధిక బడ్జెట్ కేటాయించాలని ప్రశ్నించారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి ఏమాత్రం సరిపోవని అన్నారు. దేశంలో విద్యారంగానికి వైద్య రంగానికి అధిక నిధులు కేటాయించకుండా విద్యార్థుల పక్షాన కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని అన్నారు. తక్షణమే పునర్ పరిశీలించి విద్యారంగానికి కొఠారి కమిషన్ చెప్పిన విధంగా కేంద్ర బడ్జెట్లో 10 శాతం నిధులు కేటాయించాలని అన్నారు. లేనిపక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనలకు పూనుకుంటామని ఈసందర్భంగా హెచ్చరించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీలను ఏమాత్రం పట్టించుకోకుండా ప్రైవేట్ కార్పొరేట్లకు కట్టబెట్టడం కోసం యు జి సి నీ తీసుకురావడం విద్యారంగానికి అధిక నిధులు కేటాయించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. పెరుగుతున్న టెక్నాలజీకి అనుకూలంగా విద్యార్థులకు ఫెలోషిపులు , ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్న భోజన నిధుల పెంపు ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఇవి ఏమాత్రం సరిపోదని అన్నారు.నిర్మలమ్మ ప్రవేశపెట్టినబడ్జెట్ నిమ్మకు నీరెత్తినట్లు ఉందన్నారు.తక్షణమే బడ్జెట్లో సవరణ చేసే విద్యారంగానికి అధిక నిధులు కేటాయించేంతవరకు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదా నాయక్ గర్ల్స్ కన్వీనర్ ప్రసన్న జిల్లా కమిటీ సభ్యులు వీరన్న సంపత్ మిర్యాలగూడ మండల కార్యదర్శి మణి నాయకులు అనిల్ అఖిల్ శివ బన్నీ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ సహాయ కార్మిక కార్యాలయం ముందు సిపిఐ ధర్నా



**నారాయణఖేడ్, సాక్ష్యం న్యూస్:**నారాయణఖేడ్ లోని సహాయ కార్మిక కార్యాలయం ముందు సిపిఐ ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ నాయకులు ఆనంద్, చిరంజీవిలు మాట్లాడుతూ.. ఖేడ్ లోని కార్మిక శాఖ కార్యాలయం సహాయ కార్మిక అధికారి గిరిరాజు, జూనియర్ అసిస్టెంట్ సాయులు లు విధులకు సక్రమంగా హాజరు కావడం లేదన్నారు.చుట్టపు చూపుగా మాత్రమే విధులకు హాజరవుతు వేతనాలు మాత్రం పూర్తిగా పొందుతున్నారు అన్నారు. వివిధ పథకాల లబ్దిదారులు వారికి రావాల్సిన పథకాల కోసం ఏడాది కాలంగా చెప్పులు అరిగేలా కార్యాలయం చుట్టు తిరుగుతున్న అధికారుల జాడ కనిపించడం లేదని నిరాశగా వెళ్లిపోతున్నారు అన్నారు. కొత్త లేబర్ కార్డు కోసం వచ్చిన వారిని నీవు కూలి పనిచేవాడిలా లేవని, మహిళలకు లేబర్ కార్డ్ ఎందుకని ఇలా అనే కారణాలతో వారికి ఇబ్బందులకు గురిచేస్తున్నారు అన్నారు. కొంతమంది వారి కుటుంబ సభ్యులు మరణించడంతో ప్రభుత్వం నుండి వచ్చే డబ్బుల కోసం ఏడాది, 6 నెలలుగా తిరుగుతున్న అధికారులు కనికరించడం లేదన్నారు. 400 కార్డులు పెండింగులో ఉన్న అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు.

సహాయ అధికారి ఎప్పుడు హైదరాబాద్ ప్రధాన కార్యాలయానికి పెండింగ్ పనుల నిమిత్తం వెళ్ళానని చెబుతున్న 400 కేసులు ఎందుకు పెండింగులో ఉన్నాయని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు తమ ధోరణి మార్చుకొని విధులకు సక్ర మంగా హాజరు కావాలని లేని యెడల డీసిఎల్, కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహిస్తాము అన్నా రు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్, పుప్పాల అశోక్, విజయ్, పాపయ్య, అశోక్ తదితరులు ఉన్నారు.

# బాలల సంరక్షణ అందరి బాధ్యత..






కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,(ఫిబ్రవరి 04):** బాలల సంరక్షణ అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాల రక్ష భవన్ లోని అన్ని గదులను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ బాలల రక్షణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బాల రక్షా భవన్ లో కావలసిన వస్తువులు, కార్యాలయం కు అవసరమైన కంప్యూటర్లు, ఇతర సామాగ్రి ఏర్పాటుకు నివేదికలు అందజేయాలని మహిళా,శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ అధికారి స్వర్ణలతను ఆదేశించారు. బాల రక్షాభవన్ లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, బాలల సంక్షేమ సమితి, బాలల న్యాయమండలి, ప్రత్యేక బాలల పోలీసు విభాగం, జాతీయ బాల కార్మిక నిర్మూలనా పథకం, జిల్లా ప్రొబేషన్ ఆఫీసర్ , చైల్డ్ లైన్ అన్నీ కలిపి ఒకే చోట అందుబాటులో ఉంటాయన్నారు. బాలల రక్షణకు సంబంధించిన అన్ని అంశాలు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని పేర్కొన్నారు. బాలల సంరక్షణ అందరి బాధ్యత అని తెలిపారు.

ఈ కార్యక్రమం లో సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ భారతీయ రాణి, డి సి డి వో హరికుమారి, సిడ బ్ల్యుసి సభ్యులు సుమిత్రాదేవి, షాదిక్ పాషా, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సందీప్, సంబంధిత అధికారులు ,తదితరులు ,పాల్గొన్నారు.

# సమగ్ర సమాచారంతో డిపిఆర్ రూపొందించండి

* బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే
* కన్సల్టెన్సీ, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం....



**సాక్ష్యం న్యూస్(వరంగల్ ).04 ఫిబ్రవరి.** సమగ్ర సమాచారంతో డిపిఆర్ రూపొందించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మంగళవారం కమిషనర్ క్యాంపు కార్యాలయంలో యు జీ డి (అండర్ గ్రౌండ్ డ్రైనేజీ) డిపిఆర్ రూపకల్పనపై కన్సల్టెంట్ ప్రతినిధులు, బల్దియా ఇంజనీరింగ్ అధికారులతో జరిగిన సమావేశంలో కమిషనర్ సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బల్దియా పరిధి లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పరిధి లోకి వచ్చే అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని డి పి ఆర్ తయారు చేయాలని 66 డివిజన్ లలో గల ఎస్ టి పి లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి వాటి సమాచారం పొందుపరచి త్వరితగతిన డి పి ఆర్ తయారు చేసి అందజేయాలని కన్సల్టెంట్ ప్రతినిధులకు కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఈ ఈ లు రవికుమార్ శ్రీనివాస్ సంతోష్ బాబు మహేందర్ కన్సల్టెంట్ ప్రతినిధి మనోజ్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్



ఎడపల్లి పీ.హెచ్.సీ ఆకస్మిక తనిఖీ



ఎడపల్లి పీ.హెచ్.సీ తనిఖీ

**నిజామాబాద్, సాక్ష్యం, ఫిబ్రవరి 04 :**శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలను పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు సంబంధించి వేర్వేరుగా ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఓటర్ల సంఖ్య గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ ప్రక్రియకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న సదుపాయాలు కలెక్టర్ పరిశీలించారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ప్రతి పోలింగ్ స్టేషన్ లో మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, స్థానిక అధికారులు ఉన్నారు.

అంతకుముందు కలెక్టర్ ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. స్థానికంగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలు, రోగులకు అందిస్తున్న చికిత్సల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఎంత మంది రోగులు చికిత్స కోసం ఆసుపత్రికి వస్తున్నారనే వివరాలను రిజిస్టర్లో పరిశీలించారు. గర్భిణీలకు క్రమం తప్పకుండా ఏ.ఎన్.సీ పరీక్షలు చేయాలని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని వైద్యులకు సూచించారు. స్థానికంగా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.

# విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో పాస్ అయ్యేలా చర్యలు చేపట్టాలి





ప్రధానోపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేసిన.. ఐ టి డి ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,(ఫిబ్రవరి 04):** పదవ తరగతి విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో పాస్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. మంగళవారం బూర్గంపహాడ్ మండలం ఉప్పుసాఖ గ్రామంలోని గిరిజన సంక్షేమ బాలురఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు .అనంతరం ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులపై సంబంధిత ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు, సబ్జెక్ట్ టీచర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి పిల్లలందరూ అత్యుత్తమ మార్పులతో పాసయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.పాఠశాలలోని పరిసరాలు , తరగతి గదులు, అపరిశుభ్రంగా ఉండడం,సైన్స్ ల్యాబ్ నిర్వహణ తీరు సరిగా లేకపోవడంతో ప్రధానోపాధ్యాయుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పదవ తరగతి పిల్లలతో ప్రత్యేకంగా సమావేశమై పాఠశాలలో సౌకర్యాలు గురించి ,కొత్తగా ప్రవేశపెట్టిన మెనూ అమలు చేస్తున్నది ,లేనిది అడిగి తెలుసుకున్నారు . పదవ తరగతి వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్నందున పిల్లలందరూ మనసులో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని చదువుపై దృష్టి సారించి భయం లేకుండా పరీక్షలు రాయాలని, అందుకు సంబంధిత ఉపాధ్యాయులు పిల్లలలో సబ్జెక్టులలో వెనుకబడ్డ పిల్లలకు ప్రత్యేక తరగతులు తీసుకోవాలని, ప్రతి రోజు క్రమం తప్పకుండా ఉదయము, సాయంత్రము స్టడీ అవర్స్ తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. స్లిప్ టెస్ట్ నిర్వహణ సక్రమంగా జరగాలని, పిల్లలందరుకు మెనూ ప్రకారం పౌష్టికరమైన ఆహారం అందేలా చూడాలని, పరిసరాలు ఎప్పుడు శుభ్రంగా ఉండాలని, డార్మెటరీ, డైనింగ్ హాల్, వంటగది, స్టోర్ రూమ్ ప్రతిరోజు శుభ్రం చేయాలని, వంట చేసే సిబ్బంది శుభ్రత పాటించాలని అన్నారు. పిల్లలు ఎవరికి ఎటువంటి సెలవులు ఇవ్వకూడదని, పరీక్షలు అయ్యేవరకు ఎవరు పాఠశాల విడిచి పోకుండా చూసే బాధ్యత సంబంధిత హెచ్ఎం చూసుకోవాలన్నారు. హెచ్ఎం, వార్డెన్, సిబ్బంది అందరూ స్థానికంగా ఉండాలని అన్నారు. అనంతరం సైన్స్ ల్యాబ్ ,కంప్యూటర్ క్లాసులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమ, ఉపాధ్యాయులు తదితరులు, పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, (ఫిబ్రవరి 04);** సెల్ పికింగ్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ మణుగూరు ఏరియా కార్యదర్శి ఆదేర్ల సురేందర్ ఆధ్వర్యంలో మంగళవారం ఓసి మేనేజర్ బైరెడ్డి వెంకటేశ్వర్లు వినతి పత్రాన్ని అందజేశారు. అనం తరం మాట్లాడుతూ మణుగూరు ఓసిలో సెల్ పీకింగ్ కాంటాక్ట్ కార్మికులకు నెల వేతనాలు చెల్లించడంలో జాప్యం చెయ్యడంతో కుటుంబపోషణ భారంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆర్థిక పరిస్థితిని గమనించి సదరు కాంట్రాక్టర్ వద్దనుండి వేతనాలు సరైన సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా బ్యాంకు ద్వారా వేతనం చెల్లిచాలని డిమాం డ్ చేశారు. ఎలాంటి గుర్తింపు కార్డులు , జీతం చిట్టీలు ఇవ్వడం లేదని, లెక్కలతో కూడిన సీ యం పి యఫ్ పాస్ బుక్స్ వెంటనే ఇవ్వాలని బ్యాంకు ద్వారా వేతనాలు చెల్లింపు జరగడంలేదని సింగరేణి సంస్థ మంచి ఆలోచనతో కాంట్రాక్టు కార్మికులకు బ్యాంక్ ద్వారా నెలసరి వేతనం ఇస్తే ఇన్సరెన్స్ వర్తింపు చేస్తామని హెచ్ డి ఫ్ సీ బ్యాంకు వారు ఒప్పుకోవడం జరిగిన జీతాలు మాత్రం బ్యాం కు ద్వారా చెల్లింపు చేయడంలేదన్నారు.ఏదైనా అనుకోని ప్రమా దం జరిగితే కుటుంబాలకు ఆర్థిక భద్రత లేకుండా పోతుందని, పనిని బట్టి స్కిల్డ్ వేతనం చెల్లించాలన్నారు. ల్యాండులూజర్ భూ ములు ఇచ్చిన బాధితులైన వీరిని పనిలో నుండి తొలగించాలని కాంట్రాక్టర్ అనుకోవడం సరైన విధానంకాదని మండిపడ్డారు. ఉద్యోగ భద్రత కల్పించాలని రక్షణ పరికరాలు ఇవ్వాలని హెల్త్ కార్డులు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో పిట్ ఏఐటీయూసీ నాయకులు జెల్లరాపు రమేష్ ,కాంట్రా క్టు కార్మికులు ప్రవీణ్ ,సుమంత్, సారయ్య, ప్రవీణ్ ,కుమార్, చిట్టిబాబు, తదితరులు , పాల్గొన్నారు.

# భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలి



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,( ఫిబ్రవరి 04):** చౌడాలమ్మ సమేత శ్రీ భవాని లింగమంతుల జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తోట కృష్ణయ్య అన్నారు. మంగళవారం అశ్వాపురం, మణుగూరు మండల సంఘ పెద్దల సమక్షంలో పూర్వం నుండి జరుగుతున్నఈ జాతర కానాలను, ఆచారాలను యధావిధిగా పాటిస్తూ ఈ సంవత్సరం ది 16-2-25 నుండి 18-2-25 వరకు జరుగుతున్నటువంటి లింగమంతుల జాతరను విజయవంతం చేయాలన్నారు.అనంతరం కార్యనిర్వహణ కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా అధ్యక్షులుగా మద్ది పెద్దిరాజు యాదవ్ అశ్వాపురం,ప్రధాన కార్యదర్శిగా మంగి మల్లికార్జున్ యాదవ్ మణుగూరు,కోశాధికారిగా తోట శేషయ్య యాదవ్ గొల్లగూడెం,ఉపాధ్యక్షులుగా కమల పుల్లయ్య యాదవ్, బొల్లు సతీష్ యాదవ్ జగ్గారం,మంతబోయిన కుమార్ యాదవ్, మంతా ప్రవీణ్ యాదవ్ చవిటిగూడెం,కసనబోయిన రాముల యాదవ్, గుంటి మల్లయ్య యాదవ్ కాలువ బజార్,దావా వీరస్వామి యాదవ్, రాసాల నరేష్ యాదవ్ గొల్ల గూడెం,చింతల వెంకటేశ్వర్లు యాదవ్, బొల్లం వలరాజు యాదవ్ అశ్వపురం,సహాయ కార్యదర్శిగా రసాల రమేష్ యాదవ్ జగ్గారం,వర్కింగ్ ప్రెసిడెంట్లుగా బొల్లినేని గణేష్ యాదవ్ గొల్లగూడెం ,బొల్లు ఏడుకొండల యాదవ్ జగ్గారం,భారీ శాంతారావు యాదవ్ గొల్లగూడెం,కడారి నగేష్ యాదవ్ అశ్వాపురం,చింతల బాబు యాదవ్ అశ్వాపురం ,తోట పెద్ద సత్యనారాయణ యాదవ్ గొల్లగూడెం, గౌరవ అధ్యక్షులుగా కమ్మల వెంకన్న యాదవ్, కడారి గురుముల యాదవ్, రాసాల కొమురెల్లి యాదవ్, చింతల మల్లయ్య యాదవ్, తోట కృష్ణ యాదవ్కార్యవర్గ సభ్యులుగా 25 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. సుమారుగా 40 నుండి 50 వేల మంది భక్తులు ఈ జాతరకి వచ్చేటటువంటి అవకాశం ఉన్నందున భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలిగించకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు ,తదితరులు, పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా నియమితులైన నాగ సురేష్

**నందిపేట్, సాక్ష్యం, ఫిబ్రవరి 4:** నందిపేట్‌కు చెందిన యువ నాయకుడు నాగ సురేష్ బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎంపికయ్యారు. ఈ మేరకు మంగళవారం బీజేపీ రాష్ట్ర అధిష్ఠానం ఆయన పేరును ప్రకటించింది. నందిపేట్ నుంచి తొలిసారిగా ఓ యువ నాయకుడికి ఈ బాధ్యత లభించడం విశేషం.విద్యార్థి దశ నుంచే ఏబీవీపీలో చురుకుగా పనిచేసిన ఆయన, ఇంతకుముందు యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా సేవలు అందించారు. ఈ సందర్భంగా నాగ సురేష్ మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన ఎంపీ ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, జిల్లా బీజేపీ అధ్యక్షుడు కులచారి దినేష్ పటేల్లకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ ఇచ్చిన బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తూ, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని తెలిపారు. నందిపేట్ బీజేపీ నాయకులు ఈ నియామకంపై హర్షం వ్యక్తం చేశారు. స్థానికంగా ఓ యువ నాయకుడికి రాష్ట్ర స్థాయిలో అవకాశం లభించడంతో యువ రాజకీయ నేతలకు ప్రేరణగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.




# ఫిబ్రవరి 7వ తేదీన తుది జాబితా విడుదల రాజకీయ పార్టీలు సహకరించాలి

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,(ఫిబ్రవరి 04):** భద్రాచలం ,సారపాక గ్రామపంచాయతీల లో ఓటరు జాబితా వివిధ దశల తయారీ, ప్రచురణ అభ్యంతరాల స్వీకరణ పై జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన అధ్యక్షతన మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం జనవరి 30వ తేదీన విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఓటరు జాబితా తయారు చేయడం, ప్రచురణ , అభ్యంతరాల స్వీకరణ ఫిబ్రవరి 3 నుండి 7వ తేదీ వరకు పూర్తి చేయుటలో రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. భద్రాచలం గ్రామపంచాయతీలో 41 వేల ఎనిమిది మంది ఓటర్లు మరియు సారపాక లో 19044 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఓటర్ల జాబితాలో ఏదైనా తప్పులు లేదా మార్పులు ఉన్నట్లయితే లిఖిత పూర్వకంగా స్థానిక ఎంపీడీవోలకు ఆరవ తేదీ సాయంత్రంలోగా అందజేయాలని తెలిపారు. ఫిబ్రవరి 7వ తేదీన తుది జాబితా విడుదల చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, నేషనల్ కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ ,సిపిఎం రాజకీయ పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులు , సంబంధిత అధికారులు , తదితరులు, పాల్గొన్నారు.


# ఆంజనేయ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

* విగ్రహ ప్రతిష్టాపనకు 2.50 లక్షల రూపాయలు



**ముప్కల్, సాక్ష్యం, ఫిబ్రవరి 4 :** ముప్కాల్ మండలంలోని నల్లూర్ గ్రామంలో ఆంజనేయ స్వామి వారి విగ్రహం కొరకు బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయకుడు సంతోష్ మంగళవారం భూమి పూజ చేయటం జరిగింది.దీనికి చందాగా 2.50 లక్షల రూపాయల విలువగల స్వామి వారి విగ్రహాన్ని ఏర్పాటుకు సంతోష్ ముందుకు వచ్చారని హనుమాన్ సేవ సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందుకు వచ్చిన నాయకుడు సంతోష్ కు ఆటో నల్లూరు గ్రామస్తులు, వి డి సి, హనుమాన్ దీక్ష సేవా సమితి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు సత్యనారాయణ, మాజీ సర్పంచ్ జీవన్, ఉప సర్పంచ్ నవీన్, నరసయ్య, గంగ సాయన్న ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం..



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,(ఫిబ్రవరి 04):** ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన ఏకసభ్య కమిషన్ రిపోర్టును రాష్ట్ర క్యాబినెట్ లో మంగళవారం చర్చించనున్న నేపథ్యంలో రాష్ట్రంలోని మాల మహానాడు నాయకులు , కార్యకర్తలను అక్రమంగా అరెస్టులు చేసి నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాల మహా నాడు జాతీయ అధ్యక్షులు మాల సంఘాల జేఏసీ చైర్మన్ జి చెన్నయ్య ,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనువాద భావజాలం తో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి అధికారాన్ని శాశ్వతంగా పదిలపరుచుకోవడానికి దళితుల మధ్య వర్గీకరణ చిచ్చును పెట్టి అంబేద్కర్ వాదులైన మాలలను అణిచివేసే కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు.అట్టడుగునా ఉన్న ప్రజలకు భారత రాజ్యాంగం కల్పించిన విస్తృతమైన అవకాశాలను కుదించే కుటిల ప్రయత్నాలను, రాజ్యాంగబద్ధంగా న్యాయబద్ధంగా అడ్డుకుంటామని అన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన మాల సంఘాల నాయకులను ,కార్యకర్తలను బేషరతుగా విడు దల చేయాలని డిమాండ్ చేశారు.

## ఫారెస్ట్ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవు



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,( ఫిబ్రవరి 04); ఫారెస్ట్ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఫారెస్ట్ డివిజనల్ మేనేజర్ అన్నారు. మంగళవారం బూర్గం పాడు మండలం సారపాక గ్రామంలోని రాజీవ్ నగర్ కాలనీలో గల ఫారెస్ట్ భూములలో గుడిసెలు వేసుకుని ఆక్రమించే ప్రయత్నం చేయగా విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు వెంటనే స్పందించి ప్రోక్లైన్ తోవెళ్లి అట్టి భూములను స్ట్రంచ్ కొట్టి స్వాధీనం పరుచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫారెస్ట్ కార్పొరేషన్ కి సంబంధించిన భూమిలో ఆక్రమించిన వారి పై చర్యలుతీసుకుంటున్నట్లు తెలియజేశారు. నోటీ సులు జారీ చేసినట్లు, స్పందించని క్రమంలో నేడు ట్రాంచు తీస్తున్నట్లుగా తెలిపారు.2018లో తీసిన ట్రాంచి ప్రస్తుతం అక్కడ లేకపోవడంతో ఈ ఆక్రమణ జరిగిందని అన్నారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ ఇక్కడ రేకుల ఇల్లు నిర్మాణం చేసి ఉన్నారు .దానికి విద్యుత్ శాఖ అధికారులు కూడా మీటర్ మంజూరు చేశారని తెలిపారు. ఫారెస్ట్ భూములో ఆక్రమణ జరిగితే విద్యుత్ మీటర్ ఏవిధంగా మంజూరు చేశారో తెలపాలని, గతంలో తీసిన ట్రెంచ్ హద్దులు ప్రకారమే తీయాలని లేనిపక్షంలో ఆందోళన తప్పదంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

## కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి మొండిచేయి

* రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను లాక్కునే చర్యలు బడ్జెట్ లో పెట్టిన బిజెపి.
* కార్పొరేటీకరణ,ప్రైవేటీకరణ కోసం బాటలు వేస్తున్న బిజెపి.



**కోటగిరి, ఫిబ్రవరి4, సాక్ష్యంన్యూస్.** కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో దేశ విద్యారంగానికి మోడీ ప్రభుత్వం మొండి చేయి చూపింది అని నిజామాబాద్ పార్లమెంట్ తెలుగు యువత బోధన్ ఇంచార్జ్ ఏతొండ రాజేందర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యను మరింత కార్పొరేట్,ప్రైవేటీకరణకు దగ్గర చేస్తున్న విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టింది.గతం కంటే విద్యారంగానికి బడ్జెట్లో నామమాత్రంగా 0.2% మాత్రమే పెరిగింది 12467.39 కోట్ల నుండి 12500 మాత్రమే విద్యారంగానికి నిధులు పెరిగాయి.ఈ నిధులు విద్యారంగా అభివృద్ధికి ఏమాత్రం సరిపోవు, ఇప్పటికే పాఠశాల విద్యకు దేశంలో నిధుల కొరత తీవ్రగా ఉంది ఈ నేపథ్యంలో పాఠశాల విద్యకు 73008 కోట్ల నుండి 78572 కోట్లకు నిధులు కేటా యించారు.500 కోట్లు మాత్రమే పెంచారు ఇలా బడ్జెట్ లో పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే విధంగా ఈ బడ్జెట్ ఉందని వారు అన్నారు.ఉన్నత విద్య కోసం నామ మాత్రంగానే 2025-2026 బడ్జెట్ కనిపిస్తుంది రూ 47619.77 కోట్ల నుండి రూ 50077.95 కోట్లకు కేవలం 5% మాత్రమే పెరుగుదల చూడవచ్చు,కాబట్టి విద్యారంగానికి నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది అని ఆయన అన్నారు.

## వేలగొంతులు లక్ష డబ్బులు కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలి



**సాక్ష్యం న్యూస్ మరిపెడ మండల ప్రతినిధి ఫిబ్రవరి 04** : ఎమ్మార్పీఎస్ మరిపెడ ఎస్సీ కాలనీలోని ,అంబేద్కర్ యువజన సంఘం, పిలుపునిచ్చారు, మరిపెడ లో,వేల గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన పోస్టర్లను ఆవిష్కరించారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, ఎస్సీ రిజర్వేషన్ ఏబిసిడి లుగా వర్గీకరించాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోరుతూ, ఫిబ్రవరి 7న హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నది, మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ బిడ్డలు,మాదిగ ఉద్యమ కారులు డప్పు కళాకారులు, ఏబిసిడి వర్గీకరణ సాధించుకోవటానికి 30 సంవత్సరాల నుండి పోరాడుతుండన్నారు అంతిమ పోరాటానికి మాదిగ బిడ్డలు డప్పు చేతపట్టి హైదరాబాద్ మహానగరానికి చేరుకొని వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతంచేసి మాదిగ బిడ్డల సత్తా చాటాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎడెల్లి పరశురాములు,పోస్ట్ వెంకన్న, భాషిపంగు శ్రీరాములు, బాసిపంగు కృష్ణ,భాసిపంగు సురేష్, ఎడెల్లి సైదులు, మట్టే కాటయ్య, భాషిపంగు అర్జున్,గోల్కొండ వెంకన్న, భాసిపంగు సునీల్,భాసిపంగు రవికాంత్, ఎడెల్లి రవి, సత్యం, గణేష్,వెంకటేష్,పరశురాములు,పచ్చబండి వెంకన్న, మల్సూరు,జగదీష్,శ్రీ కాంత్ ,తదితరులు పాల్గొన్నారు,

## పర్యావరణ సదస్సును జయప్రదం చేయండి



ప్రపంచ పర్యావరణ సంస్థ పిలుపు

హైదరాబాదులో ప్రపంచ పర్యావరణ సంస్థ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శుక్రవారం ఏడో తారీఖున ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో న వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి కోనేటి ఆధ్వర్యంలో హెచ్ ఎండ్ ఆర్ బ్లాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సహకారంతో యాదాద్రి భువనగిరి జిల్లాలోని పోచంపల్లి మండలం దేశ్ముఖి గ్రామంలో ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేసిన సదస్సులో అమెరికా నుంచి ప్రపంచ పర్యావరణ సంస్థ గ్లోబల్ చైర్మన్ డాక్టర్ హరి ఇప్పనపల్లి గారు ప్రపంచ పర్యావరణ సంస్థ సలహాదారులు రాజ్యసభ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య గారు మరియు ప్రపంచ పర్యావరణ సంస్థ సలహాదారులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సలహాదారులు చంద్రకుమార్ గారు మరియు రాచకొండ డిసిపి గారు తెలంగాణ యూత్ జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు టి జితేందర్ రావు గారు కోశాధికారి భారత ప్రభుత్వ ఆహార పంపిణీ సలహాదారులు సభ్యులు రెజ్వాన్ ఉపాధ్యక్షులు వినోద్ రెడ్డి ప్రశాంత్ యాదవ్ మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల హెడ్మాస్టర్ నాగభూషణం గారు హైదరాబాద్ జిల్లా ఆర్డీవో రామకృష్ణ గారు హెచ్ అండ్ ఆర్ బ్లాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రోగ్రామ్ ఇన్చార్జ్ హరీష్ మరియు వివిధ రంగాల పర్యావరణ ప్రేమికులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సదస్సును జయప్రదం చేయబోతున్నారు కావున పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం అంటే దైవాన్ని సంరక్షించుకోవడమే అన్న లక్ష్యంతో ఈ సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు.

## బాలురు లక్ష్యాలను చేరుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**



**సాక్ష్యం (మెదక్ ప్రతినిధి)** ప్రతీ విద్యార్థి బాగా చదువుకొని జీవితంలో ఉన్నతమైన స్థానం లో స్థిరపడాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు .మంగళవారం హవేలీ ఘన్పూర్ మండలం బూరుగుపల్లి గ్రామంలో వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాన్ని అదనపు కలెక్టర్ నగేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మమేకమై మెనూ పరిశీలించి వారితో కలిసి భోజనం చేశారు, ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున సబ్జెక్టుల వారీగా బోధన సామర్థ్యాలను మెరుగుపరచుకొని ఉత్తీర్ణత సాధించాలని ఇటు చదువులు చెప్పిన గురువులకు అటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులతో కలిసి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వసతి గృహంలో రాత్రి బస చేశారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల వసతి గృహ వార్డెన్, సంబంధిత ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా ప్రారంభమైన

# శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి:అదనపు కలెక్టర్**

**నేడు కళ్యాణ మహోత్సవంలో పాల్గొననున్న మంత్రి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల**

**నార్కట్ పల్లి ఫిబ్రవరి 04 (సాక్ష్యం);** చెరువుగట్టు జడల పార్వతి రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్ తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించినటువంటి గణపతి పూజా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనకి దేవస్థానం ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించేటటువంటి కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్లనీ జిల్లా యంత్రాంగం పూర్తి చేయడం జరిగిందని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని శాంతి భద్రతలు, వాహనాల పార్కింగ్, క్యూలైన్, భక్తుల సౌకర్యాలు తదితర ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి అన్ని శాఖల అధికారులతో సమీక్ష చేసి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. బ్రహ్మోత్సవాలలో పాల్గొనే భక్తులు పరిశుభ్రతను పాటిస్తూ అధికారులకు సహకరించాలని కోరారు. నేడు తెల్లవారుజామున 4 గం.లకి శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కళ్యాణ మహోత్సవంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం, ఉన్నతాధికారులు పాల్గొనడం జరుగుతుందని దేవస్థానం ఈవో నవీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, మాజీ సర్పంచ్ నేతగాని కృష్ణ, రేగట్టే నరసింహారెడ్డి, రేగట్టె రాజశేఖర్ రెడ్డి, వడ్డే భూపాల్,వారాల రమేష్, నరేందర్ రెడ్డి,సట్టు సత్తయ్య, దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నట్టల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



* జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం విజయవంతం చేయాలి
* జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

**సాక్ష్యం న్యూస్ ఫిబ్రవరి 4 మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి** పక్కా ప్రణాళికతో జిల్లాలో నట్టల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ,జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం విజయవంతం చేయాలన్నారు.జిల్లా కలెక్టర్, మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం జరిగింది,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నట్టల నివారణకు సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ, ప్రోగ్రాం ఆఫీసర్, మహిళా శిశు సంక్షేమ శాఖ, గ్రామపంచాయతీ,ఐకెపి, జిల్లాలోని అన్ని విద్యాసంస్థలలో ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక ప్రకారం ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు, అంగన్ వాడి,ఆశ, ఏఎన్ఎం, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, ప్రిన్సిపల్స్, మండల వైద్య అధికారులు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి నులిపురుగు మందులను పంపిణీ చేయాలని అన్నారు,
అందుకోసం ముందస్తుగా ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు సమాచారం అందించి వారు పాఠశాలలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.అందరికీ అవగాహన కల్పించడానికి అంగన్వాడి ఆశ కార్యకర్త ముఖ్యమైన పాత్ర వహించాలని అన్నారు.నులిపురుగులు ఎలా వ్యాప్తి చెందుతాయి, పిల్లల ఆరోగ్యం పై వాటి ప్రభావం, ప్రయోజనం ఎంత, నులిపురుగుల నిర్మూలన, సక్రమన యొక్క వ్యాప్తిని నియంత్రించుటకు, మాత్రలు వేసే విధానం, మోతాదు, ఏ వయసు వారికి వేయాలి, అనే పద్ధతులపై పిల్లలకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు,
మాత్రలు వేసుకున్న వారి వివరాలు, ఇంకా మాత్రలు వేసుకొని, వారి వివరాలు ఆ నమోదు చేసుకొని స్పెషల్ డ్రైవ్ ద్వారా వారికి మాత్రలు అందించాలన్నారు.ఏజెన్సీ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలు అన్ని కవర్ చేయాలని సూచించారు.అందుకోసం ముందస్తుగా సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించాలన్నారు, ప్రతి విభాగానికి ఒక నోడల్ అధికారిని నియమించి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్, శ్రీనివాసరావు, డాక్టర్ రాములు, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి నరసింహస్వామి, మెప్మా పిడి విజయ, ప్రోగ్రాం అధికారి శ్రీరాములు, సంబంధిత ప్రాథమిక వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**చిట్యాల ఫిబ్రవరి 04(సాక్ష్యం):** ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ అవార్డులలో భాగంగా ప్రజా ఉద్యమకారుడు మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా ఆయనను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ కార్యాలయంలో ఆయన ను కలిసి శాలువాతో సత్కరించి పూల బొకే అందించిన ఎమ్మార్పీఎస్ నాయకులు అనంతరం మాట్లాడుతూ మందకృష్ణకు పద్మశ్రీ అవార్డు రావడం మాదిగ జాతికి గొప్ప గౌరవాన్ని భారత ప్రభుత్వం ఇచ్చినట్లు అయిందని నిజమైనటువంటి అర్హత గల ఉద్యమకారుడిగా ప్రజా వ్యవహారాల నాయకుడిగా మూడు దశాబ్దాలు అలుపెరుగని ప్రజా పోరాటాలను రాష్ట్రంలో దేశంలో నిర్మించిన ఏకైక వ్యక్తి మందకృష్ణ అని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో ఎమ్ ఎస్ ఎఫ్ మాజీ జాతీయ అధ్య క్షులు రుద్రవరం లింగస్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షు డు జిల్లా వెంకటేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ నాయకులు కొమ్ము సంజీవ,ఎరోళ్ళ భూపాల్, బోయ ప్రవీణ్,బుష్పాక గణేష్, ఎర్పుల దామోదర్,మాచర్ల యాదగిరి,ఏర్పుల రాకేష్,చింత కింది అజయ్, చింత కింది శివాజీ,చింతకింది కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాపై వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులకు అవగాహన



**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

**సాక్ష్యం(మెదక్ ప్రతినిధి)** మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో అదనపు కలెక్టర్ నగేష్ , జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య తో కలిసిగ్రామపంచాయతీ వార్డు వారి ఓటర్ జాబితా, బ్యాలెట్ పేపర్స్, బ్యాలెట్ బాక్సులు పోలింగ్ నిర్వహణకు కావలసిన మెటీరియల్ సిద్ధం చేసుకోవడం,సంబంధిత విషయాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సంపూర్ణ అవగాహన చేయడం జరిగింది.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ జిల్లాలో 493 గ్రామపంచాయతీలలో 5,25,478 ఓటర్స్ ఉన్నారని, ఇందులో పురుష ఓటర్లు-2,52,797 ఓటర్లు ఉండగా, మహిళా ఓటర్లు-2,72,672 ఉన్నారని, అలాగే ట్రాన్స్ జెండర్స్-09 మంది ఉన్నారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించిన ఓటర్ జాబితాను అనుసరించి గ్రామపంచాయతీ ఓటర్ జాబితాను సిద్ధం చేయడం జరిగిందని ఇందులో అనుబంధం 1 అనుబంధం 2 కొత్తగా అనుసంధానం చేయడం జరిగిందని ఇట్టి విషయాలను రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేయడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో సి.పి.ఐ టీఎం కాలిక్, సిపిఎం నుండి నరసమ్మ, టిఆర్ఎస్ పార్టీ ఆంజనేయులు,బి ఎస్ పి సిద్ధి రాములు , బిజెపి నుంచి చల్ల నరేందర్, సి.పి ఐ నుండి విజయలక్ష్మి వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆట వస్తువుల అందజేత



**చిట్యాల ఫిబ్రవరి 04(సాక్ష్యం);** చిట్యాల పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిట్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేపాల మదన్మోహన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి సమక్షంలో విద్యార్థులకు ఆట వస్తువులను అందజేయడం జరిగింది అనంతరం మదన్మోహన్ మాట్లాడుతూ ఆట వస్తువులు విద్యార్థులు ఉపయోగించుకొని శారీరకంగా మానసికంగా అన్ని రకాల లో ముందుండాలని ఆకర్షించారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జనగాం రవీందర్, ప్రధాన కార్యదర్శి రేగులగడ్డ నరసింహ గౌడ్,కోశాధికారి కొల్లోజు శ్రీకాంత్,పిచ్చయ్య,అశోక్ రెడ్డి,నీలం రెడ్డి,పాటి మాధవరెడ్డి,పందిరి రమేష్,వేణుగోపాల్ రెడ్డి,పరమేష్ రాజు గౌడ్,మహేందర్ రెడ్డి,భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కల్పన లక్ష్యాలను మెరుగుపరుచుకోవాలీ

**జిల్లాకలెక్టర్ రాహుల్ రాజ్**



**సాక్ష్యం (మెదక్ ప్రతినిధి)** మంగళవారం మెదక్ మండలములో బాలానగర్ ఏరియా నందు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జీవాల పెంపకంలో బ్రీడింగ్ ఫారానికి సంబంధించి షెడ్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు .
ఈ సందర్భంగా కలెక్టర్ ఈ యూనిట్ పెట్టడం ద్వారా రైతుకు ఆర్థిక అభివృద్ధి చేకూరే లాభనష్టాలను, వ్యాపార లావాదేవీలను స్వయంగా బి వీణ మహిళా రైతును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.జీవాల పెంపకంలో బ్రీడింగ్ ఫారానికి మొదటి దశలో ఉన్న షెడ్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకుని యూనిట్ ప్రారంభించడానికి సిద్ధంగా ఉండాలన్నారు.ఒక కోటి రూపాయల వ్యయంతో ఈ యూనిట్ ప్రారంభించాల్సి ఉండగా. ఇందులో లబ్ధిదారిన వాటా 10 లక్షల కాగా, బ్యాంకు రుణం 40 లక్షలు ఉంటుందని చెప్పారు. యూనిట్ సబ్సిడీ 50 లక్షల లభిస్తుంది అన్నారు. 500 గొర్రెలు లేదా మేకలు 35 పొట్టేళ్లు లేదా మేక పోతులతో కూడిన బ్రీడింగ్ ఫారం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వారికి నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ స్కీమ్ ఎంటర్ప్రెన్యూర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కింద కేంద్ర ప్రభుత్వం రుణ సదుపాయం కల్పించిందన్నారు.ఔత్సాహకులు. వీరు జీవాల (గొర్రెలు, మేకలు) పెంపకంలో అనుభవం కలిగి ఉండాలన్నారు. త్వరిత గతిన యూనిట్ ప్రారంభించి ఆర్థిక అభివృద్ధి దిశగా ముందుకు పోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఎస్ వెంకటయ్య, డాక్టర్లు లక్ష్మణ్, వినోద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ మెడికల్ కళాశాలను ఆకస్మికంగా తనికి చేసిన కలెక్టర్

* రాహుల్ రాజ్

**సాక్ష్యం (మెదక్ ప్రతినిధి)** మెదక్ , పిల్లి కోటాల్ లోని ప్రభుత్వ మెడికల్ కళాశాలను కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్య విద్యార్థుల తో వారి విద్య భోదన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెడికల్ కళాశాల క్యాంటీన్ నిర్వహణ, ల్యాబ్ నిర్వహణ, హాస్టల్ వసతుల గురించి ప్రిన్సిపాల్ Dr. రవీంద్ర కుమార్ కలెక్టర్ కు వివరించారు. విద్యార్థులకు ఏవిదమైన ఇబ్బందులు లేకుండా అన్నీ ఆదునిక సౌకర్యాలతో విద్య భోదన చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైస్ ప్రిన్సిపాల్ Dr. జయ , సూపరిండెంట్ శివదయాళ్ విద్యార్థిని, విద్యార్థులు బోధన సిబ్బంది పాల్గొన్నారు.



# ఆమె లక్ష్యం, గమ్యం...

# ఏడు ఖండాల్లో ఏడు శిఖరాలు



**సామాన్య కుటుంబంలో పుట్టిన ఆమె అసాధారణమైన మార్గాన్ని ఎంచుకున్నారు. ఏడు ఖండాల్లోని ఏడు పర్వతాల ఆరోహణ లక్ష్యంగా సాగుతున్న ఆమె ప్రయాణం... ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం నాడు అయిదో శిఖరాగ్రాన్ని చేరుకుంది. అర్జెంటీనాలోని అకాంగోవా పర్వతంపై భారత జాతీయ పతాకాన్ని ఎగురవేసి... 'భారత్‌మాతాకీ జైసామాన్య కుటుంబంలో పుట్టిన ఆమె అసాధారణమైన మార్గాన్ని ఎంచుకున్నారు. ఏడు ఖండాల్లోని ఏడు పర్వతాల ఆరోహణ లక్ష్యంగా సాగుతున్న ఆమె ప్రయాణం... ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం నాడు అయిదో శిఖరాగ్రాన్ని చేరుకుంది. అర్జెంటీనాలోని అకాంగోవా పర్వతంపై భారత జాతీయ పతాకాన్ని ఎగురవేసి... 'భారత్‌మాతాకీ జై**

ఆమె లక్ష్యం, గమ్యం... ఏడు ఖండాల్లో ఏడు శిఖరాలు: సామాన్య కుటుంబంలో పుట్టిన ఆమె అసాధారణమైన మార్గాన్ని ఎంచుకున్నారు. ఏడు ఖండాల్లోని ఏడు పర్వతాల ఆరోహణ లక్ష్యంగా సాగుతున్న ఆమె ప్రయాణం... ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం నాడు అయిదో శిఖరాగ్రాన్ని చేరుకుంది. అర్జెంటీనాలోని అకాంగోవా పర్వతంపై భారత జాతీయ పతాకాన్ని ఎగురవేసి... 'భారత్‌మాతాకీ జై' అంటూ ఆమె చేసిన నినాదం కొండ కోనల్లో ప్రతిధ్వనించింది. రెట్టించిన ఉత్సాహంతో మరో రెండు పర్వతాల అధిరోహణకు సిద్ధమవుతున్న తెలుగు యువతి పడమటి అన్విత సాహసోపేతమైన కథ ఇది...

''పర్వతారోహణకు ధైర్య సాహసాలతోపాటు వాతావరణ పరిస్థితులను తట్టుకొనే దారుఢ్యం, ఓర్పు, సమయస్ఫూర్తి ఉండాలి. దాని కోసం నిరంతరమైన సాధన అవసరం అవుతుంది. దక్షిణ అమెరికాలోని అర్జెంటీనాలో ఉన్న అకాంగోవా పర్వతారోహణ కూడా ఎన్నో సవాళ్ళు విసిరింది. ఈ నెల (2025 జనవరి) 10వ తేదీన మన దేశంలో బయలుదేరి... 12వ తేదీన అర్జెంటీనా చేరుకున్నాను. సముద్ర మట్టానికి 6,961 మీటర్ల ఎత్తులో ఉన్న అంకాగోవా పర్వతాన్ని ఎక్కడానికి అవసరమైన డాక్యుమెంటేషన్ పూర్తి చేశాను. మా బృందంలో మొత్తం తొమ్మిదిమంది ఉన్నాం. అయిదుగురు మహిళలం, నలుగురు పురుషులు. మేము 13వ తేదీన బేస్‌క్యాంప్ నుంచి పర్వతారోహణ ప్రారంభించాం. మైనస్ 25 నుంచి మైనస్ 30 డిగ్రీల అతి శీతలమైన వాతావరణంలో, తీవ్రమైన చలిగాలుల మధ్య మా యాత్ర సాగింది. బేస్‌క్యాంపనకు, గమ్యానికి మధ్య 70 శాతం భాగం మంచుతో కప్పేసి ఉంది. మిగిలిన భాగమంతా జారుడుగా ఉన్న రాళ్ళ మార్గం. దాదాపు 6 వేల మీటర్ల ఎత్తుకు చేరుకొనేసరికి... పరిస్థితులను భరించలేక ఆరుగురు వెనుతిరిగారు. ఇద్దరు పురుషులు, నేను మాత్రమే గమ్యాన్ని చేరుకోగలిగాం. 13 రోజులపాటు సాగిన మా ఆరోహణ.... మన గణతంత్ర దినమైన జనవరి 26వ తేదీ ఉదయంఅకాంగోవా శిఖరాగ్రం దగ్గర ముగిసింది. అక్కడ మన త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశాను. 'భారత్ మాతాకీ జై' అని నినదిస్తూ మన దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపాను. ఆ క్షణంలో... నాలో ఏదో మహత్తరమైన భావోద్వేగం.

భువనగిరి ఖిల్లా మీద...

మాది తెలంగాణలోని యాదాద్రి-భువనగిరి జిల్లా భువనగిరి. నాన్న పడమటి మధుసూదన్‌రెడ్డి వ్యవసాయం చేస్తారు. అమ్మ చంద్రకళ అంగన్వాడీ టీచర్. నాలుగేళ్ళ క్రితం ఎంబీయే పూర్తి చేశాను. పర్వతారోహణ పట్ల నా ఆసక్తిని గమనించిన ట్రాన్సెండ్ అడ్వంచర్ ప్రైవేట్ లిమిటెడ్ ఎం.డి. ఎవరెస్టర్ శేఖర్‌బాబు ఆ దిశగా ప్రోత్సహించారు. ఆయన పర్యవేక్షణలో భువనగిరి ఖిల్లా మీద నా ప్రాథమిక శిక్షణ సాగింది. అప్పుడే ఏడు ఖండాల్లోని ఏడు ఎత్తైన పర్వతాలను అధిరోహించాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. దేశ, విదేశాల్లోని అనేక పర్వతాల ఆరోహణతో నా సామర్థ్యానికి మెరుగులు దిద్దుకున్నాను. ఆఫ్రికా ఖండంలో... సముద్రమట్టానికి 5,896 మీటర్ల ఎత్తులో ఉన్న ఖిలిమంజారోను 2020 జనవరిలో అధిరోహించడంతో నా సప్త ఖండాల పర్వతారోహణ మొదలయింది. 2021 డిసెంబరు 7న 5,642 మీటర్ల ఎత్తైన ఎల్‌బ్రస్ (యూరప్), 2022 మే 16న ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన 8,848.86 మీటర్ల ఎవరెస్ట్ శిఖరం (ఆసియా ఖండం), 2022 డిసెంబరు 17న సముద్రమట్టానికి 4,892 మీటర్ల ఎత్తులో ఉన్న విన్సన్ (అంటార్కిటికా) పర్వతాలను అధిరోహించాను. అయిదవదిగా... దక్షిణ అమెరికా ఖండంలోని అకాంగోవా కూడా పూర్తయింది. దీనికి హైదరాబాద్‌కు చెందిన అన్విత కన్‌స్ట్రక్షన్స్ ఆర్థిక సాయం చేసింది. ట్రాన్సెండ్ అడ్వెంచర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రమోటర్‌గా వ్యవహరించింది. ప్రస్తుతం అన్విత ట్రాన్సెండ్ అకాడమీ సీనియర్ ఇన్‌స్ట్రక్టర్‌గా పని చేస్తున్నాను. ఇంకా... ఉత్తర అమెరికా ఖండంలోని అలస్కాలో... సముద్ర మట్టానికి 6,990 మీటర్ల ఎత్తులో ఉన్న డెనాలీ పర్వతాన్ని, ఆస్ట్రేలియాలో సముద్రమట్టానికి 2,228 మీటర్ల ఎత్తైన ఖోజిస్కో పర్వతాన్ని అధిరోహించాలి. త్వరలోనే వాటిని కూడా ఎక్కి... నా లక్ష్యాన్ని నెరవేర్చుకుంటాను.''



# బాల్యంలోకి తొంగిచూద్దామా!

కార్పొరేట్ ప్రపంచంలో 'పని ఒత్తిడి' కామన్ అయిపోయింది. ఉద్యోగుల మానసిక, శారీరక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. ఈ క్రమంలో.. 'కిడల్టింగ్' వారికి భరోసా ఇస్తున్నది. పాశ్చాత్య దేశాల్లో ఎప్పటినుంచో ఉన్న ఈ ట్రెండ్.. మన దగ్గర ఇప్పుడిప్పుడే ప్రాచుర్యం పొందుతున్నది. పెద్దవాళ్లను బాల్యంలోకి తీసుకెళ్లే ఈ నయా ట్రెండ్ సంగతులివి..పార్క్‌లో వాకింగ్ చేస్తున్నప్పుడు.. పిల్లల ప్లేగ్రౌండ్‌లో ఒకరిద్దరు పెద్దవాళ్లు కనిపిస్తుంటారు. ఊయల ఊగుతూ..స్లైడింగ్‌పై నుంచి జారుతూ.. పిల్లల్లో చిన్నపిల్లల్లా కలిసిపోయి.. ఆడుకుంటూ ఉంటారు. ఆ క్షణం.. తమకున్న అన్ని టెన్షన్లనూ పక్కన పెట్టేస్తారు. మనస్తత్వ నిపుణులు చెబుతున్న 'కిడల్టింగ్ ట్రెండ్' అదే! పిల్లలతో కలిసి సైకిల్ తొక్కడం, బొమ్మలు గీయడం, క్యారమ్స్ ఆడటం, లెగోస్‌తో బొమ్మలు చేయడం.. ఇలాంటి చిన్ననాటి ఆటలు, పెద్దవాళ్ల గతాన్ని తవ్వితీస్తాయి. తాము స్వేచ్ఛగా, ఆనందంగా గడిపిన సమయంలోకి తీసుకెళ్తాయి. బాల్య జ్ఞాపకాల్ని తట్టిలేపుతాయి.ముఖ్యంగా నెలవారీ టార్గెట్‌లు, ఆడిట్ లాంటి ఒత్తిడిని పెంచే పనులు ఉన్నప్పుడు.. 'కిడల్టింగ్' ఉపశమనం ఇస్తుందని మానసిక నిపుణులు అంటున్నారు. వాకింగ్ తర్వాత కాసేపు పార్కులోనే ఆడుకోవడం, బోర్డ్ గేమ్‌లలో మునిగిపోవడం వంటి ఏ రకమైన చర్య అయినా.. మిమ్మల్ని ఉత్సాహపరుస్తుంది. అంతేకాకుండా.. చిన్నపిల్లల్లా ఆనందించడం వల్ల వారిలో 'నోస్టాల్జియా' భావాలు పెరుగుతాయి. ఇవి గతానికి-వర్తమానానికి మధ్య బలమైన సంబంధాన్ని ఏర్పరుస్తాయి. బాధలో ఉన్నవారికి ఓదార్పునిస్తాయి. భరోసానిస్తాయి. మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. కిడల్టింగ్.. శరీరంలో డోపమైన్ ఉత్పత్తిని పెంచుతుందట. ఇది.. మనిషిలో ఒత్తిడి, విచారం, కోపం, ఆందోళనను తగ్గిస్తుందట.



**సంస్థల ప్రోత్సాహం కూడా..**

కొన్ని కార్పొరేట్ సంస్థలు కూడా పెద్దవాళ్లను కిడల్టింగ్ దిశగా ప్రోత్సహిస్తున్నాయి. అమెరికాలో టాయ్ అసోసియేషన్ ఓ సర్వే నిర్వహించింది. అక్కడ పిల్లల బొమ్మలు, ఆట వస్తువులను కొనుగోలు చేసిన 2,000 మంది తల్లిదండ్రుల నుంచి వివరాలు సేకరించింది. వారిలో 58 శాతం మంది.. పిల్లల కోసం కాకుండా, తమ కోసమే బొమ్మలు, ఆట వస్తువులు కొనుగోలు చేశారని నివేదించింది. యునైటెడ్ కింగ్‌డమ్‌లోని ప్రధాన నగరాల్లో పెద్దలు ఆడుకునేలా 'బల్లీ బాలర్సన్' కేంద్రాలను ఏర్పాటుచేశారు. వీటిని ప్రతినెలా వేలాదిమంది సందర్శిస్తున్నారు కూడా! మరెందుకు ఆలస్యం.. ఆఫీస్, ఆర్థిక, కుటుంబ సమస్యలన్నీ మరిచిపోండి. రోజులో కొంత సమయమైనా చిన్నపిల్లల్లా గడపండి. మళ్లీ బాల్యంలోకి వెళ్లండి.. ఒత్తిడిని జయించండి.


# చెప్పుల్లో సేఫ్టీ ఫీచర్!



ఎన్ని చట్టాలు వచ్చినా, ఎన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నా.. ఇప్పటికీ 'మహిళల భద్రత' గాలిలో దీపమే! దేశంలో రోజురోజుకూ మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతుండటం.. ఆందోళన కలిగించే అంశమే! ఈ క్రమంలో ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఇద్దరు పాఠశాల విద్యార్థులు.. మహిళల భద్రతకు భరోసా ఇచ్చే లక్ష్యంతో ఒక ప్రత్యేకమైన ఆవిష్కరణ చేశారు. ఇంటిగ్రేటెడ్ ఎస్ఓఎస్ (సేవ్ అవర్ సోల్) సేఫ్టీ ఫీచర్‌తో.. సరికొత్త చెప్పులకు రూపకల్పన చేశారు.ఇవి ఆపదలో ఉన్న ఆడవాళ్లకు అండగా నిలుస్తాయని ఆవిష్కర్తలు అమృత్ తివారీ, కోమల్ జైస్వాల్ అంటున్నారు. ప్రత్యేకంగా రూపొందించిన ఈ చెప్పుల్లో.. కాలికింద ఎస్ఓఎస్ బటన్‌ను ఏర్పాటుచేశారు. ఈ బటన్‌ను ప్రత్యేక యాప్‌ద్వారా ఫోన్‌కు కనెక్ట్ చేస్తారు.మహిళలు తమకు ఏదైనా ఆపద పొంచి ఉన్నట్టు భావిస్తే.. వెంటనే ఈ బటన్‌ను ప్రెస్ చేస్తే చాలు. యాప్‌లో అప్పటికే సేవ్ చేసి ఉన్న కుటుంబసభ్యులు, స్నేహితుల నెంబర్లకు హెచ్చరిక మెసేజ్‌లు వెళ్తాయి. సందేశం అందుకున్నవాళ్లు వెంటనే అప్రమత్తం అవుతారు. అంతేకాదు.. వారు ఉన్న లొకేషన్‌తోపాటు ఆడియోను రికార్డ్ చేసి మరీ పంపిస్తుంది. అలా.. ఆపదలో ఉన్నవారు ఎక్కడ ఉన్నారో? వారి చుట్టూ ఏం జరుగుతుందో తెలుసుకునే అవకాశం ఉంటుంది.ఇందులో మరో సేఫ్టీ ఫీచర్.. ఈ చెప్పులు 'స్టన్ గన్' మాదిరిగానూ పనిచేస్తాయి. దాడిచేసే వ్యక్తిని అడ్డుకోవడానికి చిన్న విద్యుత్ షాక్‌ను ఇస్తాయన్నమాట. భవిష్యత్తులో.. ఈ చెప్పుల్లో కెమెరాను ఇన్‌స్టాల్ చేయాలని భావిస్తున్నట్లు ఆవిష్కర్తలు చెబుతున్నారు. తద్వారా బాధితుల చుట్టుపక్కల ఏం జరుగుతున్నదో చూడొచ్చు.

# బడ్జెట్ లైఫ్

**'కాదేదీ కవితకు అనర్హం' కవి మాట. 'లేదేదీ పన్నుకు అనర్హం' విత్తమంత్రి పాట. బడ్జెట్ ఘడియలు సమీపిస్తున్న కొద్దీ.. దలాల్ స్ట్రీట్‌లో బుల్, బేర్‌లు రేసుకు సిద్ధమవుతుంటాయి. కనీవినీ ఎరుగని బడ్జెట్ అని సమర్థించుకోవడానికి అధికార పక్ష సభ్యులు లెక్చర్లు ప్రిపేర్ అవుతుంటారు. పసలేని నస అని కొట్టిపారేయడానికి విపక్షాలూ కత్తులు నూరుతుంటాయి. ఇక సగటు ఉద్యోగి దగ్గరికి వచ్చేసరికి పుచ్చుపట్టిన తన ఆదాయానికి ఈసారైనా పన్ను పోటు తగ్గుతుందేమో అని ఆశగా ఎదురుచూస్తుంటాడు. ఇంటిని నడిపే ఇల్లాలైనా, ఉద్యోగం చేస్తున్న అతివైనా.. బడ్జెట్ సమీపిస్తున్నప్పుడు ఏదో ఆశిస్తుంది. ఎందుకంటే.. బడ్జెట్ ప్రభావాన్ని పరోక్షంగా అందరికన్నా ఎక్కువగా ఫేస్ చేసేది వీళ్లే. కొద్ది గంటల్లో నయా బడ్జెట్ ప్రవేశిస్తున్న వేళ ఆమె మనసులో ఏముందో తెలుసుకుందాం..**



బడ్జెట్ మరుసటి రోజు నుంచీ.. ఆమెకు సవాళ్లు ఎదురవుతాయి. ప్రతి ఉదయం ఆప్యాయంగా పలకరించే పాలవాడు.. ఎందుకో ఆ పూట పాలివాడిగా కనిపిస్తాడు. ఆ ఇల్లాలి అనుమానాలను నిజం చేస్తూ.. 'ఇవాళ్టి నుంచి లీటరుకు రెండు రూపాయలు ఎక్కువగా ఇవ్వాలమ్మా!' అని అడిగేస్తాడు. అన్నీ తెలిసినా 'ఏ.. ఎందుకు?' అని ప్రశ్నిస్తే.. 'బడ్జెట్' అంటాడంతే! లీటరుకు రెండు రూపాయలు.. రోజుకు లీటరున్నర.. నెలకు 90 రూపాయలు కృష్ణార్పణం అనుకుంటుంది. పాలవాడితో పేచీ పెట్టుకోవడం పెద్ద విషయం కాదామెకు. డిస్కషన్స్‌లో పడితే ఆఫీసుకు ఆలస్యం అవుతుంది. అందుకే, 'సర్లే చూద్దాం' అనేస్తుంది. ఎంతైనా మధ్యతరగతి గృహిణి, అందులోనూ ప్రైవేట్ ఉద్యోగిని ఇంతకన్నా ఏం చెప్పగలుగుతుంది?

పాలు గిన్నెలో పుచ్చుకొని వంటింట్లో ప్రవేశించడంతోనే.. నిండుకుంటున్న పప్పు దినుసులు, డబ్బాలో ఆఖరికొచ్చిన చాయపత్తా వెటకారంగా చూస్తాయి. తిరగమోత వేళ కాకముందే.. పోపులపెట్టెలో దాచుకున్న చిల్లర అల్లరి మొదలవుతుంది. దేశ ఆర్థిక వ్యవస్థను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లడమే తమ లక్ష్యం అన్న విత్తమంత్రి మాటలకు కోరస్‌లా వినిపిస్తాయా నవ్వులు! ఎం.కామ్ చదివిన ఆ ఇల్లాలికి.. ఒక దేశం ఆర్థికంగా బలపడటానికి పాలకులు ఎంచుకునే వ్యూహం పన్ను అని తెలియనిది కాదు. కానీ, ఆ క్షణం మర్చిపోయినట్టు నటిస్తుంది. గుర్తుంటే గుండె బరువెక్కడం తప్ప ఏం చేయలేని పరిస్థితి.

పొయ్యి మీద టీ పొంగే సమయానికి వరండాలో ఆయనగారి పొగలు రింగులు చుడుతుంటాయి. సిగరెట్ల మీద ఏటా పన్నులు పెంచుతున్నా తాగేవాడు మానడే అని ఆమె ఫీలింగ్. ధరలు పెరిగాయని ధూమపానం మానేస్తారని అనుకోవడం హాస్యాస్పదం. బొక్కసం ఆదాయం పెంచుకునేందుకు సిగరెట్ల మీద ట్యాక్సు పెంచడం రివాజు. ధూమపానం అతనికే కాదు.. ఆ ఇంటి నెలసరి బడ్జెట్‌కు కూడా హానికరమే అని నిట్టూర్పు విడుస్తుంది! ఇక మద్యపాన ప్రియుల సంగతి సరేసరి! ఏటేటా పెరుగుతున్న పన్ను కడుతూ తామే సంక్షేమ సారథులని కాలరెగరేస్తున్న వారిని ఏమనగలం? ప్రజలను బలహీనతల నుంచి బయటపడేయకుండా.. పన్నులు పెంచి ఇదే కట్టడి మంత్రమని తరతరాలుగా విత్తమంత్రులు ప్రవచిస్తుండటం ఆ ఇల్లాలికే కాదు.. ఏ ఇంతికైనా కష్టమే అనిపిస్తుంది.

చదువుకున్నా, అక్షరం రాకున్నా.. పొదుపు సూత్రాలు అతివకు ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మదుపులోనూ ఆమె సిద్ధహస్తురాలు. చిన్న మొత్తాలు పోగేసి.. భవితను బంగారం చేయడంలో మహిళది అందవేసిన చేయి. ఆ ఆశతోనే కొద్దికొద్దిగా కూడబెట్టి బంగారం కొనాలని ఆశపడని తల్లి ఉండదు. కానీ, ప్రతినెలా పద్దుల పుస్తకం చూసుకుంటే.. లోటు బడ్జెట్ వెక్కిరిస్తూ కనిపిస్తుంది. నిత్యావసర సరుకుల మీద 5-18 శాతం ఉండే జీఎస్టీ.. బంగారం మీద మూడు శాతంగా ఎందుకుందో సామాన్యులకైతే అర్థం కాదు. పైగా రోజురోజుకూ ధర పెరుగుతున్న బంగారంపై మోజు చంపుకొని ఇమిటేషన్ ఆభరణాలు కొందామంటే వాటిపై జీఎస్టీ 12 శాతం. ఈ నేపథ్యంలో ఆభరణాల విషయంలో ఆమెకు పెద్ద సంతృప్తి మిగలదు.

గుండె ధైర్యం చేసుకుని బతుకుతున్న ట్యాక్స్ పేయర్స్ గుండెల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఆదాయ పన్ను పరిమితుల్లో మార్పులు, పన్నుల తగ్గింపులు కోరుకుంటున్నారు. ఈసారి బడ్జెట్‌లో ఆ ఆశలేమన్నా తీరతాయేమోనని ఇల్లాలు ఆశపడుతూనే ఉంటుంది. హెల్త్ ఇన్సూరెన్స్‌తో ఖర్చులు తగ్గించుకోవాలని చూస్తుంటే ఆ ఇన్సూరెన్స్ మీదా ట్యాక్స్ ఉంది. అదన్నా తగ్గిస్తే మేలని సాధారణ గృహిణే కాదు ఉద్యోగాలు చేసే ఆడవాళ్లూ ఆశపడుతున్నారు. నిత్యావసర సరుకులపై విధించిన పన్నులు సడలించాలని ఆశగా ఎదురు చూస్తున్నారు.

భార్యాభర్తలు ఉద్యోగాలు చేస్తున్న ఇళ్లల్లో ఆర్థిక వ్యవహారాలు కాస్త అనుకూలంగానే ఉంటాయి. ఈ పన్నుల విధానంపై వారికి అంత కోపతాపాలు ఉండవని అనుకుంటే పొరపాటే. చింతల్లేని చిన్న కుటుంబం ఓ చిన్న కారు కొనుక్కుందామని వెళ్తే అక్కడ లగ్జరీ కారుకు, చిన్న కారుకు ఒకే ట్యాక్స్! సంపన్నులపై ఎందుకంత ప్రీతో అర్థం కాదు. ఉద్యోగులపై మరో పిడుగు పన్నుపోటు. ఉద్యోగి ఆశించిన స్థాయిలో పన్ను పరిమితి పెరిగిన దాఖలాలు బడ్జెట్ చరిత్రలో లేదు. ఏటా పెంచే పరిమితి బెత్తెడైతే.. పెరిగే ద్రవ్యోల్బణం బారెడు. ఇన్నిట్లో ఏం మిగులుతుంది? ఇన్ని సంగతులు ఆలోచిస్తున్న ఆమెకు మర్నాడు దిన పత్రికల్లో విత్తమంత్రి కట్టుకున్న చీర రంగు, రకం వివరాలు ప్రత్యేకంగా ఇవ్వడం అదనపు క్షోభకు గురిచేస్తాయి అనడంలో సందేహం లేదు.

## చిన్న, మధ్య తరహా పత్రికలను ప్రభుత్వం గుర్తించాలి

-కమీషనర్ కు టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి

-డీఎంఏసీ మెంబర్ తొలగింపు ఉత్తర్వులను రద్దు చేయాలి

-సానుకూలంగా స్పందించిన కమీషనర్

హైదరాబాద్, సాక్ష్యం, ఫిబ్రవరి 04: రాష్ట్రంలో ఏళ్ల తరబడి నిరంతరంగా నడుస్తున్న చిన్న, మధ్య తరహా పత్రికలను ప్రభుత్వం ఎంప్యానల్మెంట్ జాబితాలో చేర్చి గుర్తించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు కోరారు. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు నాగరాజు, కుంచెం శ్రీనివాస్ తదితరులు మంగళవారం సచివాలయంలో రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ ప్రత్యేక





కమీషనర్ ఎస్.హరీష్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ప్రభుత్వాలు చిన్న, మధ్య తరహా పత్రికలకు ఎటువంటి ప్రోత్సాహం ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నాయని, ప్రభుత్వం నుంచి అడ్వర్టయిజ్మెంట్స్, సబ్సిడీలు లేక ఏళ్లతరబడి నడుస్తున్న అనేక పత్రికలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. జర్నలిజం వృత్తిని నమ్ముకున్న అనేక మంది సీనియర్ పాత్రికేయులు చిన్న, మధ్య తరహా పత్రికలు నడుపుతున్నారని, అలాంటి వారికి ప్రభుత్వం గుర్తింపు లేక ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. సీనియారిటీ, రెగ్యులారిటీ ఉన్న పత్రికలను ఎంప్యానల్మెంట్ జాబితాలో చేర్చకుండా కొన్నేళ్లుగా పెండింగ్ లో పెట్టి ఈ మధ్య కాలంలో వచ్చిన పత్రికలను ఎంప్యానల్ లో పెట్టి ప్రోత్సాహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇలా చేయడం ప్రభుత్వానికి తగదని వారన్నారు. అర్హత ఉన్న అన్ని పత్రికలను ప్రభుత్వం గుర్తించాలని వారు కమీషనర్ ను కోరారు. దీనిపై కమీషనర్ స్పందిస్తూ, అర్హత ఉన్న చిన్న,మధ్య తరహా పత్రికలను త్వరలో ఎంప్యానల్మెంట్ లో చేరుస్తామని చెప్పారు. రెండు మూడు రోజుల్లో రెగ్యులారిటీ ఉన్న దినపత్రికల జాబితాను పరిశీలించి వాటిని ఎంపానల్ లో చేర్చిన తర్వాత రేట్ కార్డు జారీ చేస్తామని తెలిపారు.

### యూసుఫ్ తొలగించడం సరైంది కాదు

రాజన్న-సిరిసిల్ల జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ(డీఎంఏసీ) నుంచి తమ సంఘం సభ్యుడైన యూసుఫ్ ను తొలగిస్తూ జారీ చేసిన ఉత్తర్వును రద్దు చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు ఐ అండ్ పీఆర్ కమీషనర్ ను కోరారు. ఈ మేరకు వారు మంగళవారం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ తదితరులు కమీషనర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. యూసుఫ్ పై స్థానికులు కొందరు తప్పుడు కేసులు బనాయించారని, నిరాధారమైన ఆరోపణలతో కేసు నమోదు చేసి అతనిని డీఎంఏసీ నుంచి తొలగింపజేశారని వారు ఆరోపించారు. అకారణంగా తొలగించిన యూసుఫ్ ను తిరిగి డీఎంఏసీ లోకి తీసుకోవాలని వారు కోరారు. యూసుఫ్ ను తొలగించిన విషయంపై కమీషనర్ హరీష్ సానుకూలంగా స్పందిస్తూ, ఈ సంఘటనను సరిచేయడానికి చర్యలు తీసుకుంటానని అన్నారు.

### దివాన్ చెరువు రిజర్వ్ ఫారెస్ట్‌లో భారీ అగ్నిప్రమాదం

రాజమండ్రి,ఫిబ్రవరి4(సాక్ష్యం): రాజమండ్రి సమీపంలోని దివాన్ చెరువు రిజర్వ్ ఫారెస్ట్ లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. రాజమండ్రి నుంచి రాజానగరం వెళ్లే జాతీయ రహదారి పక్కన మంటలు భారీగా వ్యాపించడంతో.. ఆ ప్రాంతంలో పెద్ద ఎత్తున పొగ వ్యాపించింది. ఇక, చుట్టూరా ఉండే గ్రామ సమీపంలో మంటలు వ్యాప్తి చెందడంతో.. గ్రామస్తులతో పాటు రైతులు తీవ్ర భయాందోళ వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై అగ్నిమాపక సిబ్బందితో పాటు అటవీ శాఖ అధికారులకు స్థానికులు సమాచారం అందించారు.. రంగంలోకి దిగిన ..ఫైర్ డిపార్ట్‌మెంట్ మంటలను అదుపులోకి తీసుకొచ్చింది. అయితే, రిజర్వ్ ఫారెస్ట్ లో అగ్ని ప్రమాదం జరిగినట్లు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కి తెలియడంతో.. హుటాహుటిన ఆ ప్రాంతానికి వెళ్లి చెట్లు దగ్ధమైన ప్రదేశాన్ని పరిశీలించారు. ఇక, అగ్ని ప్రమాదానికి గల కారణాలను ఫారెస్ట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు మంత్రి. ఇది మానవ తప్పిదంగా జరిగిన ప్రమాదంగా భావిస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్న అటవీ శాఖలో ఇటువంటి ప్రమాదాలు మరోసారి పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని తెల్పి చెప్పారు. రాజమండ్రి నగరానికి ఆనుకుని ఉన్న అటవీ భూముల్లో అగ్ని ప్రమాదం జరగడంపై అధికారులు వెంటనే స్పందించారు..

## లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు: డిఎంఅండ్హెచ్ఓ చంద్రశేఖర్ రావు

కామారెడ్డి, సాక్ష్యం, ఫిబ్రవరి 4 : లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డి జిల్లాలో పకడ్బందీగా నిర్వహించుటకుగాను చేపట్టు చర్యల గురించి ఈ సమావేశములో చర్చించారు. పట్ల క్షేత్ర స్థాయి అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. లింగ నిర్ధారణ చేస్తున్న చంద్రశేఖర్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి , న్యాయ నిపుణులు ఎం సంతోష్ కుమార్ , న్యాయవాది ,





ఎం అండ్ హెచ్ ఒ చంద్రశేఖర్ రావు అన్నారు. మంగళవారం గర్భస్త పిండ లింగ నిర్ధారణ పరీక్ష చట్టం జిల్లా సలహా కమిటీ సమావేశం జరిగింది. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ చట్టం జిల్లాలోని అన్నీ స్కానింగ్ కేంద్రాలను ప్రోగ్రాం అధికారి ఆకస్మిక తనిఖీలు చేస్తూ నివేదికలు అందించాలని కమిటీ సభ్యులు సూచించారు. మండల స్థాయిలో వైద్యాధికారులు , పర్య వేక్షక సిబ్బంది ఆశాలు , ఆరోగ్య కార్యకర్తలు లింగ వివక్ష స్కానింగ్ కేంద్రాలను గుర్తించి చట్ట పరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి స్కానింగ్ కేంద్రం జిల్లా అథారిటీ లో రిజిష్ట్రేషన్ చేసుకునే విధంగా కఠిన నిబంధనలు అమలు చేయాలని సలహా కమిటీ లో తీర్మానాలు చేసారు. ఈ సమావేశంలో డాక్టర్ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఎస్ భీమ్ కుమార్ , ప్రోగ్రాం అధికారి డా.అనురాధ , సఖి కోఆర్డినేటర్ భారతి , ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శిరీష , డాక్టర్ రేఖ , మాస్ మీడియా అధికారి వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ పూర్తి చెయ్యని వారిపై చర్యలు

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి, సాక్ష్యం, ఫిబ్రవరి 4 : ప్రభుత్వ ఆదేశాల మేరకు సకాలంలో సి ఎం ఆర్ ఇవ్వని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆశిష్ విలువ రూ.1,013 కోట్ల చెల్లింపు లు పూర్తయ్యాయి. సన్న రకాలకు సంబంధించి రూ.50.33 కోట్లను బోనస్ గా రైతులకు ఇవ్వాల్సి ఉండగా పూర్తిగా రైతు ఖాతాలలో జమ చేసినట్లు



శాంగ్వాన్ అన్నారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఖరీఫ్ 2024-25 ధాన్యం సేకరణ, రైతుల చెల్లింపులు సిఎంఆర్ సేకరణ, వచ్చే రబీ 2024-25 వరి ధాన్యం సేకరణ ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2024-25 ఖరీఫ్ సీజన్ కు సమబంధించిన ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయి. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన అన్నీ కొనుగోలు కేంద్రాలను మూసివేశారు. 424 కేంద్రాల ద్వారా 4.31 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణతో జిల్లా రాష్ట్రంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఆయా కేంద్రాల ద్వారా 87 వేల మంది రైతుల నుండి 4.31 మెట్రిక్ టన్నుల వడ్లను కొనుగోలు చేశారు. దీంట్లో 1,00,663 మెట్రిక్ టన్నులు సన్న రకం ఉండగా 3,30,885 మెట్రిక్ టన్నుల దొడ్డు రకం వడ్లున్నాయి. వాటి తెలిపారు. సిఎంఆర్ సేకరణలో ఖరీఫ్ 2023-24 సీజన్ కు సంబంధించి 2.99 వేల 532 టన్నుల బియ్యాన్ని సేకరించి 100% పూర్తి చేసినారు. అదే విధంగా రబీ 2023-24 సీజన్ లో 1,05,125 టన్నులు డెలివరీ చేసి 49% పూర్తి చేసినారు. మిగిలిన 1,11,404 టన్నులు సిఎంఆర్ ను కూడా గడువు లోగా 100% పూర్తి చేయుటకు ప్రణాళిక రూపొందించి ప్రతి రోజు మిల్లులను తనిఖీ చేస్తూ ఎప్పటికప్పుడు సిఎంఆర్ పూర్తి చేయాలని అన్నారు. గడువు లోగా సిఎంఆర్ ను పూర్తి చేయని, ఉదాసీనత ప్రదర్శించే మిల్లు ల పై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అదే విధంగా వచ్చే రబీ 2024-25 వరి ధాన్యం సేకరణ కొరకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. అన్నారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ వి.విక్టర్ , పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ జి.రాజేందర్, డి.సి.ఎస్.ఓ మల్లికార్జున బాబు, డి.సి.ఓ రామ్మోహన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చైల్డ్ ప్రొటెక్షన్ ప్రతి పాఠశాలలో తప్పనిసరి...

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్..

కామారెడ్డి, సాక్ష్యం, ఫిబ్రవరి 4 : తెలంగాణలోనే మొట్టమొదటి సారిగా ప్రతి పాఠశాల నుండి ఒక చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ను నియమించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులకు పోక్సో చట్టం పై ఒక రోజు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియమించబడిన ప్రొటెక్షన్ ఆఫీసర్ పాఠశాలలో పిల్లల పట్ల ఎటువంటి లైంగిక దాడులకు గురికాకుండా వాటిని ప్రారంభ దశలోనే అణిచివేసే క్రమంలో చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని వీటిలో భాగంగా జిల్లాలో ప్రతి స్కూల్ నుండి ఒకసారి ప్రొటెక్షన్ ఆఫీసర్ మరియు హెడ్ మాస్టర్ లేదా ప్రిన్సిపల్ సెలెక్ట్ చేసి వారికి మరియు



చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్ రోల్ పైన సేఫ్టీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ చిల్డ్రన్ ఇన్ స్కూల్ కాన్సెప్ట్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా మొట్టమొదటగా ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కామారెడ్డి లో ఉన్న అన్ని రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ కి యునిసెఫ్ వారి సహకారంతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పోక్సో చట్టం గురించి ఆ చట్టంలో నిర్దేశితమైన బాధ్యతల గురించి వివరించడం జరిగింది. పాఠశాలలలో సమస్యలు తలెత్తినప్పుడు వాటిని సమర్థవంతంగా పరిష్కరించే పరిజ్ఞానం హెడ్ ఆఫ్ ది ఇన్స్టిట్యూషన్స్ కి ఉండాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. వివిధ రకాల వేధింపుల గురించి వివరించడం జరిగింది. జిల్లాలో సమర్థవంతమైన పాఠశాలలను తయారు చేసే దిశగా ప్రతి పాఠశాలలో సిబ్బందికి చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది. సీసీటీవీ కెమెరాల పనితీరును ,అన్ని ప్రదేశాలలో కవరేజ్ ఉండే విధంగా చర్య తీసుకోవాలని ఆదేశించారు. ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ, విద్యాబోధన ఒకటే కాదని, పిల్లల బాగోగులు చూడాల్సిన బాధ్యత కూడా ఉందని అన్నారు. పోక్సో చట్టం పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. లైంగిక వేధింపులకు గురైన వారు తెలియజేయాలని సూచించారు. జిల్లాలో ఇలాంటి సమావేశం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అనేవి తెలిసి ఉండాలని అన్నారు. పిల్లల పట్ల లైంగిక దాడులు జరుగకుండా ప్రొటెక్షన్ అధికారి పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, సి. డబ్ల్యూ.సి. మెంబర్ స్వర్ణ లత, యునిసెఫ్ రిసోర్స్ పర్సన్ డేవిడ్ రాజ్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి దయానంద్, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపల్స్, తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్ షిప్స్ విషయంలో నిర్లక్ష్యం చెయ్యొద్దు

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి, సాక్ష్యం, ఫిబ్రవరి 4 : ఇంటర్, డిగ్రీ కళాశాల విద్యార్థుల స్కాలర్ షిప్స్ విషయంలో రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 2019-20 నుండి 2023-24 వరకు పెండింగ్ లో ఉన్న అప్లికేషన్స్






ఎలాంటి నిర్లక్ష్యం చెయ్యొద్దు అని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కళాశాల ప్రిన్సిపల్స్ కు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధ్యక్షతన అన్ని ప్రభుత్వ %డ% ప్రైవేట్ కళాశాల ప్రిన్సిపాల్స్ తో పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ లాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్స్ ను 2024-25 సంవత్సరమునకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ రిజిస్ట్రేషన్ లో ఇచ్చిన టార్గెట్ ను వారం క్లియర్ చేసి వాటి హార్డ్ కాపీస్ ను షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కామారెడ్డి కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రజిత -జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి, విజయ్ కుమార్ ప్రిన్సిపాల్, ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, షేక్ సలాం జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేట్ కళాశాల ప్రిన్సిపల్స్ హాజరైనారు.

# దూకుడు పెంచిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

వాషింగ్టన్,ఫిబ్రవరి3: బాధ్యతలు చేపట్టకముందు నుంచే పొరుగుదేశాలపై హెచ్చరికలతో కయ్యానికి కాలు దువ్విన అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇప్పుడు అన్నంత పని చేసేలాగే కన్పిస్తున్నారు. ఇప్పటికే కెనడా, మెక్సికో, చైనాలపై సుంకాలతో విరుచుకుపడిన ఆయన.. తాజాగా 'పనామా కాలువ 'పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కాలువను తిరిగి స్వాధీనం చేసుకుంటామని ఎప్పటినుంచో హెచ్చరిస్తున్న ట్రంప్ త్వరలోనే ఇందుకు సంబంధించి కీలక పరిణామాలు ఉంటాయన్నారు. బలవంతపు చర్యలు ఉంటాయన్న సంకేతాలివ్వడం గమనార్హం. 'పనామా కాలువను చైనా పరోక్షంగా నిర్వహిస్తోంది. మేం దాన్ని చైనాకు ఇవ్వలేదు. కానీ, ఒప్పందాన్ని పనామా ఉల్లంఘిస్తోంది. అందుకే కాలువను తిరిగి తీసుకోవాలనుకుంటున్నాం. లేదా త్వరలోనే దీనికి సంబంధించి శక్తివంతమైన చర్య ఉండబోతోంది' అని ట్రంప్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అయితే, దీనికి బలగాల అవసరం ఉండకపోవచ్చని అన్నారు. ఇదిలాఉంటే.. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో ఆదివారం పనామా అధ్యక్షుడు జోస్‌రౌల్ ములినోతో భేటీ అయిన సంగతి తెలిసిందే. 'పనామా కాలువ విషయంలో చైనా జోక్యాన్ని, నియంత్రణను అడ్డుకోవాలి. లేదంటే వాషింగ్టన్ తగిన చర్యలు తీసుకుంటుంది' అని ములినోతో అగ్రరాజ్య విదేశాంగ మంత్రి గట్టిగా చెప్పారు. ఈ భేటీ అనంతరం పనామా అధ్యక్షుడు మాట్లాడుతూ.. 'అమెరికా దురాక్రమణకు మేం భయపడబోం' అని తెలిపారు. చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. మరోవైపు చైనా బెల్ట్ అండ్ రోడ్ ప్రాజెక్ట్ నుంచి తాము వైదొలుగుతున్నట్లు పనామా అధ్యక్షుడు ప్రకటించారు. ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో ములినో నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ లో చేరేందుకు 2017లో చైనాతో చేసుకున్న ఒప్పందాన్ని తాము పునరుద్ధరించబోమని ఆయన వెల్లడించారు. పనామా కాలువను 1914లో అమెరికా నిర్మించింది. ఆ తర్వాత ఇరుదేశాల మధ్య జరిగిన ఒప్పందం మేరకు 1999 డిసెంబరులో దీన్ని పనామాకు ఇచ్చేసింది. అయితే, అమెరికా వాణిజ్య, నావికాదళ నౌకల నుంచి పనామా దేశం భారీగా ఫీజులు వసూలు చేస్తోందని.. వీటిని తగ్గించాలని ట్రంప్ డిమాండ్ చేశారు. లేదంటే ఆ కాలువను తిరిగి వెనక్కి తీసుకుంటామని హెచ్చరించారు. దీంతో ఇరుదేశాల మధ్య వివాదం రాజుకుంది.



## నందిగామ మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా మండవ కృష్ణకుమారి

విజయవాడ,ఫిబ్రవరి4(సాక్ష్యం): ఎన్టీఆర్ జిల్లా నందిగామ మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా మండవ కృష్ణకుమారి ఎన్నికయ్యారు. ఛైర్‌పర్సన్ ఎన్నిక సందర్భంగా పట్టణంలోని జగ్జీవన్‌రామ్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎక్స్ అఫీషియో సభ్యురాలు, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో పాటు 18 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. ఈ క్రమంలో నిర్వహించిన ఎన్నికలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో కలిపి కృష్ణకుమారికి 15 మంది మద్దతు లభించింది. వైకాపా అభ్యర్థి ఓర్సు లక్ష్మికి కేవలం ముగ్గురే మద్దతు తెలిపారు. దీంతో ఛైర్‌పర్సన్‌గా కృష్ణకుమారి ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. ధ్రువీకరణ పత్రాన్ని ఎన్నికల ప్రత్యేకాధికారి, ఆర్డీవో బాలకృష్ణ ఆమెకు అందజేశారు. 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వైకాపా-13, తెదేపా-6, జనసేన-1 చొప్పున గెలిచారు. ఆ తర్వాత తెదేపా నుంచి ఒకరు వైకాపాలో చేరారు. ఛైర్‌పర్సన్‌గా వైకాపా నుంచి మండవ వరలక్ష్మి, వైస్‌ఛైర్‌పర్సన్‌గా మాడుగుల నాగరత్నం ఎంపికయ్యారు. ఆ తర్వాత వీరు చనిపోయారు. ప్రస్తుతం ఏడుగురు కౌన్సిలర్లు వైకాపాను వీడి తెదేపాలో చేరడంతో తెదేపా బలం 5 నుంచి 12కు పెరిగింది. జనసేనతో కలిపితే 13. ఎమ్మెల్యేతో కలిపి 14 ఓట్లు ఉన్నాయి. వైకాపాలో ఐదుగురు మిగలగా.. వీరిలో ఒకరు రాజీనామా చేయడంతో నలుగురే మిగిలారు. ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్‌తో కలిపి ఆ పార్టీకి ఐదు ఓట్లున్నాయి. తాజాగా జరిగిన ఛైర్‌పర్సన్ ఎన్నికలో వైకాపాకు కేవలం ముగ్గురే మద్దతు తెలపడం గమనార్హం.

## హిందూ ధర్మాలు, ఆలయాలు కాపాడటమే సీఎం చంద్రబాబు లక్ష్యం

### మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



అమరావతి,ఫిబ్రవరి4(సాక్ష్యం): హిందూ ధర్మాలు, ఆలయాలను కాపాడాలనేది సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచన అని ఏపీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. హిందువులకు ఆరాధ్య దైవమైన శ్రీ సూర్యనారాయణ స్వామి పండుగే రథసప్తమి అని చెప్పారు. భూప్రపంచానికి సూర్యోదయంతోనే వెలుగులు నిండుతాయని అన్నారు. సీఎం చంద్రబాబు సూచనతో అరసవెల్లిలో జరిగే రథసప్తమి వేడుకలను, రాష్ట్రంలో జరిగే వేడుకలను ఈ ఏడాది రాష్ట్ర పండుగగా గుర్తించామని అన్నారు. అరసవెల్లిలో జరిగే వేడుకల్లో సీఎం చంద్రబాబు పట్టువస్త్రాలు సమర్పించాల్సి ఉందని... కానీ ఎన్నికల కోడ్ వల్ల అధికారులనే పట్టువస్త్రాలు సమర్పించాల్సిందిగా ఆదేశాలిచ్చామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గుర్తుచేశారు. నెల్లూరు మూలాపేట శివాలయంలోని సూర్యభగవానుడికు ప్రత్యేక పూజలు నిర్వహించామని అన్నారు. అనాధిగా తమ కుటుంబం రథసప్తమి పూజలు నిర్వహిస్తుందని వివరించారు. రాష్ట్రంలో పలు ఆలయాల పునర్నిర్మాణానికి నిధుల కేటాయింపులు జరుగుతున్నాయన్నారు. నెల్లూరు జిల్లాలో 18 ఆలయాల పున నిర్మాణాలకు రూ.38కోట్ల నిధులు విడుదలయ్యాయని ప్రకటించారు. మహాశివరాత్రి రోజున శ్రీశైలం, మహానంది, శ్రీకాళహస్తి, దాక్షారామంలో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామన్నారు. మూలాపేట శివాలయం అభివృద్ధికి మంత్రి నారాయణతో కలిసి ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. ఏపీలో రాతికట్టడాలకు గత జగన్ ప్రభుత్వంలో రంగులు వేయడం వల్ల పవిత్రతను కోల్పోయాయని తెలిపారు. ఆ రంగులు తొలగించి, వాటిని కాపాడుతామన్నారు. చరిత్ర, పవిత్రతను భవిష్యత్తు తరాలకు అందిస్తామని చెప్పారు. అందుకు ఎన్ని నిధులైనా ఖర్చు చేస్తాం. భక్తులు తమ ప్రభుత్వానికి అండగా ఉన్నారని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.

## కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు సన్నాహాలు

### వ్యతిరేకిస్తూ హైకోర్టులో పిల్ దాఖలు

అమరావతి,ఫిబ్రవరి4(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. అలాంటి వేళ కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయడాన్ని సవాల్ చేస్తూ ఏపీ హైకోర్టులో మంగళవారం ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు అయింది. ఈ వ్యాజ్యాన్ని న్యాయవాదులు తాండవ యోగేష్‌తోపాటు తురగా సాయి సూర్య దాఖలు చేశారు. ఈ పిల్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, న్యాయశాఖ కార్యదర్శితోపాటు హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌ను ప్రతివాదులుగా న్యాయవాదులు చేర్చారు. జస్వంత్ సింగ్ కమిషన్ నివేదికను పరిశీలనలోకి తీసుకోకుండా ఈ హైకోర్టు బెంచ్‌ను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందంటూ సదరు పిల్‌లో న్యాయవాదులు పేర్కొన్నారు. అదే విధంగా భావోద్వేగాలు, రాజకీయ అంశాలను పరిశీలనలోకి తీసుకుని హైకోర్టు బెంచ్‌ను ఏర్పాటు చేయడం న్యాయ, రాజ్యాంగ విరుద్ధమంటూ వారు ఈ పిటిషన్‌లో స్పష్టం చేశారు. అదికాక.. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 31కు ప్రభుత్వ నిర్ణయం వ్యతిరేకమని తెలిపారు. రాజధాని అమరావతిపై హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పునకు సైతం ఇది వ్యతిరేకమని ఆ పిల్‌లో న్యాయవాదులు వివరించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ఒకే ఒక్క సీటు ఉండాలని పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఉందని ఈ సందర్భంగా న్యాయవాదులు గుర్తు చేశారు. వర్చువల్ హియరింగ్స్, ఈ ఫైలింగ్స్ వచ్చిన అనంతరం ఇంకా బెంచ్‌లు ఏర్పాటు చేయడం తగదంటూ సదరు పిల్‌లో వారు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని కొట్టివేయాలంటూ దాఖలు చేసిన పిల్‌లో న్యాయవాదులు స్పష్టం చేశారు. ఈ పిల్‌ను బుధవారం విచారించే అవకాశముందని తెలుస్తోంది.

## స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం

### పార్లమెంటుకు తెలిపిన కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి4(సాక్ష్యం): స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ వెల్లడించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పై పార్లమెంట్ వేదికగా కేంద్ర ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. స్టీల్ ప్లాంట్‌ను కాపాడాలనే ఉద్దేశంతోనే రూ.11,500 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించినట్లు లోక్‌సభ సాక్షిగా కేంద్ర మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా విశాఖ స్టీల్ ప్లాంట్ అంశంపై లోక్ సభలో బీజేపీ ఎంపీ సీఎం రమేశ్, జనసేన ఎంపీ బాలశౌరి ప్రశ్నలు లేవనెత్తారు. ఈ మేరకు కేంద్ర మంత్రి భూపతి రాజు క్లారిటీ ఇచ్చారు. ప్లాంట్‌ను కాపాడేందుకే రూ.11,500 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ఆమోదించినట్లు ఆయన స్పష్టం చేశారు. సంస్థని రక్షించుకోవాలనే ఆలోచనతోనే కేంద్రం వేల కోట్ల ప్రకటించి ముందడుగు వేసినట్లు చెప్పుకొచ్చారు. విశాఖ స్టీల్ ప్లాంట్ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని, మొత్తం అప్పులు, బకాయిలు, రుణాలు సహా రూ.38,965 కోట్ల నష్టాల్లో సంస్థ ఉందని కేంద్రమంత్రి భూపతిరాజు వెల్లడించారు. ఉద్యోగులకు జీతాలు చెల్లింపులోనూ సంస్థకు ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. 2024 సంవత్సరానికి సంబంధించి సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలల్లో ఉద్యోగులకు కొద్దిమేర మాత్రమే వేతనాలు చెల్లించినట్లు ఆయన చెప్పారు. 2024 ఏప్రిల్, డిసెంబర్ మధ్య సంస్థ రూ.12,615 కోట్ల ఆదాయాన్ని ఆర్జించిందని, అయినా రూ.3,943 కోట్ల నష్టాన్ని చవిచూసిందని కేంద్రమంత్రి వెల్లడించారు. సంస్థ గురించి ఆందోళన చెంది, దాన్ని పరిరక్షించేందుకు ప్రత్యేక ప్యాకేజీతో చర్యలు చేపట్టినట్లు భూపతిరాజు చెప్పుకొచ్చారు.



## ఐదేళ్ల జగన్ పాలనతో అనేక సమస్యలు

### రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన జగన్ పాలన
### మంత్రి సవిత ఆగ్రహం

కడప,ఫిబ్రవరి4(సాక్ష్యం): గత వైసీపీ ప్రభుత్వ తప్పిదాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా నేడు ఎక్కడికెళ్లినా సమస్యలు పెద్దఎత్తున కనిపిస్తున్నాయని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారని సవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ సర్కార్ తీరుతో రాష్ట్రం ఐదేళ్లపాటు అభివృద్ధికి నోచుకోలేకపోయిందని మంత్రి ధ్వజమెత్తారు. భూకబ్జాలపై టాస్క్ ఫోర్స్ వేసి కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత తెలిపారు. పాఠశాలలను సైతం కబ్జా చేసి వాటర్ ప్లాంట్లు నిర్మించారని వాటినీ తొలగిస్తామని చెప్పారు. వైసీపీ అధినేత జగన్ తన సొంత జిల్లాను సైతం అభివృద్ధి చేయలేదని, ఇలాంటి వ్యక్తి ఎక్కడా ఉండరని మండిపడ్డారు. కడప జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి సవిత మీడియాతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంలో జరగని కడప జిల్లా అభివృద్ధిని నేడు చేసి చూపిస్తున్నట్లు మంత్రి సవిత చెప్పారు. జిల్లాలో నీటి సమస్య ఎక్కువగా ఉందని, దానిపై సమీక్ష నిర్వహించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ప్రతి నీటి ప్రాజెక్టు పనులూ ఇప్పుడు చేపడుతున్నామని ఆమె చెప్పుకొచ్చారు. జగన్ సొంత నియోజకవర్గం పులివెందులకు నీళ్లు లేని దుస్థితి ఉందని, ఇప్పుడు దాన్నీ పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. డీఆర్సీ రివ్యూ సమావేశంలో భూసమస్యలపై ఎక్కువగా చర్చ జరిగినట్లు మంత్రి సవిత తెలిపారు. భూకబ్జాలకు పాల్పడిన వారిని ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. అన్నీ సమస్యలపైనా జిల్లా రివ్యూ మీటింగ్‌లో చర్చించామని, ఎన్నికల హామీ మేరకు చెప్పిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలూ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.



జిల్లాకు సంబంధించిన ఎమ్మెల్యేలు కొన్ని సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని, దశలవారీగా వాటినీ పరిష్క రించుకుంటూ వస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో కొత్తపుంతలు తొక్కుతోందని మంత్రి చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో పోలవరాన్ని పూర్తి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అక్రమ వలసదారులపై ఉక్కుపాదం

### వెతికి పట్టుకుని మరీ దేశందాటిస్తున్న ట్రంప్
### మిలిటరీ విమానంలో పలువురు భారతీయుల తరలింపు

వాషింగ్టన్,ఫిబ్రవరి4: అమెరికాలో అధికారం చేపట్టిన తర్వాత, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులను దేశం నుండి బహిష్కరించడానికి కఠినమైన చర్యలు తీసుకుంటున్నారు. నిన్న మొన్నటి వరకు కెనడా, మెక్సికో, కొలంబియా, బ్రెజిల్ దేశాలకు చెందిన వారిని గెంటేసిన ట్రంప్.. తాజాగా భారత్ వంతు వచ్చేసింది. అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయ వలసదారులను స్వదేశానికి తిప్పి పంపిస్తున్నారు. అమెరికా మిలటరీకి చెందిన సి -17 ప్రత్యేక విమానం బయలుదేరింది. అమెరికన్ అధికారి ఒకరు ఈ సమాచారం ఇచ్చారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఇమ్మిగ్రేషన్ ఎజెండాను నెరవేర్చడానికి సైన్యం సహాయం తీసుకుంటున్నారు. దీని కింద సైనిక విమానాల సహాయంతో ప్రజలను బహిష్కరించే పని ప్రారంభించారు. అమెరికాలో భారత్‌కు చెందిన దాదాపు 7లక్షల 25వేలకుపైగా మంది సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా ఉంటున్నట్టు సమాచారం. వీరిలో 18 వేల మందిని భారత్‌కు తరలించేందుకు జాబితా రూపొందించింది. ఈ విషయంలో భారత్ కూడా తమ స్పందనను తెలియజేసింది. అక్రమ వలసలకు తాము కూడా వ్యతిరేకమని స్పష్టం చేసింది. వీసా గడువు ముగిసినా సరైన పత్రాలు లేకుండా అమెరికా సహా ఎక్కడ ఉన్నా భారతీయులను వెనక్కి తీసుకొస్తామని తెలిపింది. కాగా, మెక్సికో, సాల్వెడార్ తర్వాత అమెరికాలో ఎక్కువగా ఉంటున్నది భారతీయులే అని లెక్కలు చెబుతున్నాయి. అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. దేశంలో అక్రమంగా ఉంటున్న వారిని గుర్తిస్తున్న అధికారులు వారిని ఆయా దేశాలకు తరలిస్తున్నారు. అందులో భాగంగా భారత్‌కు ఓ విమానం బయలుదేరింది. సీ17 విమానంలో వీరిని తరలిస్తున్నారు. ట్రంప్ అధ్యక్షుడయ్యాక ఇప్పటివరకు 8వేల మంది వరకు అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు సమాచారం. అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తరలించేందుకు రంగం సిద్ధం చేశారు. అక్రమ వలసదారులను వెనక్కి పంపేందుకు ఒక్కో వ్యక్తిపై అమెరికా దాదాపు 4వేల 675 డాలర్లు ఖర్చు చేస్తోంది. ట్రంప్ ఆదేశాల మేరకు, అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దేశం నుండి బహిష్కరించాల్సిన 1.5 మిలియన్ల మంది వ్యక్తుల జాబితాను సిద్ధం



చేసింది. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా, భారతీయ అక్రమ వలసదారులను భారతదేశానికి తిప్పి పంపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌లతో జరిగిన చర్చల సందర్భంగా ట్రంప్, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయుల గురించి ఆందోళన వ్యక్తం చేశారు. ఏ దేశంలోనైనా చట్టవిరుద్ధంగా నివసించడాన్ని భారత్ వ్యతిరేకిస్తుందని అన్నారు. మన పౌరుల్లో ఎవరైనా అమెరికాలో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లయితే, వారు భారతీయ పౌరులు అయితే, స్వదేశానికి చట్టబద్ధంగా తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు.

## ఎంపీఎంటీఎస్ ప్రయాణికులకు గుడ్‌న్యూస్

హైదరాబాద్,ఫిబ్రవరి4 ప్రయాణికులకు దక్షిమ మధ్య రైల్వే ఓ గుడ్ న్యూస్ చెప్పింది. ఇప్పటికే చర్లపల్లి నుంచి పలు రైళ్లు నడుస్తుండగా.. త్వరలో ఎంఎంటీఎస్ సర్వీస్ లను మరింత పెంచనున్నట్టు సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ ప్రకటించారు. ప్రస్తుతం చర్లపల్లి నుంచి ఒక ఎంఎంటీస్ నడుస్తుండగా.. మరో 4, 5 నెలల్లో ఈ సర్వీసులను మరిన్ని అందుబాటులోకి తెచ్చేందుకు ప్రణాళికలు చేస్తున్నామన్నారు.

సికింద్రాబాద్ - గుంటూరు మార్గంలో డబ్లింగ్ పూర్తయితే మరికొన్ని రైళ్లు నడిపే వెసులుబాటు ఉంటుందని, మరో పక్క ఎక్స్‌ప్రెస్ రైళ్లలోనూ జనరల్ బోగీల సంఖ్యను దశలవారీగా పెంచేందుకు పనులు సాగుతున్నాయని తెలిపారు. రైల్ నిలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్.. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పునరాభివృద్ధి పనుల నేపథ్యంలో 10 జతల రైళ్లను తరలించనున్నామని తెలిపారు. ఈ రైళ్లకు అనుగుణంగా ఎంఎంటీఎస్ సర్వీసులుంటాయన్నారు. హైదరాబాద్ స్టేషన్, కాచిగూడ, సికింద్రాబాద్ స్టేషన్ పునరాభివృద్ధి పనులతో తలెత్తే ఒత్తిడిని తగ్గించేందుకు మరిన్ని రైళ్లను చర్లపల్లి నుంచి నడపాలని






నిర్ణయించామని చెప్పారు. ప్రయాణికుల డిమాండ్ కు అనుగుణంగా చర్లపల్లి నుంచి మరిన్ని ఎంఎంటీఎస్ లు నడుపుతామని స్పష్టం చేశారు. చార్మినార్, గోరఖ్ పూర్ ఎక్స్ ప్రెస్ లను మార్చి నుంచి నడుపుతామని, మే నెలాఖరుకల్లా మరో 8 జతల రైళ్లను నడిపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని జైన్ చెప్పారు. ఘట్ కేసర్ - యాదాద్రి ఎంఎంటీఎస్ లైన్ కోసం రూ.650 కోట్లు ఖర్చవుతుందని, దీనికి సంబంధించిన డీపీఆర్ ఇప్పటికే సిద్ధం చేశామని జైన్ అన్నారు. త్వరలో ఈ పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. ఎంఎంటీఎస్ రెండో దశకు సంబంధించి, తెలంగాణ ప్రభుత్వం రూ.491 కోట్లు బకాయి పడిందని తెలిపారు. ప్రస్తుతం మౌలాలి నుంచి ఘట్‌కేసర్ వరకు ఎంఎంటీఎస్ ట్రైన్లు అందుబాటులో ఉన్నాయి. అక్కడి నుంచి యాదగిరిగుట్టకు కొత్తగా మూడో లైను వేయాల్సి ఉంది. ఇది పూర్తయితే కేవలం రూ.20 ఛార్జీతో హైదరాబాద్ నుంచి యాదగిరిగుట్టకు చేరుకోవచ్చు. ఇక రాష్ట్రంలో చేపట్టిన అమృత్ స్టేషన్ల అభివృద్ధి పనులు వచ్చే ఏడాది చివరి వరకు పూర్తవుతాయన్నారు. పింక్ బుక్ ను పార్లమెంటులో ఇంకా ప్రవేశపెట్టకపోవడంతో రైల్వే బడ్జెట్ కేటాయింపుల వివరాలను ఇప్పుడే వెల్లడించలేమని జైన్ చెప్పారు. ప్రాజెక్టులు, సర్వేలు, డీపీఆర్ లు, సౌకర్యాలు వంటి అంశాలన్నీ పింక్ బుక్ లోనే ఉంటాయన్నారు. ఇక ఈసారి రైల్వే బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాలకు భారీగానే కేటాయింపులున్నాయి. ఏపీకి రూ.9.417 కోట్లు, తెలంగాణకు రూ.5,337 కోట్లు కేటాయించామని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ క్రమంలోనే కాజీపేటలో రైల్వే ప్రొడక్షన్ యూనిట్ ఏర్పాటు చేస్తామన్నారు.

## హైదరాబాద్‌లో హాస్టల్ నిర్వాహకుడి అరాచకం

### యువతిని వీడియోలు చూపి బ్లాక్‌మెయిల్

అమరావతి,ఫిబ్రవరి4(సాక్ష్యం): హైదరాబాద్‌లో హాస్టల్ నిర్వాహకుడి అరాచకం బయటపడింది. వీడియోలతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగినికి బెదిరింపులకు పాల్పడిన సంఘటన వెలుగు చూసింది. యువతి న్యూడ్ వీడియోలు తీసి బ్లాక్‌మెయిల్‌కు పాల్పడ్డాడు. అంతే కాదు యువతిని బెదిరించి ఏకంగా రూ.2.53 కోట్ల వరకు వసూలు చేశాడు. దీంతో బాధితురాలు నిడదవోలు పోలీసులను ఆశ్రయించింది. నిందితుడు దేవనాయక్ అలియాస్ మధు సాయికుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన బాధిత యువతి హైదరాబాద్‌లోని విప్రో సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నది. యువతి ఉంటున్న ఉమెన్స్ హాస్టల్‌లో అనూష దేవి అనే చిన్ననాటి స్నేహితురాలితో పరిచయం ఏర్పడింది. దేవనాయక్ అలియాస్ మధు సాయికుమార్‌ను యువతికి తన భర్తగా పరిచయం చేసిది అనూష దేవి. దేవ నాయక్ వేరే ఫోన్ నెంబర్ తో న్యూడ్ వీడియోస్ నెట్లో పెడతానంటూ యువతిని బెదిరింపులకు గురి చేశాడు. న్యూడ్ వీడియోలు నెట్లో పెట్టకుండా ఉండాలంటే డబ్బులు ఇవ్వాలంటూ డిమాండ్ చేశాడు. వీడియో విషయంలో వేరే ఒకరితో గొడవ పడ్డానని యువతిని నమ్మించి కొంత నగదు కాజేశాడు. అలాగే యువతిని కెనడా పంపిస్తానని మరికొంత డబ్బులు కాజేశాడు దేవ నాయక్. యువతి తల్లిదండ్రులను కూడా డబ్బుల కోసం బ్లాక్ మెయిల్ చేశాడు. పలు దఫాలుగా ఫోన్ పే, గూగుల్ పే ద్వారా రూ. 2.53 కోట్లు కాజేశాడు. చివరికి మోసపోయానని గ్రహించి, నిడదవోలు పోలీసులకు ఫిర్యాదు చేసింది యువతి. యువతి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి, నిందితుడు దేవనాయక్‌ని పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్దనుండి రూ. 1.81 కోట్లు స్వాధీనం చేసుకున్నారు.

## అంతరిక్షంలోనే చిక్కుకున్న సునీతా విలియమ్స్

### భూమ్మీదకు తెచ్చే ప్రయత్నంలో మరింత ఆలస్యం

న్యూమార్క్,ఫిబ్రవరి4 : జీరో గ్రావిటీ వద్ద కొన్ని నెలలుగా తేలియాడుతుండటంతో నేలపై నడిచిన అనుభూతిని గుర్తు తెచ్చుకోలేకపోతున్నానని సునీతా విలియమ్స్ ఇటీవల చెప్పారు. ఆమె ఆరోగ్యం కూడా విషమించిందన్న వార్తలు వచ్చాయి. ఆమెను తిరిగి భూమి మీదకు రప్పించే ప్రయత్నాలపై అనుమానాలు వస్తున్నాయి. తమ మిషన్ ప్రకారం నెల రోజుల్లోపే అంతరిక్షం నుంచి తిరిగి రావాలి. కానీ, ఇంతకాలం ఇక్కడ ఉండటం కొంచెం షాకింగ్‌గా అనిపిస్తోందనీ అన్నారు. సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్



గతేడాది జూన్ 6న బోయింగ్ స్టార్‌లైనర్ క్యాప్సుల్‌లో అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు. వాస్తవానికి అదే నెల 14వ తేదీన వీరిద్దరూ భూమికి తిరుగు పయనం కావాల్సి ఉండగా.. వ్యోమనౌకలో హీలియం లీకేజీ కారణంగా సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. దీంతో ఇద్దరూ ఏడు నెలలుగా అంతరిక్ష కేంద్రంలోనే చిక్కుకుపోయారు. అంతరిక్షంలో చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్‌లను సురక్షితంగా భూమ్మీదకు తీసుకురావాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తమ సాయం కోరినట్లు 'స్పేస్ ఎక్స్' అధినేత ఎలాన్ మస్క్ అన్నారు. త్వరలో ఈ పనిని పూర్తిచేస్తామని 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. వారిద్దరినీ తిరిగి భూమి పైకి తీసుకువచ్చేందుకు బైడెన్ ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదని.. వారు చేసిన ఆలస్యం వల్ల వ్యోమగాములు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని విమర్శించారు.

## సుంకాలపై దీటుగా స్పందించిన చైనా

### డబ్ల్యుటిఒ నిబంధనలు ఉల్లంఘించడమేనని వ్యాఖ్య

బీజింగ్,ఫిబ్రవరి4: అమెరికా విధించిన టారిఫ్‌లపై చైనా ప్రభుత్వం ధీటుగా స్పందించింది. అమెరికా నుండి దిగుమతయ్యే బొగ్గు, ఎల్‌ఎన్‌జి ఉత్పత్తులపై 15శాతం, ముడి చమురు, ఇతర




ఉత్పత్తులపై పది శాతం సుంకాలను విధిస్తున్నట్లు చైనా ప్రభుత్వం తెలిపింది. కెనడా, మెక్సికో, చైనా దేశాల వస్తువులపై దిగుమతి సుంకాలను విధిస్తూ వాణిజ్య యుద్ధానికి ట్రంప్ తెరలేపిన సంగతి తెలిసిందే.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏకపక్షంగా అధిక టారిఫ్‌లను విధించడం ప్రపంచ వాణిజ్య సంస్థ డబ్ల్యుటిఒ నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘించడమేనని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ చర్య అమెరికా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకపోగా చైనా, అమెరికాల మధ్య నెలకొన్న ఆర్థిక, వాణిజ్య సంబంధాలను దెబ్బతీస్తుందని తెలిపింది. చైనా దిగుమతులపై ట్రంప్ విధించిన 10శాతం సుంకాలు మంగళవారం నుండి అమల్లోకి రానున్నాయి. యాంటీ ట్రస్ట్ చట్టాలను ఉల్లంఘిస్తోందనే అనుమానంతో అమెరికా టెక్ సంస్థ గూగుల్‌పైనా దర్యాప్తు చేపట్టినట్లు చైనా స్టేట్ అడ్మినిస్ట్రేషన్ ఫర్ మార్కెట్ రెగ్యులేషన్ మంగళవారం పేర్కొంది. ట్రంప్ ఆదేశాలు అమల్లోకి వచ్చిన కొద్ది నిమిషాల తర్వాత చైనా ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది.

## మరోసారి పోలీసులను ఆశ్రయించిన నటి లావణ్య

హైదరాబాద్,ఫిబ్రవరి4 ): నార్సింగి పోలీస్ స్టేషన్‌ను సినీ నటి లావణ్య మరోసారి ఆశ్రయించారు. బిగ్ బాస్ ఫేమ్ ఆర్జే శేఖర్ బాషాపై ఆమె ఫిర్యాదు చేశారు. మస్తాన్ సాయి, శేఖర్ బాషా తనను డ్రగ్స్ కేసులో ఇరికించేందుకు కుట్ర చేశారంటూ ఆమె కంప్లైంట్ ఇచ్చారు. ఈ మేరకు ఆధారాలను సైతం ఆమె పోలీసులకు సమర్పించారు. మస్తాన్ సాయి, శేఖర్ బాషాకు సంబంధించిన ఆడియోలను పోలీసులకు లావణ్య ఇచ్చారు. తనతోపాటు మరో యువతిని సైతం డ్రగ్స్ కేసులో ఇరికించేందుకు వారిద్దరూ ప్రయత్నించారని లావణ్య ఫిర్యాదులో పేర్కొన్నారు.

## బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా నియమితులైన నాగ సురేష్

నందిపేట్, సాక్ష్యం, ఫిబ్రవరి 4 : నందిపేట్‌కు చెందిన యువ నాయకుడు నాగ సురేష్ బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎంపికయ్యారు. ఈ మేరకు మంగళవారం బీజేపీ రాష్ట్ర అధిష్ఠానం ఆయన పేరును ప్రకటించింది. నందిపేట్ నుంచి తొలిసారిగా ఓ యువ నాయకుడికి ఈ బాధ్యత లభించడం విశేషం. విద్యార్థి దశ నుంచే ఏబీవీపీలో చురుకుగా పనిచేసిన ఆయన, ఇంతకుముందు యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా సేవలు అందించారు. ఈ సందర్భంగా నాగ సురేష్ మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన ఎంపీ ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, జిల్లా బీజేపీ అధ్యక్షుడు కులచారి దినేష్ పటేల్లకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ ఇచ్చిన బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తూ, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని తెలిపారు. నందిపేట్ బీజేపీ నాయకులు ఈ నియామకంపై హర్షం వ్యక్తం చేశారు. స్థానికంగా ఓ యువ నాయకుడికి రాష్ట్ర స్థాయిలో అవకాశం లభించడంతో యువ రాజకీయ నేతలకు ప్రేరణగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.



## నిలిపురుగుల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత..

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వ న్

కామారెడ్డి, సాక్ష్యం, ఫిబ్రవరి 4 : నులిపురుగుల నివారణ మాత్రను ప్రతీ ఒక్కరికీ అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలలు, కళాశాలలోని విద్యార్థులు, అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలు, బడిబయట ఉన్న పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రను ఫిబ్రవరి 10 న ఆయా పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో అందించాలని తెలిపారు. జిల్లాలో 15 వ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించాలని, గత జూన్ 2024 మాసంలో 1-19 వయస్సు గల 2,58,599 మంది పిల్లలకు అల్బెండజోల్ మాత్రను అందించడం జరిగి 102.40 శాతం మందికి అందించామని తెలిపారు. ప్రతీ పాఠశాల, కళాశాలల్లో ఒక నోడల్ అధికారిని నియమించాలనీ తెలిపారు. భోజనం తిన్న తరువాత ఈ మాత్రను పిల్లలకు వేయాలని తెలిపారు. పిల్లలను రక్త హీనత, బరువు తగ్గుదల, తదితర వ్యాధుల నుండి కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమం పై గ్రామాలు, పట్టణాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. స్వయం సహాయక బృందాలను సమీకరించాలని అన్నారు. సంబంధిత శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు 14 రౌండ్ల కార్యక్రమాలు నిర్వహించామని, ఈ నెల 10





న 15 వ రౌండ్ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని, అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. ఈ నెల 17 మిగిలి పోయిన చిన్నారులకు వేయడం జరుగుతుందని తెలిపారు. మాత్ర వేసుకున్న తదుపరి వాంతులు జరిగినచో వెంటనే వారికి వైద్య సేవలు అందించడానికి డాక్టర్ల బృందం, 102, 108, ఆర్బిఎస్కే వాహనాలను సిద్ధం చేయడం జరిగిందని వివరించారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విద్య మాట్లాడుతూ, ఈ మాత్ర వేసుకోవడం ద్వారా ఎనీమియా, ఇతర ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని తెలిపారు. ఇప్పటికే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, నోడల్ అధికారులను గుర్తించామని తెలిపారు. అవసరమైన ఆల్బెండజోల్ మాత్రలను సిద్ధంగా సమకూర్చుడం జరిగిందని తెలిపారు. మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాలు నిర్వహించామని తెలిపారు. మాత్ర పంపిణీ రోజున ప్రతీ విద్యార్థి పాఠశాలకు వచ్చే విధంగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గ్రామ స్థాయిల్లో టాం టాం నిర్వహించుటకు పంచాయతీ అధికారులను కోరడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, రెడ్ క్రాస్ చైర్మన్ రాజన్న, మెప్మ పిడి శ్రీధర్ రెడ్డి, గ్రామీణాభివృద్ధి డిపిఎం రమేష్, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ శాశ్వత భవనానికి నిధులు కెటాయించాలి

### పాలకుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గూడూరు లెనిన్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి వినతి పత్రం అందజేత

పాలకుర్తి, ఫిబ్రవరి 04 (సాక్ష్యం):- ప్రభుత్వానికి ప్రజలకు వారది గా ఉంటూ ప్రజా సమస్యలను వెలికితీస్తూ పరిష్కార మార్గాలను సూచిస్తూ ముందుకు సాగుతున్న పాలకుర్తి ప్రెస్ క్లబ్ (రి.నెం259/2024)కు శాశ్వత భవన నిర్మాణం కొరకు ఖాళీ స్థలం, భవన నిర్మాణానికి అవసరమైన మేరకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి పాలకుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గూడూరు లెనిన్ వినతి పత్రం అందజేశారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలోని వారి క్యాంపు కార్యాలయంలో వారిని కలిసిపాలకుర్తిలో ప్రెస్ క్లబ్ భవన ఆవశ్యకత ను ఎమ్మెల్యే కు వివరిస్తూ వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అందుకు సానుకూలంగా స్పందించి పాలకుర్తి ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి త్వరలో అధికారిక ప్రకటన చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ప్రెస్ క్లబ్ కార్యదర్శి చెరిపెల్లి అశోక్ మహర్షి, తోడేటి ఆంజనేయులు, వాసు, కోతి సుధాకర్, తూటి పర్శరాములు, తదితరులు పాల్గొన్నారు.





ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై అసెంబ్లీలో ప్రకటన చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి దామోదర రాజనర్సింహ, ఎస్సీ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు.

## బాణాపురం బైపాస్ రోడ్డు పై అండర్ పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని సిపిఎం రిలే నిరాహార దీక్షలు

### మహిళలకు అధికారులు ప్రభుత్వం సహకరించాలి
### ఐద్వ మహిళా సంఘం జిల్లా నాయకులు బూడిది అంజమ్మ

జనగామ, ఫిబ్రవరి 04( సాక్ష్యం):- జనగామ పట్టణంలోని హైదరాబాద్ ఎన్హెచ్ బైపాస్ రోడ్డు మీద



అండర్పాస్ బ్రిడ్జిని వెంటనే నిర్మించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహ దీక్షలు సోమవారం 12 వ రోజు బూడిది అంజమ్మ మహిళా సంఘం జిల్లా నాయకులు దండ వేసి నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అఖిలపక్షాల ఆధ్వర్యంలో ఈ రిలే నిరాహార దీక్షలను ఉధృతం చేస్తాం అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి ప్రజల పక్షాన నిలబడి అండర్ పాస్ బ్రిడ్జిని సాంక్షన్ చేయించాలని అన్నారు. వీరికి మహిళా సంఘం అండగా ఉంటుంది అని అన్నారు. అండర్పాస్ బ్రిడ్జి నిర్మించకపోతే కాలనీ ప్రజలకు గ్రామాల ప్రజలకు తీవ్రమైన నష్టం జరిగేటటువంటి ప్రమాదం ఉంది. ఇట్టి విషయం ఇప్పటికే ఉన్నత అధికారుల దృష్టికి రాజకీయ పార్టీల దృష్టికి తీసుకుపోవడం జరిగింది రేపు ఈక్కడ ఎండర్ పాస్ గురించి నిర్మాణం కోసం అన్ని పార్టీలను కలుపుకొని ఇక్కడ పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తాం. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రజల యొక్క విజ్ఞప్తి గుర్తించుకొని ప్రజల యొక్క బాధలను జిల్లా కలెక్టర్ స్పందించి ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నిర్మాణం చేయాలని అన్నారు. ఏదైనా అభివృద్ధి జరిగిందని ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలి తప్ప ప్రజలకు నష్టం చేసే విధంగా అభివృద్ధి కాదు అని అన్నారు. ఈ రిలే నిరాహార దీక్ష తోటి ప్రభుత్వాలు స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు కు రూపకల్పన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లింగాల సుగుణ శాఖ కార్యదర్శి, పట్టణ కమిటీ సభ్యులు బూడిది ప్రసాద్, శనిగచెర్ల శిరీష, నాలగిరి సాయికీర్తీ , డల్ల అద్దాలు, చిలుకూరి మల్లమ్మ, మేకల నరసమ్మ, శివరాత్రి హేమలత, మేరోజు విజయ, సముద్రాల సైలస్, మేడ చిన్న ఏసు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

### ఎడపల్లి పీ.హెచ్.సీ ఆకస్మిక తనిఖీ

నిజామాబాద్, సాక్ష్యం, ఫిబ్రవరి 04 : శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలను పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన



పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు సంబంధించి వేర్వేరుగా ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఓటర్ల సంఖ్య గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ ప్రక్రియకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న సదుపాయాలు కలెక్టర్ పరిశీలించారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ప్రతి పోలింగ్ స్టేషన్ లో మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, స్థానిక అధికారులు ఉన్నారు.

**ఎడపల్లి పీ.హెచ్.సీ తనిఖీ:**

అంతకుముందు కలెక్టర్ ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని



కలెక్టర్ తనిఖీ చేశారు. అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. స్థానికంగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలు, రోగులకు అందిస్తున్న చికిత్సల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఎంత మంది రోగులు చికిత్స కోసం ఆసుపత్రికి వస్తున్నారనే వివరాలను రిజిస్టర్లో పరిశీలించారు. గర్భిణీలకు క్రమం తప్పకుండా ఏ.ఎన్.సీ పరీక్షలు చేయాలని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని వైద్యులకు సూచించారు. స్థానికంగా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.






తెలంగాణ రాష్ట్ర 3వ పోలీస్ స్పోర్ట్స్అండ్ గేమ్స్ మీట్- 2025 కరీంనగర్ లో జరిగింది. మీట్ లో బాసర జోన్-2, తరపున నిజామాబాద్ క్రీడాకారులు సత్తా చాటారు. క్రీడల్లో వివిధ స్థాయిలలో 61మంది క్రీడాకారులు పాల్గొని, 26 పతకాలు సాధించారు. ఈ క్రీడాకారులను నిజామాబాద్ ఇన్చార్జి పోలీస్ కమిషనర్ సి.హెచ్.సింధు శర్మ అభినందించారు. ఈ కార్యక్రమంలో, అడిషనల్ డీ.సీ.పీ (అడ్మిన్) జి.బస్వారెడ్డి, అడిషనల్ డీ.సీ.పీ (ఏ.ఆర్) కె. రామ్ చందర్ రావ్, స్పెషల్ బ్రాంచ్ ఏ.సి.పి, శ్రీనివాసరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు హెచ్ .సతీష్(అడ్మిన్), యు. తిరుపతి, కె. శ్రీనివాస్ (వెల్ఫేర్), శేఖర్, క్రీడాకారులు పాల్గొన్నారు.






## నిజాయితీతో పని చేసే సిబ్బందికి పోలీసు శాఖ అండగా ఉంటుంది

### హోమ్ గార్డుని ప్రశంసించిన జోన్-7 డిఐజీ

మహబూబ్ నగర్ ప్రతినిధి సాక్ష్యం ఫిబ్రవరి 4: పోలీస్ శాఖలో పనిచేస్తున్న సిబ్బంది నిజాయితీగా నిబద్ధతతో క్రమ శిక్షణతో ఉన్న వారందరికీ పోలీసు శాఖ అండగా ఉంటుందని జోగులాంబ జోన్ డిఐజీ ఎల్ఎస్ చౌహన్ అన్నారు.మంగళవారం జోగులాంబ జోన్ పరిధిలో విధి నిర్వహణలో నిజాయితీగా ఉత్తమ సేవలు అందించిన హోమ్ గార్డ్ నర్సిములును జోగులాంబ జోన్ డిఐజీ ఎల్ఎస్ చౌహన్ ప్రశంశా పత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా డిఐజీ మాట్లాడుతూ, “హోమ్ గార్డుల సేవలు పోలీస్ విభాగంలో ఎంతో కీలకమైనవి. నిబద్ధతతో విధులు నిర్వహించే హోమ్ గార్డులను ప్రోత్సహించడం మా బాధ్యత అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు.నిజాయితీగా పోలీస్ శాఖలో పనిచేస్తున్న సిబ్బంది,హోమ్ గార్డులలో మరింత ఉత్సాహం పెంచడం కోసం ప్రశంస పత్రాలు ఇవ్వడం మంచి ఫలితాలు ఇస్తుందన్నారు, క్రమశిక్షణ, సమర్థతతో విధులు నిర్వర్తించే ప్రతి అధికారికి పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆయన అన్నారు.




# ధూమపానం, గుట్కాలతో క్యాన్సర్

### వాటికి దూరంగా ఉండడమే మేలు

హైదరాబాద్,ఫిబ్రవరి4: ఈ మధ్య క్యాన్సర్ మరణలు పెరిగాయి. . పొగాకు, గుట్కా వంటి అలవాట్లతో పాటు, ఆహార పదార్థాల వల్ల కూడా క్యాన్సర్ వ్యాపిస్తోంది. క్యాన్సర్ ఆస్పత్రులు జనరల్ ఆస్పత్రులకన్నా కిటకిటాడుతున్నాయి. ఇది సోకిన వారు బతికి బట్టికట్టిన దాఖలాలు ఉండడం లేదు. ఏ స్టేజీలో ఉన్న మరణం తప్పడం లేదు. మంగళవారం నాడు ప్రపంచ కాన్సర్ దినోత్సవం. ఈ సందర్భంగా ..స్మోకర్స్ కు పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే అనర్థాల పై అవగాహన కలిగి ఉంటే మంచిది. ప్రధానంగా గుట్కా,ధూమపానం ప్రాణాలను హరించేస్తోంది. ఆరోగ్యవంతమైన జీవనాన్ని ఆస్వాదించాలంటే పొగాకు, గుట్కాలకు దూరంగా ఉండాలి. పొగ తాగడం వ్యసనంగా మారక ముందే ఫుల్ స్టాప్ పెట్టడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. పొగాకు, ధూమపానం అలవాట్లను మాన్పించడంలో సమాజంలో ప్రత ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. పొగాకు ఉత్పత్తులను ముందుగా అమ్మకుండా నిషేధించాలి.



వాటిని తయారు చేయకుండా ఆంక్షలు విధించాలి. యువత సైతంచెడు స్నేహం వల్లో, సాంగత్య ప్రభావం వల్లనో పొగాకు ను అలవాటు చేసుకుంటున్నారు.అందుకే కాలేజీల కు వెళ్లే విద్యార్థులపై తల్లి దండ్రులు ఓ కన్నేసి ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సరదా గా మొదలయ్యే అలవాటు వల్ల జీవితం అవాంఛనీయ ఘటనలకు దారి తీయటం వాంఛనీయం కాదు. యోగా చేయడం,ఏదైనా ఇతర పనుల పై దృష్టి పెట్టడం ద్వారా కూడా దమ్ము కొట్టాలి అన్న ఆలోచన ను క్రమ,క్రమంగా దూరం చేసుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. .అద్భుత ఫలితాన్ని సాధించవచ్చు అని చెప్పారు. పొగాకుతో క్యాన్సర్ ఎలా వస్తుంది అనే విషయం చెప్పటానికి,తెలుసుకోవటానికి వైద్యం చదవ వసరం లేదు. సిగరెట్, బీడీ తాగితే పొగాకు తో పెనవేసుకున్న రసాయనాలు శరీరం లోకి ప్రవేశించి కణాల డిఎన్ఏను నాశనం చేసే పనిలో పడతాయి. సిగరెట్ అలవాటు కు ముందు ,ఆ తర్వాత ఆరోగ్యం గురించి చెప్పొచ్చు. పొగతాగడం, గుట్కా తినం అంటే మృత్యువుకు ‘దగ్గర‘ అయ్యే అవకాశాలే అధికంగా ఉన్నాయి. సిగరెట్ ,బీడీ కాల్చినపుడు వాటి నుంచే వెలువడే రసాయనాలు ఎంతటి ఉక్కు లాంటి కందరాల్ని ఐనా తుప్పు పట్టించే పనిలో ఉంటాయి. పటిష్ట మైన ఆరోగ్యం పునాదులను దారుణంగా దెబ్బ తీస్తాయి. కణాలుఅడ్డగోలుగా పెరిగేలా కారకం అవుతాయి తద్వారా కేన్సర్ కు దారి తీస్తాయి. ఆరోగ్యం గా ఉన్న కణాల డి ఎన్ ఏ ను దెబ్బ తీస్తాయి. అంటే శరీరం ఆకృతి ఇచ్చే కణాల పై ప్రభావం చూపుతాయి.

# ప్రపంచానికి సవాల్ క్యాన్సర్ మరణాలు

## వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

అమరావతి,ఫిబ్రవరి4(సాక్ష్యం): ప్రపంచ వ్యాప్తంగా క్యాన్సర్ వ్యాప్తి పెను సవాల్ గా మారిందని ఎపి వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. ఇప్పటి వరకు 17.5 శాతం కాన్సర్ కారణంగా మరణిస్తున్నారని తెలిపారు. 9 శాతం మరణాలు క్యాన్సర్ వాళ్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో



జరుగుతున్నాయి. ప్రజలకు సరైన అవగాహన లోపం, సరైనా టైంలో చికిత్స లేకపోవడంతో మరణాలు కొనసాగుతున్నాయి.. క్యాన్సర్ రోగానికి చికిత్స పోందితే నయం అవుతాయి.. కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు క్యాన్సర్ బాధితులను అదుకోవడానికి పెద్ద ఎత్తున చర్యలు తీసుకున్నామని మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు.ఇక, ఆంధప్రదేశ్ రాష్ట్రంలో క్యాన్సర్ బాధితులను గుర్తించే పక్రియ చేస్తున్నామని మంత్రి సత్య కుమార్ అన్నారు. సినీ నటులు కాన్సర్ అవగాహన కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతున్నాం.. ప్రజలు కూడా క్యాన్సర్ పరీక్షలను భయపడకుండా చేయించుకోవాలి.. అప్పుడు, ఈ క్యాన్సర్ అనే భూతాన్ని మన రాష్ట్రం నుంచి తరమి కొడతామని తెలిపారు. అలాగే, కేంద్రం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బ్జడెట్ పై అన్ని వర్గాల నుంచి విశేష స్పందన లభించింది అని చెప్పారు. ఈ బ్జడెట్ లో ప్రధాని మోడీ పేద, మధ్య తరగతి, రైతులకు న్యాయం జరిగేలా చూశారని మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడించారు.

# భవన నిర్మాణాల్లో సెల్ఫ్ డిక్లరేషన్

## 300 చదరపు మీటర్లు మించని నిర్మాణాలకు అనుమతి రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల

అమరావతి,ఫిబ్రవరి4(సాక్ష్యం): సెల్ఫ్ సర్టిఫికేషన్ స్కీమ్ కింద ఆంధ్రప్రదేశ్‌లో భవన నిర్మాణ అనుమతులపై రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పట్టణ ప్రాంత స్థానిక సంస్థలే ఇక నుంచి అనుమతులు ఇచ్చేలా మార్గదర్శకాలు జారీ చేసింది. సీఆర్‌డీఏ మినహా అన్ని చోట్లా అనుమతులు జారీ చేసే అధికారాన్ని అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల పరిధి నుంచి పట్టణ ప్రాంత స్థానిక సంస్థలకు బదిలీ చేస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. 300 చదరపు మీటర్లు మించని నిర్మాణాలకు స్వయంగా యజమానులే ప్లాన్ ధ్రువీకరించి దరఖాస్తు చేసేలా చట్టంలో మార్పులు చేశారు. ఆర్కిటెక్టులు, ఇంజినీర్లు, టౌన్‌ఎ÷-లానర్లు కూడా దరఖాస్తు చేసేలా అవకాశం కల్పిస్తూ మార్గదర్శకాలు విడుదల చేసింది.లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్‌లు కూడా ఇంటి ఎ÷-లాన్‌ను ధ్రువీకరించి అప్‌లోడ్ చేసే అవకాశం కల్పించింది. కేవలం నివాస భవనాలకు మాత్రమే ప్రభుత్వం ఈ వెసులుబాటు కల్పించింది. ఈ మేరకు పోర్టల్‌లో ఎ÷-లాన్ అప్‌లోడ్ చేసేందుకు నిబంధనలను సరళతరం చేసింది. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగాన్ని మరింతగా ప్రోత్సహించేందుకే భవన నిర్మాణ అనుమతులను సరళతరం చేస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా భవన నిర్మాణ అనుమతుల కోసం సెల్ఫ్ సర్టిఫికేషన్ పక్రియను ప్రవేశపెట్టారు. ఆన్‌లైన్ బిల్డింగ్ పర్మిషన్ సిస్టంలో ఎలాంటి ఉల్లంఘనలు చోటు చేసుకున్నా సంబంధిత భవనాల యజమానులపై కఠిన చర్యలు ఉంటాయని మార్గదర్శకాల్లో ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్ మార్గదర్శకాలు జారీ చేశారు.

# ఇది ప్రజాస్వామ్య ఓటమి

## టీటీడీ డిప్యూటీ మేయర్ ఎన్నికపై రోజా ఎమ్మెల్యే మండిపాటు

అమరావతి,ఫిబ్రవరి4(సాక్ష్యం) :తిరుపతి మున్సిప్ల డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో వైసీపీ ఓటమిపై రోజా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉప మేయర్ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి ఓటమిని ప్రజాస్వామ్య ఓటమిగా మాజీ మంత్రి ఆర్కే రోజా అభివర్ణించారు. తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డా. శిరీషని విధుల



నిర్వహణలో అవమానించారని ఆమె మండిపడ్డారు. తిరుపతి కార్పొరేషన్ సమావేశం లోపల జరుగుతుంటే బయట మేయర్ శిరీష ఆందోళన చేసే పరిస్థితి దేనికి సంకేతమని ప్రశ్నించారు. తిరుపతి ఎంపి గురుమూర్తి ప్రయాణిస్తున్న బస్సు పై దాడి చేశారని.. నిన్న బస్సులో బయలుదేరిన వైసీపీ కార్పొరేటర్లు ఇవాళ రాలేదన్నారు. మాతో నిన్న వచ్చి నేడు ఎన్నికల్లో మాకు వ్యతిరేకంగా ఓటు వేయడం నిన్న రాత్రి జరిగిన పరిణామాలకు కొనసాగింపు కాదా అని ప్రశ్నించారు. మున్సిపల్ కార్పొరేషన్ లో ఒక్క ఓటు ఉన్న టీడీపీ కార్పొరేటర్ తిరుపతి డిప్యూటీ మేయర్‌గా గెలిచారన్నారు. వైసీపీ విప్ జారీ చేసింది. రిటర్నింగ్ అధికారి మా సభ్యులు విప్ దిక్కరించిన కారణంగా కార్పొరేటర్లను అనర్హులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కానీ అవేమీ జరగలేదని, జరిగిన పరిస్థితిని గమనిస్తే తిరుపతిలో ఎన్నికలు ఎంత ప్రజాస్వామ్య బద్ధంగా జరిగాయో అందరికీ అర్థమవుతుందని ఆర్కే రోజా మండిపడ్డారు. మేము ఓడి గెలిచాం, టీడీపీ వాళ్లు గెలిచి ఓడిపోయారు. అంతిమంగా ఒకటే చెపుతున్నా.. ఇక్కడ మేం ఓడిపోలేదు.. వ్యవస్థల ఉదాసీన వైఖరి, అధికార దుర్వినియోగం తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో గెలిచాయని ఆర్కే రోజా స్పష్టం చేశారు. తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారితోపాటు రాష్ట్ర ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారు. సమయం వచ్చినప్పుడు వారే దీనికి సమాధానం చెపుతారని ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. వైసీపీ కార్పొరేటర్ లడ్డూ భాస్కర్ తరపున మేయర్ డాక్టర్ శిరీష, కార్పొరేటర్ రాధాకృష్ణ ప్రతిపాదించారు. టీడీపీ అభ్యర్థి మునికృష్ణ తరపున ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కార్పొరేటర్ అన్నె అనిత ప్రతిపాదన చేశారు. మంగళవారం ఉదయం నిర్వహించిన ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థికి 21 ఓట్లు పడగా... టీడీపీ అభ్యర్థి మునికృష్ణకు 26 ఓట్లు వచ్చాయి. దాంతో తిరుపతిలో ఏకైక టీడీపీ కార్పొరేటర్ గా ఉన్న ఆర్సీ మునికృష్ణ ఇప్పుడు తిరుపతి డిప్యూటీ మేయర్ గా విజయం సాధించారు.

# తిరుమలలో వైభవంగా రథసప్తమి

## స్వతవాహనసేవల్లో అనుగ్రహించిన శ్రీవారు

## శ్రీవారిని దర్శించుకున్న వేలాదిమంది భక్తులు

తిరుమల,ఫిబ్రవరి4(సాక్ష్యం): తిరుమలలో రథసప్తమి వేడుకలు వైభవంగా సాగాయి. దేవదేవుడిని దర్శించుకునేందుకు వేలాదిగా భక్తులు రతలి వచ్చారు. వామన సేవల్లో పాల్గొన్నారు. మాడవీధులు గోవింద నామస్మరణతో మారుమోగాయి. రథసప్తమి సందర్భంగా శ్రీనివాసుడు సప్తవాహనాల్లో భక్తులను అనుగ్రహించారు. సూర్యజయంతి సందర్భంగా సూర్యప్రభ వాహనంతో మొదలై చిన్నశేష, గరుడ, హనుమ, కల్పవృక్ష, సర్వభూపాల, చంద్రప్రభ వాహనాలపై ఒకేరోజు స్వామివారు అనుగ్రహించారు. అందుకే ఈ ఉత్సవాన్ని అర్ధ బ్రహ్మోత్సవం, మినీ బ్రహ్మోత్సవం, ఒకరోజు బ్రహ్మోత్సవంగా పిలుస్తుంటారు. సూర్యోదయం నుంచి చంద్రోదయం వరకు ఏడు వాహనాలపై స్వామివారిని వేంచేపు చేస్తారు. అత్యంత ప్రధానమైన రథసప్తమి వాహనసేవ సూర్యప్రభవాహనం. సర్వలోకాలకు చైతన్యాన్ని కలిగిస్తూ ఉదయించే శ్రీ సూర్య భగవానుడు తన ఉషారేఖలను ఉదయం 6.48 గంటలకు శ్రీవారి పాదాలపై ప్రసరింపచేశాడు. ఈ వాహన సేవను తిలకించేందుకు భక్తులు పోటెత్తారు. సూర్యుడు సకలరోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు, ప్రకృతికి చైతన్య ప్రదాత. ఈ వాహనంలో శ్రీవారి చుట్టూ ఉన్న సూర్యప్రభ సకల జీవుల చైతన్య ప్రభ. సూర్యప్రభ వాహనంలో ఉండే స్వామిని దర్శించుకుంటే సత్సంతాన సంపదలు, ఆయురారోగ్యాలు, భోగభాగ్యాలు సిద్ధిస్తాయి. సూర్యప్రభ వాహనం తర్వాత ఉదయం 9 నుంచి 10 గంటల వరకు చిన్న శేషవాహనంపై శ్రీవారి చిద్విలాసాన్ని చూసి తరించారు



భక్తులు. చిన్న శేషుడిని నాగలోకానికి రాజుగా భావిస్తారు. వైష్ణవ సంప్రదాయం అనుసరించి భగవంతుడు శేషి..ఈ ప్రపంచం శేషభూతం అని అర్థం. చిన్నశేష వాహనంపై శ్రీవారిని దర్శించుకుంటే కుటుంబ శ్రేయస్సు ఉంటుందని భక్తుల విశ్వాసంరథసప్తమి ఉత్సవాల్లో భాగంగా సూర్యప్రభ, చిన్న శేష వాహనం తర్వాత గరుడ వాహనంపై దర్శన మిచ్చారు మలయప్ప స్వామివారు. ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు గరుడవాహనంపై శ్రీవారిని దర్శించుకున్నారు భక్తులు. జ్ఞానవైరాగ్యానికి రూపం అయిన రెక్కలతో విహరించే గరుడుడిపై కొలువైన మలయప్పస్వామిని దర్శించుకుంటే సకలపాపాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం రథసప్తమి ఉత్సవాల్లో భాగంగా నాలుగో వాహనసేవ హనుమంత వాహనం. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 గంటల వరకూ మలయప్పస్వామి హనుమంతవాహనంపై మాడవీధుల్లో విహరించారు. భక్తులలో అగ్రగణ్యుడు అయిన ఆంజనేయుడు చతుర్వేద నిష్ణాతుడుగా, నవవ్యాకరణ పండితుడుగా, లంకాభీకరుడిగా ప్రసిద్ధి. హనుమంతవాహనంపై విహరించే మలయప్పస్వామి దర్శనం సకల భయాలను రూపుమాపి, ఆయురారోగ్యాలను ప్రసాదిస్తుంది. పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడవాహనం ద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజెబుతారు. అంతేగాక జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజెబుతున్నాడు. రథసప్తమి సందర్భంగా మంగళవారం మధ్యాహ్నం 2 నుండి 3 గంటల మధ్య చక్రస్నానం వైభవంగా జరిగింది.శ్రీ వరాహస్వామివారి ఆలయం వద్ద గల స్వామిపుష్కరిణిలో చక్రత్తాళ్వార్లకు పాలు, పెరుగు, నెయ్యి, తెనె, చందనంతో అర్చకులు అభిషేకం నిర్వహించారు.ఈ వాహన సేవల్లో ఇక్ష జె శ్యామల రావు, అదనపు ఇక్ష సిహెచ్ వెంకయ్య చౌదరి, ఏఇక్ష శ్రీ వి వీరబ్రహ్మం, పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ, పనబాక లక్ష్మి, నన్నపనేని సదాశివరావు, జి.భానుప్రకాష్ రెడ్డి, ఇంఛార్జి అ÷ూక్ష మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# ఎపిలో కులగణన సర్వే చేపట్టండి

## సర్వేతో తెలంగాణ ఆదర్శంగా నిలిచింది

## కూటమి సర్కార్‌కు షర్మిల డిమాండ్

విజయవాడ,ఫిబ్రవరి4(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కులగణన సర్వే చేపట్టాలని కూటమి ప్రభుత్వాన్ని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. తెలంగాణ తరహాలో నిర్ణయం తీసుకోవాలన్నారు. ఐదున్నర కోట్ల రాష్ట్ర జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్య ఎంతో తేల్చాలంటూ ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆమె సూచించారు. మంగళవారం విజయవాడలో షర్మిల విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఐదున్నర కోట్ల జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్య ఎంతో తేల్చాలన్నారు. అలాగే కుల వివక్షకు గురవుతున్న బలహీన వర్గాల ప్రజలు ఎంత మంది ఉన్నారో లెక్కలు తీయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మనమెంతో మనకంతా అన్నట్లుగా.. రాజకీయ, సామాజిక, విద్యా, ఉద్యోగాలలో వారి వాటా వారికి దక్కాల్సి ఉందని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అభిప్రాయపడ్డారు. జనాభా ప్రాతిపదికన న్యాయంగా రిజర్వేషన్లు అమలు కావాల్సి ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు కులగణన చేపట్టినా.. బీజేపీ దత్తపుత్రుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్.. ఆ సర్వే వివరాలు తొక్కిపెట్టారని వైఎస్ షర్మిల వ్యంగ్యంగా అన్నారు. ఆ వివరాలు బయటకు రాకుండా జాగ్రత్త పడ్డారంటూ మాజీ సీఎం వైఎస్ జగన్‌పై మండిపడ్డారు. బీజేపీ డైరెక్షన్‌లోనే సర్వే రిపోర్టు బయటకు పొక్కకుండా కుట్ర చేశారంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. ఇక ఓ వైపు దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తుంటే.. రిజర్వేషన్ల రద్దుకు కుట్ర అంటూ బీజేపీ తప్పు దారి పట్టించే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఉచ్చులో మీరు పడవద్దంటూ సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా వైఎస్ షర్మిల సూచించారు. వెంటనే ఏపీలో సైతం కులగణన సర్వే చేపట్టాలని.. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి సూచించారు. మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికే ఆదర్శమని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల అభివర్ణించారు. ఇదో చారిత్రాత్మక ఘట్టమన్నారు. ఈ సర్వే యావత్ భారతావనికి దిక్సూచి అని తెలిపారు. దేశ భవిష్యత్ కోసం రాహుల్ గాంధీ దూరదృష్టికి ఇదొక నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 56 శాతం బీసీలు, 17 శాతం ఎస్సీలు, 10 శాతం ఎస్టీలు ఉన్నారని.. అంటే దాదాపు 90 శాతం వెనుకబడిన, బలహీన వర్గాల ప్రజలే ఉ



ండటం విస్మయపరిచిన అంశమని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైతం ఇదే పరిస్థితి ఉంటుందని తాము నమ్ముతున్నామని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల పేర్కొన్నారు. ఈ ఏడాది జనవరిలో తెలంగాణ వ్యాప్తంగా కుల గణన సర్వే చేపట్టారు. ఆ సర్వే వివరాలను ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో సైతం కుల గణన సర్వే నిర్వహించాలని చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వాన్ని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

# ఘనంగా రథసప్తమి వేడుకలు

అమరావతి,ఫిబ్రవరి4(సాక్ష్యం): రథసప్తమి పర్వదినం సందర్భంగా శ్రీకాకుళం, అరసవెల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో మంగళవారం తెల్లవారుజామున వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వినయ్ చంద్ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు స్వామివారి నిజరూప దర్శనం చేసుకున్నారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. తెలుగు ప్రజలకు రథసప్తమి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారి రాష్ట్ర పండుగగా రథసప్తమి వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు జిల్లాపై ఉన్న అభిమానంతో ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. భక్తుల సౌకర్యార్థం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసామన్నారు. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు స్వామివారి నిజరూప దర్శనం భక్తులకు కల్పిస్తున్నారని, ఆదిత్యుడి దర్శనం కోసం సోమవారం రాత్రి నుంచే ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారని.. దీంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయన్నారు. మూడు రోజుల పాటు జరుగుతున్న ఉత్సవాలతో శ్రీకాకుళం పట్టణానికి కొత్త శోభ వచ్చిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఆరోగ్య ప్రదాత దర్శనం కోసం వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తున్నారన్నారు. ఆలయం అభివృద్ధికి చర్యలు చేపట్టామని, కేంద్ర ప్రభుత్వంతో చర్చించి అరసవెల్లి ఆలయాన్ని ప్రసాదం స్కీమ్‌లో చేరుస్తామని చెప్పారు. సూర్య భగవానుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రాచీన దేవాలయాలను కాపాడుకోవాలి అన్నదే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. శ్రీకాకుళం జిల్లా చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా కార్యక్రమం చేయాలనే ఆలోచనతో పకడ్బంధిగా చేశామని చెప్పారు.కాగా అరసవల్లి సూర్యనారాయణ స్వామి నిజరూప దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. ప్రభుత్వ చేసిన ఏర్పాట్లపై వారు ఆనందం వ్యక్తం చేశారు. స్వామివారిని గాయని మంగ్లీ, ఎమ్మెల్యేలు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, మామిడి గోవిందరావు తదితరులు దర్శించుకున్నారు. కాగా తిరుమలలో రథసప్తమి వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. రథసప్తమి సందర్భంగా మంగళవారం సప్త వాహనాలపై కోనేటిరాయుడు భక్తులకు దర్శనమివ్వనున్నారు. వాహనసేవలను తిలకించెందుకు వచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకొని టీటీడీ అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. గ్యాలరీలలో వేచి వుండే భక్తులు ఇబ్బందులు పడకుండా తిరు వీధుల్లోని గ్యాలరీల్లో జర్మన్ షెడ్లు ఏర్పాటు చేశారు. గ్యాలరీల్లో నిరంతరాయంగా భక్తులకు అన్నపానీయాల సరఫరాకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గ్యాలరీల్లోకి చేరుకోలేని భక్తులు.. వాహనసేవలను తిలకించేందుకు తిరుమాడ వీధులకు వెలుపల అధికారులు ఎల్‌ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేశారు.



# తిరుపతి డిప్యూటీ మేయర్‌గా ఆర్సీ మునికృష్ణ

## టీడీపీకి 26, వైసీపీకీ 21 ఓట్లు

అమరావతి,ఫిబ్రవరి4(సాక్ష్యం): తిరుపతి డిప్యూటీ మేయర్‌గా ఆర్సీ మునికృష్ణ ఎన్నికయ్యారు. తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా 26.. వైఎస్సార్‌సీపీకి 21 ఓట్లు పోలయ్యాయి. ఈ సందర్భంగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్ మాట్లాడుతూ డిప్యూటీ మేయర్ ఎన్నికలో కూటమి విజయం సాధిస్తుందని నిన్ననే చెప్పామని అనుకున్నది సాధించామని అన్నారు. నిన్న తమ కార్పొరేటర్లు నలుగురిని వైఎస్సార్‌సీపీ నేతలు అడ్డుకుని, కిడ్నాప్ చేశారని.. కిడ్నాప్ అయిన వారందరూ తిరిగి వచ్చేశారని తెలిపారు. మంగళవారం జరిగిన ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 26 ఓట్లతో విజయం సాధించిందన్నారు. వైఎస్సార్‌సీపీ నేతలు అడ్డదారిన గెలవాలని చూశారని.. దానిని తిప్పి కొట్టామని ఆరణి శ్రీనివాస్ చెప్పారు. శ్రీవారి ఆశీస్సులతో ఎన్డీయే కూటమి అభ్యర్థి మునికృష్ణ ఎన్నిక లాంఛనంగా గెలుపొందారని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం మునికృష్ణ మాట్లాడుతూ.. 26 మంది సభ్యులు తనకు ఓట్లు వేసి డిప్యూటీ మేయర్‌గా ఎన్నుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. తనకు ఓట్లు వేసి గెలిపించిన కార్పొరేటర్లకు, అండగా నిలిచిన ఎమ్మెల్యేకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అలాగే స్థానిక మంత్రి, తనకు మద్దతు తెలిపిన ఇతర నాయకులకు మనికృష్ణ ధన్యవాదాలు తెలిపారు. తిరుపతి అభివృద్ధికి కృషి చేస్తామని, కూటమి నేతలను కలుపుకుని తిరుపతిలో ఎక్కడా ఏ ఇబ్బంది లేకుండా అభివృద్ధి చేస్తామని చెప్పారు. కాగా తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నిక ఎంతో ఉత్కంఠభరితంగా జరిగింది. సోమవారం జరగాల్సిన ఎన్నిక వాయిదా పడింది. అలాగే



మంగళవారం కూడా ఏం జరుగుతుందో అన్న ఉత్కంఠ నెలకొంది. ప్రశాంతంగానే ఓటింగ్ జరిగింది. చివరికి కూటమి అభ్యర్థి గెలుపుతో కథ సుఖాంతమైంది. 47 మంది కార్పొరేటర్లు, ముగ్గురు ఎక్స్ అఫిషియో నెంబర్లు.. మొత్తం 50 మంది. అయితే ఓటింగ్‌లో 48 మంది పాల్గొన్నారు. ఇద్దరు అనారోగ్యంతో రాలేకపోయారు. దీంతో ఓటింగ్ నిర్వహించిన ఎన్నికల అధికారి ముందు వైఎస్సార్‌సీపీ వాళ్లు చేతులెత్తాలని కోరగా 21 మంది చేతులెత్తారు. తర్వాత కూటమి నేతలు 26 మంది చేతులెత్తారు. దీంతో కూటమి అభ్యర్థి మునికృష్ణ డిప్యూటీ మేయర్‌గా గెలుపొందినట్లు అధికారి ప్రకటించారు. కాగా డిప్యూటీ మేయర్ ఎన్నిక సోమవారం జరగాల్సి ఉంది. కోరం లేక ఎన్నికను అధికారులు వాయిదా వేశారు. ఆదివారం రాత్రి నుంచి తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నికపై హై డ్రామా కొనసాగింది. ఆదివారం రాత్రి టీడీపీ శిబిరంపై వైఎస్సార్‌సీపీ నేతలు దౌర్జన్యానికి దిగారు. కార్పొరేటర్‌ను వైఎస్సార్‌సీపీ నేత భూమన లాక్కెళ్లినట్లు టీడీపీ నేతలు ఆరోపించారు. కోరం 25 మంది ఉండాలి. అయితే 22 మంది మాత్రమే ఉన్నారు. దీంతో అధికారులు ఎన్నికల నిబంధనల మేరకు ఎన్నికను మంగళవారం నాటికి వాయిదా వేశారు. దీంతో మంగళవారం గట్టి బందోబస్తు మధ్య డిప్యూటీ మేయర్ ఎన్నిక నిర్వహించారు. మరోవైపు తిరుపతిలో వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లు తిరుగుబాటు చేశారు. కొంతమంది కూటమిలో చేరారు. పాలనలో తమకు స్వేచ్ఛలేదని కూటమిలో చేరడంవల్ల తమకు గౌరవం పెరిగిందని కార్పొరేటర్లు అన్నారు.

# మూడు శాసనసభా కమిటీలకు ఛైర్మన్ల నియామకం

## ఉత్తర్వులు జారీచేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

అమరావతి,ఫిబ్రవరి4(సాక్ష్యం): ఏపీ శాసన వ్యవస్థలో ఫైనాన్షియల్ కమిటీలను నియమిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ, అంచనాల కమిటీల ఛైర్మన్‌లను అధికారికంగా ప్రకటిస్తూ నోటిఫికేషన్ ఇచ్చారు. ప్రజాపద్దుల సంఘం ఛైర్మన్‌గా పులవర్తి రామాంజనేయులు, పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ కమిటీ ఛైర్మన్‌గా కూన రవికుమార్, అంచనాల కమిటీ ఛైర్మన్‌గా వేగుళ్ల జోగేశ్వరరావు నియామకాన్ని ఆమోదిస్తున్నట్టు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. మూడు ÷నాన్షియల్ కమిటీలకు ఛైర్మన్‌లను నియమిస్తూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు నోటిఫికేషన్ జారీ చేశారు. ÷నాన్షియల్ కమిటీల నియామకం పూర్తైనట్టు స్పీకర్ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. 175 మంది శాసనసభ్యుల నుంచి 9 మంది చొప్పున, 58 మంది శాసనమండలి సభ్యుల నుంచి ముగ్గురు చొప్పున మూడు కమిటీల్లో నియమించారు.



# 9000 పరుగులు పూర్తి చేసిన ఆండ్రీ రస్సెల్

ప్రస్తుతం, టెస్ట్, వన్డేల కంటే ఎక్కువ టీ20 క్రికెట్ జరుగుతోంది. చాలా మంది అభిమానులు కూడా ఈ ఫార్మాట్ చూడటానికి ఇష్టపడుతున్నారు. అందుకే ఇప్పుడు చాలా దేశాలలో ప్రైవేట్ టీ20 టోర్నమెంట్లు జరుగుతున్నాయి. టీ20 క్రికెట్‌లో ఒకదాని తర్వాత ఒకటి భారీ రికార్డులు నమోదవడానికి ఇది కూడా ఒక పెద్ద కారణం. ఇటీవల కేకేఆర్ స్టార్ ఆటగాడు ఆండ్రీ రస్సెల్ తన పేరు మీద ఒక భారీ రికార్డును నమోదు చేసుకున్నాడు. నిజానికి, టీ20 క్రికెట్‌లో అతి తక్కువ బంతుల్లో 9 వేల పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా రస్సెల్ నిలిచాడు. దుబాయ్‌లో జరుగుతున్న అంతర్జాతీయ టీ20 లీగ్‌లోని 27వ మ్యాచ్‌లో ఆడుతున్నప్పుడు అతను ఈ ఘనతను సాధించాడు. టీ20 క్రికెట్‌లో అతి తక్కువ బంతుల్లో 9 వేల పరుగులు పూర్తి చేసిన వారిలో ఆండ్రీ రస్సెల్ ముందంజలో ఉన్నాడు. ఈ మైలురాయిని సాధించడానికి ఈ తుఫాన్ కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ 5321 బంతులను ఎదుర్కొన్నాడు. రస్సెల్ ఇప్పటివరకు ఆడిన 538 టీ20 మ్యాచ్‌ల్లో 26 కంటే ఎక్కువ సగటుతో 9008 పరుగులు చేశాడు. ఇందులో అతను 2 సెంచరీలు, 21 అర్ధ సెంచరీలు చేశాడు. ఈ జాబితాలో ఆస్ట్రేలియా స్టార్ బ్యాట్స్‌మన్ గ్లెన్ మాక్స్‌వెల్ రెండవ స్థానంలో ఉన్నాడు. మాక్స్వెల్ టీ20 ఫార్మాట్‌లో అత్యంత ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్‌లలో ఒకడిగా పేరుగాంచాడు. అతను ప్రపంచవ్యాప్తంగా వివిధ టీ20 లీగ్‌లలో నిరంతరం ఆడుతున్నాడు. టీ20 క్రికెట్‌లో 9000 పరుగుల మైలురాయిని దాటడానికి మాక్స్‌వెల్ 5915 బంతులు తీసుకున్నాడు. మాక్స్వెల్ ఇప్పటివరకు ఆడిన 459 మ్యాచ్‌ల్లో 10 వేలకు పైగా పరుగులు సాధించాడు.

# ఆటగాళ్లు చాలా కాలం నుంచి కలిసి క్రికెట్ ఆడుతున్నారు

## సవాళ్లను అధిగమించడానికి టీమిండియా సిద్ధంగా ఉంది
## ఫలితాలు అనుకూలంగా మారితే పరిస్థితులు మారుతాయి
## డ్రెస్సింగ్ రూమ్ రూమర్స్‌పై గంభీర్ కీలక వ్యాఖ్యలు

బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో టీమ్‌ఇండియా డ్రెస్సింగ్ రూమ్‌లో ఉద్రిక్త వాతావరణం నెలకొందని గతంలో వార్తలు వచ్చాయి. సెలక్షన్ కమిటీ, కెప్టెన్ రోహిత్ శర్మతో హెచ్ కోచ్ గంభీర్‌కు విభేదాలు వచ్చినట్లు ఊహాగానాలు వెలువడ్డాయి. బోర్డర్-గావస్కర్ ట్రోఫీని టీమ్ ఇండియా ఓడిపోవడం వల్ల ఈ వార్తలకు మరింత బలం చేకూరినట్లైంది. అయితే ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదో టీ20లో టీమ్ ఇండియా గెలిచిన అనంతరం గంభీర్ ఈ విషయల గురించి క్లారిటీ ఇచ్చారు. "టీమ్‌ఇండియా ఆటగాళ్లు చాలా కాలం నుంచి కలిసి క్రికెట్ ఆడుతున్నారు. నెల క్రితం టీమ్‌ఇండియా గురించి రెండు పుకార్లు వచ్చాయి. భారత క్రికెట్ అంటే అదే. పరిస్థితులు బాగాలేనప్పుడు డ్రెస్సింగ్ రూమ్‌లో జరిగే చాలా విషయాలు బయటకు వస్తాయి. ఫలితాలు అనుకూలంగా మారితే



పరిస్థితులు మారుతాయి." అని గంభీర్ వ్యాఖ్యానించాడు. హై-రిస్క్, హై -రివార్డ్ విధానాన్ని అనుసరించి టీ20 మ్యాచ్‌ల్లో ఎదురయ్యే సవాళ్లను అధిగమించడానికి తమ జట్టు సిద్ధంగా ఉందని టీమ్‌ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ వెల్లడించాడు. ప్రస్తుతం టీ20 ఫార్మాట్ లో క్రమం తప్పకుండా 250-260 రన్స్ సాధించడమే తమ లక్ష్యమని తెలిపాడు. ఈ ఆటలో తాము ఓడిపోతామని భయపడకూడదని అనుకుంటున్నామని పేర్కొన్నాడు. "మేం హై-రిస్క్, హై -రివార్డ్ క్రికెట్ ఆడాలనుకుంటున్నాం. మా టీమ్‌లోని ప్లేయర్లు దీన్ని బాగా ఒంటపట్టించుకున్నారు. మేం క్రమం తప్పకుండా 250-260 రన్స్ చేయాలని భావిస్తున్నాము. అలా చేసే ప్రయత్నంలో మా జట్టు కొన్నిసార్లు 120-130 స్కోర్లకే ఆలౌట్ అయ్యే ప్రమాదం కూడా ఉంటుంది. టీ20 క్రికెట్ అంటే ఇదే. మనం అలాంటి హై-రిస్క్ క్రికెట్ ఆడకపోతే పెద్ద టోర్నీల్లో విజయాలు దక్కవు. " అని హెడ్ కోచ్ గంభీర్ వ్యాఖ్యానించాడు. మరోవైపు టీమ్ ఇండియా సరైన మార్గంలోనే ఉందని తాను అనుకుంటున్నానట్లు గంభీర్ తెలిపాడు. మెగా టోర్నీల్లోనూ ఇలాంటి నిర్భయమైన ఆటను కొనసాగించాలని అభిప్రాయపడ్డాడు. ఏదైనా కోల్పోతామని అస్సలు భయపడకూడదని వ్యాఖ్యానించాడు. అలాగే ఐదో టీ20 సెంచరీ బాదిన అభిషేక్ శర్మపై గౌతమ్ గంభీర్ ప్రసంసలు కురిపించాడు.



# వన్డే జట్టులోకి వరుణ్ చక్రవర్తి!

## తొలి వన్డేలో బరిలోకి దిగే అవకాశాలు

**టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తికి ప్రమోషన్ దక్కినట్లు తెలుస్తోంది. ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో సంచలన బౌలింగ్ ప్రదర్శన కనబర్చిన వరుణ్ చక్రవర్తి 14 వికెట్లతో ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచిన విషయం తెలిసిందే. అతని బౌలింగ్‌ను ఆడేందుకు ఇంగ్లండ్ బ్యాటర్లు తడబడటంతో వన్డే జట్టులోకి తీసుకోవాలనే డిమాండ్ వ్యక్తమైంది. రవిచంద్రన్ అశ్విన్ వంటి మాజీ క్రికెటర్లు వరుణ్ చక్రవర్తిని ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌తో పాటు ఛాంపియన్స్ ట్రోఫీ కూడా ఆడించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే టీమిండియా మేనేజ్‌మెంట్ వరుణ్ చక్రవర్తిని భారత జట్టులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.**

నాగ్‌పూర్ వేదికగా జరగనున్న తొలి వన్డేలో వరుణ్ చక్రవర్తి బరిలోకి దిగే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం వరుణ్ చక్రవర్తి భారత వన్డే జట్టుతో నాగ్‌పూర్‌లోనే ఉన్నట్లు ఓ ప్రముఖ ఛానెల్ జర్నలిస్ట్ తెలిపాడు. అయితే అతన్ని జట్టులోకి తీసుకున్నారా? లేదా? అనేదానిపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. కానీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఆడించాలనే ఉద్దేశంతోనే వరుణ్ చక్రవర్తిని భారత వన్డే జట్టులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై బీసీసీఐతో పాటు టీమిండియా మేనేజ్‌మెంట్ అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా వరుణ్ చక్రవర్తి గురించి మాట్లాడిన అశ్విన్.. అతనిపై ప్రశంసల జల్లు కురిపించాడు. వరుణ్ చక్రవర్తిని భారత వన్డే టీమ్‌లోకి తీసుకోవాలని సలహా ఇచ్చాడు. ఇప్పటి వరకు వన్డే క్రికెట్ ఆడని వరుణ్ చక్రవర్తిని ముందుగా ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ఆడించాలన్నాడు. ఓ పేసర్‌ను తప్పించి మరీ వరుణ్ చక్రవర్తిని తీసుకోవాలని సెలెక్టర్లను కోరాడు. 'వరుణ్ చక్రవర్తి ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో ఉండాలా? వద్దా? అనేది మాట్లాడుకుందాం. వరుణ్ చక్రవర్తి ఛాంపియన్స్ ట్రోఫీ ఆడేందుకు అవకాశం ఉందని అనుకుంటున్నా. ఎందుకంటే ఈ టోర్నీ బరిలో నిలిచే జట్లు ప్రొవిజనల్ టీమ్స్‌ను మాత్రమే ప్రకటించాయి. మార్పులు చేర్పులకు ఇంకా అవకాశం ఉంది. కాబట్టి వరుణ్ చక్రవర్తిని తీసుకునేందుకు ఛాన్స్ ఉంది. ఈ టోర్నీ కోసం ఎంపిక చేసిన భారత జట్టును గమనిస్తే.. ఒక పేసర్‌ను తప్పించి ఎక్స్‌ట్రా స్పిన్నర్‌గా వరుణ్ చక్రవర్తిని తీసుకునే అవకాశం ఉంది. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌లోనూ వరుణ్ చక్రవర్తిని ఆడించాలి. అతన్ని నేరుగా ఛాంపియన్స్ ట్రోఫీ ఆడించడం అంత సులువైన పనికాదు. అతను ఇప్పటి వరకు వన్డే క్రికెట్ ఆడలేదు. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌లో వరుణ్ చక్రవర్తికి అవకాశం ఇస్తారని అనుకుంటున్నా. ఈ సిరీస్‌లో ఆడించకుంటే అతను ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపికవ్వడం కష్టమే. ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డు అందుకున్న వరుణ్ చక్రవర్తిని అభినందిస్తున్నా. ప్రస్తుతం అంతర్జాతీయ టీ20ల్లో అతనే చక్రవర్తి. అతను మరింత ఎదగాలని కోరుకుంటున్నా.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు.

# గుకేశ్ పై 2-1తో టై బ్రేక్ లో ప్రజ్ఞానంద విజయం

## టాటా స్టీల్ చెస్ మాస్టర్ టోర్నీ ప్రజ్ఞానంద కైవసం

ప్రతిష్ఠాత్మక టాటా స్టీల్ చెస్ మాస్టర్ టోర్నీని ప్రజ్ఞానంద కైవసం చేసుకున్నాడు. తాజాగా జరిగిన పోటీలో ప్రపంచ చాంపియన్ గుకేశ్ పై 2-1తో టై బ్రేక్ లో విజయం సాధించాడు. దీంతో విశ్వనాథన్ ఆనంద్ తర్వాత ఈ టోర్నీ గెలిచిన భారతీయునిగా రికార్డుల్లోకి ఎక్కాడు. ఇటీవలే ప్రపంచ చాంపియన్షిప్ గెలిచిన గుకేశ్.. ఈ టోర్నీలో మాత్రం సత్తా చాటలేకపోయాడు. నిజానికి లీగ్ దశ ముగిసేసరికి ఇరువురు 8.5 పాయింట్లతో టాప్ ప్లేస్ లో నిలిచారు. దీంతో ఇరువురి మధ్య టై బ్రేక్ అనివార్యమైంది. అంతకుముందు తమ చివరి గేమ్ అయిన 13వ గేమ్ లో ప్రజ్ఞానంద, గుకేశ్ ఓడిపోయారు. తెలుగు ప్లేయర్ అర్జున్ ఎరిగైసి చేతిలో గుకేశ్, జర్మనీకి చెందిన విన్సెంట్ కీమర్ చేతిలో ప్రజ్ఞానంద పరాజయం పాలయ్యారు. ప్రజ్ఞానంద, గుకేశ్ టాప్ లో ఉండటంతో ఇరువురి మధ్య విజేతను తేల్చడానికి టై బ్రేక్ ను నిర్వహించారు. ఇక టైబ్రేక్ లో ఇరువురు ప్లేయర్లు సర్వశక్తులు ఒడ్డి పోరాడారు. అయితే చకచకా పావులు కదిపిన ప్రజ్ఞానంద తొలి గేమ్ ను కైవసం చేసుకున్నాడు. ఇక రెండో గేమ్ లో తేరుకున్న గుకేశ్.. కీలకదశలో సత్తా చాటి మ్యాచ్ ను సమం చేశాడు. మ్యాచ్ ను నిర్ణయించే మూడో గేమ్ లో కీలకదశలో గుకేశ్ తడబడటంతో ప్రజ్ఞానందకు విజయం ఖాయమైంది. దీంతో తొలిసారి ఈ టైటిల్ ను ప్రజ్ఞానంద గెలిచాడు. గతంలో టోర్నీని గెలవాలని బలంగా భావించానని, అయితే ఈక్రమంలో ఒత్తిడికి గురికాలేదని చెప్పుకొచ్చాడు.




2003, 2004, 2006లో మూడుసార్లు ఆనంద్ ఈ టోర్నీని గెలిచాడు. అంతకుముందు హూగేవెన్స్ టోర్నీని కూడా 1989, 1998లో ఆనంద్ గెలిచాడు. మ్యాచ్ గెలిచాక ప్రజ్ఞానంద ఆనందం వ్యక్తం చేశాడు. 13వ గేమ్ లో విన్సెంట్ పై స్థాయికి తగ్గ ఆటతీరును ప్రదర్శించలేకపోయానని పేర్కొన్నాడు. అయితే గుకేశ్ ను ఓడించి, తనకు టై బ్రేక్ లో అవకాశం కల్పించిన తెలుగు ప్లేయర్ అర్జున్ కు ఈ సందర్భంగా ప్రజ్ఞానంద థాంక్స్ చెప్పాడు. ఎట్టకేలకు ఈ టోర్నీని గెలుపొందడం సంతోషంగా ఉందని 19 ఏళ్ల ప్రజ్ఞానంద పేర్కొన్నాడు. నిజానికి ఈ ఇక చెస్ మాస్టర్స్ టోర్నీలో ఓడిపోవడంతో గుకేశ్ భావోద్వేగానికి గురయ్యాడు. చిన్నపిల్లాడిలా కన్నీళ్లు పెట్టుకున్నాడు. తాజాగా ఈ వీడియో సోషల్ మీడియాలో వైరలైంది. నిజానికి ఈ టోర్నీలో వరుసగా రెండో సారి టై బ్రేకర్ లో ఓడిపోయాడు. గతేడాది చైనాకు చెందిన వీ యీ తో టాప్ ప్లేస్ లో నిలవడంతో ఇద్దరి మధ్య టైబ్రేకర్ నిర్వహించారు. అందులో కూడా గుకేశ్ పరాజయం పాలయ్యాడు. ఇటీవలే ప్రపంచ చెస్ చాంపియన్షిప్ గెలుచుకుని టాక్ ఆఫ్ ద టౌన్ గా మారిన గుకేశ్ కు ఈ టోర్నీ మాత్రం అందని ద్రాక్ష పుల్లన అన్న చందంగా మారింది.

# విరాట్ వికెట్‌ను అలా తీయమని బస్సు డ్రైవర్ సలహా ఇచ్చారు

## రైల్వేస్ ప్లేయర్ హిమాన్షు సంఘ్వాన్

గత కొంతకాలంగా పేలవ ఫామ్‌తో కొనసాగుతోన్న టీమ్‌ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి మునపటిలా మారేందుకు రంజీ బాట పట్టాడు. దేశవాళీ టోర్నీల్లో జోరు అందుకునేందుకు సుమారు 12 ఏళ్ల తర్వాత బరిలోకి దిగాడు. అయితే తాజాగా రైల్వేస్‌తో జరిగిన మ్యాచ్‌లో



దిల్లీ జట్టు ఇన్నింగ్స్ తేడాతో ఘన విజయాన్ని ఖాతాలో వేసుకుంది. అయితే ఒకే ఒక్క ఇన్నింగ్స్ ఆడిన కోహ్లి మాత్రం ఆరు పరుగులకే ఔటయ్యాడు. రైల్వేస్ యంగ్ బౌలర్ హిమాన్షు సంఘ్వాన్ చేతిలో క్లీన్‌బౌల్డ్ అయ్యి పెవిలియన్ బాట పట్టాడు. ఇలా కోహ్లి వికెట్ తీయడం వల్ల రైల్వేస్ ప్లేయర్ హిమాన్షు సంఘ్వాన్ ఒక్కసారిగా పాపులరైపోయాడు. తను అతడ్ని ఔట్ చేసిన తీరు గురించి క్రీడాభిమానులు నెట్టింట తెగ మాట్లాడుకుంటున్నారు. అయితే, విరాట్ వికెట్‌ను ఎలా తీయాలన్న విషయాన్ని తమ జట్టు బస్సు డ్రైవర్ వివరించారని పేర్కొన్నాడు. అతడు 5వ స్టంప్‌లైన్‌లో బౌలింగ్ చేయాలని సూచించినట్లు పేర్కొన్నాడు.

అయితే బస్సు డ్రైవర్ ఇలా చెప్పడం చూసి తను ఒక్కసారిగా షాకయ్యారని కోహ్లి బలహీనతలపైనే కాకుండా తన బలాలపై దృష్టిపెట్టి బౌలింగ్ చేసినట్లు హిమాన్షు వివరించాడు. కోహ్లి కొంతకాలంగా ఆఫ్‌సైడ్ ఆవల పడిన బంతులను ఆడటంలో ఇబ్బంది పడుతున్నాడనే విషయం తెలిసిందే. "ఈ మ్యాచ్‌కు ముందు దిల్లీ జట్టులో విరాట్ కోహ్లి, రిషభ్ పంత్ ఆడుతున్నారని మాకు చెప్పారు. అయితే ఈ మ్యాచ్‌లో పంత్ ఆడలేదు. అంతేకాకుండా మ్యాచ్ లైవ్ టెలికాస్ట్ అవుతోందని కూడా ఆ టైమ్‌లో మాకు తెలీదు. తర్వాతనే మాకు అసలు విషయం తెలిసింది. రైల్వేస్ పేస్ టీమ్ బాధ్యతలు నేను తీసుకున్నాను. క్రమశిక్షణతో బౌలింగ్ చేయాలని మాకు కోచ్‌లు ఎప్పుడో సూచించారు. ఇక కోహ్లి వికెట్‌ను నేనే తీస్తానని టీమ్‌లోని ప్రతిఒక్కరూ చెప్పారు. అయితే మా బస్సు డ్రైవర్ కూడా కోహ్లికి నాలుగు లేదా ఐదో స్టంప్ లైన్‌లోనే బౌలింగ్ చేయాలని సూచించాడు. కానీ, నాపై నాకు పూర్తి నమ్మకం ఉంది. అవతలి వాళ్ల బలహీనతలపైన కాకుండా నా బలంపై నేను ఫోకస్ చేయాలనుకున్నాను. అలాగే బౌలింగ్ చేసి మరీ కోహ్లిని ఔట్ చేశాను" అని సంఘ్వాన్ పేర్కొన్నాడు. " నేను విరాట్‌ను ఔట్ చేయడానికి స్పెషల్‌గా ఏం ప్లాన్ చేయలేదు. ఇన్నింగ్స్ అయిపోయిన తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్తున్న టైమ్‌లో కోహ్లిని కలిసి మాట్లాడాను. ఆయన నన్ను బాగా బౌలింగ్ చేశావని కోహ్లి అభినందించారు. లంచ్ బ్రేక్‌లో ఫొటోలు దిగుతానని చెప్పాను. అందుకే తనను ఔట్ చేసిన బంతి తీసుకొని మరీ దిల్లీ డ్రెస్సింగ్ రూమ్‌లో కోహ్లితో ఫొటో దిగాను" అని హిమాన్షు కోహ్లి ఔట్ గురించి చెప్పుకొచ్చాడు.




# జాక్వెస్ కల్లీస్ ఆల్‌టైమ్ గ్రేటెస్ట్ క్రికెటర్

ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ ప్రపంచంలోనే అత్యుత్తమ క్రికెటర్ ఎవరా? అని ప్రశ్నిస్తే ఎక్కువ మంది టీమిండియా దిగ్గజం, క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ పేరు చెబుతారు. ఇంకొందరు విరాట్ కోహ్లి, వీవీ రిచర్డ్స్, గ్యారీ సోబర్స్, ముత్తయ్య మురళీధరన్ వంటి దిగ్గజాల పేర్లను సూచిస్తారు. కానీ, ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ మాత్రం కొత్త పేరును సూచించాడు. సౌతాఫ్రికా దిగ్గజ ఆల్‌రౌండర్ జాక్వెస్ కల్లీస్ ఆల్‌టైమ్ గ్రేటెస్ట్ క్రికెటర్ అని పేర్కొన్నాడు. 'జాక్వెస్ కల్లిస్ ఆల్‌టైమ్ గ్రేటెస్ట్ క్రికెటర్. మిగతా వారి గురించి నాకు తెలియదు. నా దృష్టిలో మాత్రం కల్లిస్ అత్యుత్తమ క్రికెటర్. టెస్ట్‌ల్లో 13 వేల పరుగులతో పాటు 45 సెంచరీలు, 300 వికెట్లు తీసాడు. మిగతా వారంతా తమ కెరీర్‌లో బ్యాటింగ్ లేదా బౌలింగ్‌లో మాత్రమే అత్యుత్తమ గణంకాలు నమోదు చేశారు. కానీ కల్లిస్‌లా అత్యుత్తమ ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబర్చలేదు. కల్లిస్ ఫీల్డింగ్ కూడా అసాధారణం. స్లిప్స్‌లో అతను అసాధారణ ఫీల్డర్. కానీ అతనికి రావాల్సిన గుర్తింపు రాలేదు. ఎందుకంటే కల్లిస్ వ్యక్తితత్వం భిన్నంగా ఉంటుంది. అతను ఎక్కువగా మాట్లాడాడు. దాంతో అతన్ని మీడియా ఎక్కువగా హైలైట్ చేయలేదు.'అని రికీ పాంటింగ్ చెప్పుకొచ్చాడు. జాక్వస్ కల్లీస్ 19 ఏళ్ల తన సుదీర్ఘ కెరీర్‌లో సౌతాఫ్రికా తరపున 166 టెస్ట్‌లు, 328 వన్డేలు ఆడాడు. టెస్ట్‌ల్లో 13289 పరుగులు చేశాడు. టెస్ట్‌ల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో సచిన్(15,291), రికీ పాంటింగ్(13,378) తర్వాతి స్థానంలో నిలిచాడు. వన్డేల్లోనూ 11,579 పరుగులు నమోదు చేశాడు. 519 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 338 క్యాచ్‌లు అందుకున్నాడు.

# ఇంగ్లాండ్‌తో తొలి వన్డే నుంచి జడ్డు అవుట్?!

ఫిబ్రవరి 6 నుంచి నాగ్‌పూర్‌లో ఇంగ్లాండ్‌తో జరిగే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను భారత్ ప్రారంభించనుంది. తొలి వన్డేకు టీమిండియా ప్లేయింగ్ 11 గురించి కీలక చర్చలు జరుగుతున్నాయి. ఇదిలా ఉండగా, భారత మాజీ ఆటగాడు, క్రికెట్ నిపుణుడు ఆకాష్ చోప్రా తొలి వన్డేకు టీం ఇండియా స్పిన్నర్లకు అవకాశం ఉందని తెలిపాడు. ఇంగ్లాండ్‌తో జరిగే సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో ఆల్ రౌండర్ రవీంద్ర జడేజాకు స్థానం లభించకపోవచ్చని చోప్రా అభిప్రాయపడ్డాడు. ఇంగ్లాండ్‌తో జరిగే వన్డే సిరీస్, తదుపరి ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారతదేశం అనేక స్పిన్ ఎంపికలను ఎంచుకుంది. రవీంద్ర జడేజాతో పాటు అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్ కూడా జట్టులో ఉన్నారు. ఇటువంటి పరిస్థితిలో, ఏ ఆటగాళ్ళకు స్పిన్నర్‌గా స్థానం లభిస్తుందో ఊహించడం కొంచెం కష్టం. తన యూట్యూబ్ ఛానెల్‌లో షేర్ చేసిన వీడియోలో, ఆకాష్ చోప్రా మాట్లాడుతూ.. "ఈ జట్టు ప్రస్తుతం బ్యాటింగ్‌లో అంత నమ్మకంగా లేదు. కాబట్టి, 8వ స్థానంలో 100 శాతం బ్యాట్స్‌మన్‌ను కనుగొంటారని నేను అనుకుంటున్నాను. ఒక బౌలర్ రాజీ పడాల్సి ఉంటుంది. ముగ్గురు ఫింగర్-స్పిన్ ఆల్ రౌండర్లలో, ఇద్దరు మిగిలి ఉన్నారు. ఇందులో అక్షర్ ముందుగా వస్తాడని నేను అనుకుంటున్నాను. వాషింగ్టన్ సుందర్ రెండవ స్థానంలో ఉంటాడు. అలాగే, కుల్దీప్ యాదవ్ రూపంలో మణికట్టు స్పిన్నర్, ఆపై ఇద్దరు ఫాస్ట్ బౌలర్లు ఉంటారు. అయితే, జడ్డుకు బహుశా చోటు ఉండకపోవచ్చు అని నేను అనుకుంటున్నాను" అంటూ తెలిపాడు. గత కొంతకాలంగా రవీంద్ర జడేజా వన్డేల్లో అంత బాగా రాణించడం లేదని, ముఖ్యంగా బ్యాటింగ్‌లో అతను నిరాశపరిచిన సంగతి తెలిసిందే. జడేజా తన చివరి వన్డేను 2023 ప్రపంచ కప్‌లో ఆడాడు. తదనంతరం, గత సంవత్సరం శ్రీలంకలో జరిగిన వన్డే సిరీస్ నుంచి అతనికి విశ్రాంతి ఇచ్చారు. అక్షర్ పటేల్‌కు ప్రాధాన్యత ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇలాంటి పరిస్థితిలో, ఛాంపియన్స్ ట్రోఫీని దృష్టిలో ఉంచుకుని టీం ఇండియా జడ్డును విస్మరిస్తుందో లేదో చూడాలి. ఎందుకంటే అతనికి చాలా అనుభవం ఉంది.



# 'శబ్దం' ఫిబ్రవరి 28న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్

'వైశాలి'తో సూపర్‌హిట్‌ని అందించిన హీరో ఆది పినిశెట్టి, దర్శకుడు అరివళగన్‌లు రెండోసారి మరో ఇంట్రస్టింగ్ సూపర్‌నేచురల్ క్రైమ్ థ్రిల్లర్ 'శబ్దం' కోసం చేతులు కలిపారు. 7G ఫిల్మ్స్ శివ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ పోస్టర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజా మేకర్స్ 'శబ్దం' రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. ఈ చిత్రం ఫిబ్రవరి 28, 2025న తెలుగు, తమిళం, కన్నడ హిందీ భాషలలో ఒకేసారి ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల అవుతుందని మేకర్స్ అఫీషియల్ గా ప్రకటించారు. 'వైశాలి'లో 'వాటర్' హారర్ ఎలిమెంట్ తో అందరినీ ఆకట్టుకున్న దర్శకుడు అరివజగన్ ఈ సినిమాలో 'సౌండ్' అనే సూపర్ నేచురల్ ఫ్యాక్టర్‌గా ఉపయోగించారు. లక్ష్మీ మీనన్ ఈ సినిమాలో హీరోయిన్. సిమ్రాన్, లైలా, రెడిన్ కింగ్స్లీ, ఎంఎస్ భాస్కర్, రాజీవ్ మీనన్ వంటి ప్రముఖ నటులు ఈ చిత్రంలో నటిస్తున్నారు. 7G ఫిల్మ్స్ శివ తమిళ చిత్ర పరిశ్రమలో 225 కి



పైగా చిత్రాలను పంపిణీ చేసి ద్రౌపతి, రుద్ర తాండవం వంటి చిత్రాలను సహ నిర్మాతగా చేయడం ద్వారా ప్రముఖ స్థానాన్ని కలిగి వుంది. ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని నిర్మించడం ద్వారా ఆయన ఇప్పుడు నిర్మాతగా తన ప్రయాణాన్ని ప్రారంభించారు. ఇది ఇప్పటివరకు ఆది కెరీర్‌లో మొదటి భారీ బడ్జెట్ చిత్రం. ఈ చిత్రం అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించబడింది, ప్రేక్షకులకు 'హారర్' స్టయిల్ లో కొత్త తరహా సినిమా అనుభవాన్ని అందిస్తుంది. సంగీత దర్శకుడు తమన్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందించారు, ఈ సినిమా 'సౌండ్' ఆధారంగా రూపొందినందున, ఈ చిత్రానికి అవుట్ స్టాండింగ్ ఆడియోగ్రఫీని టి ఉదయ్ కుమార్ సమకూర్చారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులుతుది దశకు చేరుకునాయి. ప్రేక్షకులు గొప్ప సినిమాటిక్ అనుభవాన్ని పొందేలా విజువల్ ఎఫెక్ట్స్, సౌండ్ ఎఫెక్ట్స్ ఉండబోతున్నాయి. ఈ చిత్రం N సినిమాస్ ద్వారా ఆంధ్ర & తెలంగాణలో గ్రాండ్ గా రిలీజ్ కానుంది.

తారాగణం: ఆది పినిశెట్టి, సిమ్రాన్, లైలా, లక్ష్మీ మీనన్, రెడిన్ కింగ్స్లీ, ఎం.ఎస్. భాస్కర్, రాజీవ్ మీనన్

## 'కాంత' ఇంటెన్స్ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్

రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా, దుల్కర్ సల్మాన్ వేఫేరర్ ఫిల్మ్స్,ప్ర



ఖ్యాత సురేష్ ప్రొడక్షన్స్ భాగస్వామ్యంతో, సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన మల్టీ లింగ్వెల్ ఫిల్మ్ "కాంత"ను నిర్మిస్తోంది. ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్ లీడ్ రోల్ లో నటించగా, భాగ్యశ్రీ ఫీమేల్ లీడ్ గా, సముద్రఖని కీలక పాత్రలో కనిపించనున్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న కాంత ఫస్ట్ లుక్ పోస్టర్‌ను దుల్కర్ సల్మాన్ 13 సంవత్సరాల చిత్ర పరిశ్రమలో అద్భుతమైన ప్రయాణం పూర్తి చేసుకున్న సందర్భంగా విడుదల చేశారు. నిర్మాతలు విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ లో దుల్కర్ సల్మాన్ ను కొత్త హెయిర్ స్టైల్ తో కూడిన సూట్ లో అద్భుతంగా, ఇంటెన్స్ అవతార్ లో కనిపించారు. 1950ల మద్రాస్ నేపథ్యంలో తెరకెక్కిన "కాంత" ఆ ఎరాలో మానవ సంబంధాలు, సామాజిక, సంక్లిష్టతలను ప్రజెంట్ చేస్తోంది. దుల్కర్ సల్మాన్ 2012లో అరంగేట్రం చేసినప్పటి సక్సెస్ ఫుల్ గా కెరీర్ ని కొనసాగిస్తున్నారు. తన ప్రతిభ, అంకితభావంతో ప్రశంసలు అందుకున్నాడు. బెంగళూరు డేస్, కన్నుమ్ కన్నుమ్ కొలయాడితల్, ఓ కాదల్ కన్మణి, మహానటి & కురుప్ వంటి ప్రసిద్ధ చిత్రాల నుంచి సీతా రామం & లక్కీ భాస్కర్ వంటి ఇటీవలి భారీ విజయాలతో దూసుకుపోతున్నారు. "కాంత సినిమాను అభిమానులకు చూపించడమే కాకుండా, దుల్కర్ సల్మాన్ 13వ సంవత్సరం సినీ జీవితంలో అద్భుతమైన మైలురాయిని జరుపుకుంటున్నందుకు మేము చాలా సంతోషంగా ఉన్నాము" అని నెట్‌ఫ్లిక్స్‌లో గతంలో 'ది హంట్ ఫర్ వీరప్పన్' అనే డాక్యుమెంటరీ సిరీస్‌ను అందించిన చిత్ర దర్శకుడు సెల్వమణి సెల్వరాజ్ అన్నారు. "ఈ చిత్రం, నటుడి కెరీర్ లాగానే గొప్ప ప్రయాణాన్ని ప్రతిబింబిస్తుంది' అన్నారు. ఈ సినిమా రానా దగ్గుబాటి నేతృత్వంలోని స్పిరిట్ మీడియా రూపంలో రెండు ప్రముఖ నిర్మాణ సంస్థలను ఒకచోట చేర్చింది, ఇది అతని తాతగారు, దిగ్గజ డి. రామానాయుడు యొక్క అద్భుతమైన వారసత్వాన్ని ముందుకు తీసుకువెళుతుంది మరోవైపు, మలయాళ సూపర్‌స్టార్ మమ్ముట్టి కుమారుడు దుల్కర్ సల్మాన్ నేతృత్వంలోని వేఫేరర్ ఫిల్మ్స్ కూడా భాగమైయింది. భారతీయ సినిమాలో ఒక శతాబ్దానికి పైగా ఉన్న ఈ సమిష్టి వారసత్వం కలిసి వస్తోంది, వారి అద్భుతమైన ప్రతిభను, సామర్థ్యాలను తెరపైకి తీసుకువస్తోంది. అద్భుతమైన డిజైన్, బ్యాక్ డ్రాప్ తో ఈ పోస్టర్ అంచనాలను రేకెత్తిస్తుంది. ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్-ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. గొప్ప కథతో, కాంత తప్పనిసరిగా చూడవలసిన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ గా రూపొందుతోంది.

## దూసుకుపోతున్న మీనాక్షి చౌదరి



ఇండస్ట్రీలో చాలా మంది ఓవర్ నైట్ లో స్టార్స్ గా మారిపోయారు. కొంతమంది స్టార్ డమ్ కోసం ప్రయత్నిస్తున్నారు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో దూసుకుపోతున్నారు. కొంతమంది కొన్ని సినిమాలతోనే కనిపించకుండా పోయారు. ఇక మరికొంతమంది వరుస సినిమాలు చేస్తున్నారు. అయితే చాలా మంది భామలు వరుసగా సినిమాలు చేస్తున్నప్పటికీ అదృష్టం కలిసి రాక హిట్స్ అందుకోలేకపోతున్నారు. మరికొంతమంది మాత్రం హిట్స్ తో దూసుకుపోతున్నారు. పై ఫొటోలో కనిపిస్తున్న బ్యూటీ 4 నెలల్లో 3 హిట్లు అందుకుంది. అంతే కాదు ఆ సినిమాలు 850 కోట్ల కలెక్షన్స్ రాబట్టాయి ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఇప్పుడు స్టార్ హీరోలు కూడా ఆమె డేట్స్ కోసం ఎదురుచూస్తున్నారు. ఇంతకూ ఆ బ్యూటీ ఎవరో తెలుసా.? ఆమె ఎవరో కాదు ఇప్పుడు టాలీవుడ్ లో ఎక్కడ చూసినా ఆమె పేరే వినిపిస్తుంది. ఆ భామ ఎవరో కాదు లేటెస్ట్ సెన్సేషన్ మీనాక్షి చౌదరి. మీనాక్షి చౌదరి ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ.. బిజీగా మారింది. అక్కినేని హీరో సుశాంత్ హీరోగా నటించిన ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది మీనాక్షి చౌదరి. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది. రవితేజ హీరోగా నటించిన ఖిలాడి సినిమాలో తన అందంతో ఆకట్టుకుంది. ఇక బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసింది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ సినిమాలు చేస్తుంది ఈ అమ్మడు. తమిళ్ లో రీసెంట్ గా విజయ్ గోట్ సినిమాలో నటించింది. తెలుగులో వరుస హిట్స్ అందుకుంది. 4 నెలల్లో 3 హిట్లు అందుకుంది ఈ చిన్నది.

గత నాలుగు నెలల్లో మూడు హిట్స్ అందుకుంది ఈ చిన్నది. విజయ్ హీరోగా వెంకట్ ప్రభు దర్శకత్వం వహించిన ఈసినిమా 450 కోట్లకు వసూల్ చేసింది. ఈ సినిమాలో మీనాక్షి హీరోయిన్ గా చేసింది. మీనాక్షి హిట్ లిస్ట్‌లో చేరిన చిత్రం 'లక్కీ భాస్కర్'. వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది.బాక్సాఫీస్ దగ్గర రూ.100 కోట్ల వరకు రాబట్టింది. సంక్రాంతి కానుకగా బ్లాక్ బస్టర్ హిట్ కొట్టింది మీనాక్షి సంక్రాంతికి వస్తున్నాం సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఈ సినిమా ఏకంగా రూ. 300కోట్లకు పైగా వసూల్ చేసింది. ఇలా గత నాలుగు నెలల్లో మూడు హిట్స్ అందుకుంది ఈ చిన్నది.

# 'తండేల్'తో పాటు రిలీజ్ చేయట్లేదు..

## 'తండేల్' పక్కన రిలీజ్ చేస్తున్నాం

స్టార్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తమ్ముడు, టాలీవుడ్ హీరో సాయి రామ్ శంకర్ నటించిన కొత్త సినిమా 'ఒక పథకం ప్రకారం'. మలయాళ డైరెక్టర్ వినోద్ కుమార్ విజయన్ దర్శకత్వం వహించారు. గార్లపాటి రమేష్, వినోద్ కుమార్ విజయన్ నిర్మించారు. ఫిబ్రవరి 7న రిలీజ్ కాబోతున్న ఈ మూవీలో శృతి సోది, ఆషిమా నర్వాల్, సముద్రఖని కీలక పాత్రలు పోషించారు. ఇందులో సాయి రామ్ శంకర్ మల్టిపుల్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతున్నారు. సినిమా రిలీజ్ సందర్భంగా ఇచ్చిన తాజాగా ఇంటర్వ్యూలో పలు ఇంట్రెస్టింగ్ విషయాలు షేర్ చేసుకున్నారు సాయిరాం శంకర్. ఆ విశేషాలు తెలుసుకోండి

'విలన్ ఎవరో ఇంటర్వెల్ కు చెబితే రూ. 10,000 పట్టుకెళ్ళండి', 'పట్టుకుంటే 10 వేలు' అంటున్నారు. అసలు ఈ ఐడియా ఎవరిది? రెస్పాన్స్ ఎలా ఉంది? దీనికి ముందు ఇంకేమైనా ఆలోచించారా?

సాయి రామ్ శంకర్: రెస్పాన్స్ అయితే అద్భుతంగా ఉంది. సినిమా పేరు, రిలీజ్ అవుతుందన్న విషయం తెలియడానికి ఇది బాగా ఉపయోగపడింది. మొదటి నుంచి ఇదొక్కటే అనుకున్నాం. సినిమా చూశాక మా యూనిట్‌లో కీలక సభ్యులు 'పట్టుకుంటే పదివేలు' అని చెప్పడంతో దీన్నే ఫిక్స్ అయ్యాము.

### 'ఒక పథకం ప్రకారం' అంటున్నారు... టైటిల్ జస్టిఫికేషన్ ఏంటి?

సాయి రామ్ శంకర్: 'ఒక పథకం ప్రకారం' అంటే 80% క్రైమ్ జానర్ కథలకు వాడతాం. ఈ సినిమాలో ఉండే ప్రతి పాత్రకు ఎవరి ప్లానింగ్ వారికి ఉంటుంది. కాబట్టి 'ఒక పథకం ప్రకారం' అనే టైటిల్ సెలెక్ట్ చేసుకున్నాం.

### దర్శకుడికి ఇదివరకే ఇంటర్నేషనల్ అవార్డు వచ్చింది. ఆయన ఎక్స్‌పీరియన్స్ ఈ సినిమాకు ఎంత వరకు ఉపయోగపడుతుంది?

సాయి రామ్ శంకర్: ఆయన 17 ఏళ్లకే డైరెక్టర్ అయ్యారు. ఆయన నా ఫస్ట్ మూవీ తర్వాత నుంచి నా ఫ్రెండ్. మేం 2005 నుంచి 'చేద్దాం చేద్దాం' అనుకున్నాం. అన్నిటి మీద అవగాహన ఉన్న మంచి టెక్నీషియన్. ఆయన దర్శకనిర్మాతగా ఫాహద్ ఫాజిల్ తో రెండు సినిమాలు నిర్మించారు. తెలుగులో అలాగే దర్శక నిర్మాతగా సినిమాలు చేద్దామని చెప్పారు. మా ఇద్దరికీ ఉన్న కామన్ ఫ్రెండ్ వినీత్ ఉన్నారు. వీళ్లిద్దరూ కలిసి తెలుగులో చేద్దాం అనుకున్నపుడు నా పేరును అనుకున్నారు.

### సముద్రఖని గారితో వర్క్ చేశారు కదా. ఏం నేర్చుకున్నారు?

సాయి రామ్ శంకర్ : ఆయన ఆల్రెడీ సక్సెస్ ఫుల్ క్యారెక్టర్ ఆర్టిస్ట్, నటుడు. డైరెక్టర్ కి ఏం కావాలో అదే చేస్తారాయన.

### పూరి జగన్నాథ్ ట్రైలర్ చూశారా? ఆయన రియాక్షన్ ఏంటి ?

సాయి రామ్ శంకర్: అన్నయ్య ట్రైలర్ చూశారు. కొత్తగా ఉందని అన్నారు. అలాగే పట్టుకుంటే రూ. 10,000 గురించి కూడా చెప్పాను.

### ఈ సినిమాలో మీ పాత్ర ఏంటి?

సాయి రామ్ శంకర్: మూవీ 50 సెంటర్స్ లో రిలీజ్ అవుతుంది. ఇందులో నా పాత్ర క్రిమినల్ లాయర్. నెమ్మదిగా నా క్యారెక్టర్ లో ఒక్కో షేడ్ బయట పడుతుంది. క్రిమినలా లేకపోతే క్రిమినల్ లాయరా అనిపించేలా ఉంటుంది. అయితే ఈ సినిమాలో నా పాత్ర కోసం వన్ మంత్ ట్రైనింగ్, వర్క్ షాప్స్ కూడా చేశాను.

### సినిమాలో యాక్షన్ కి స్కోప్ ఉందా?

సాయి రామ్ శంకర్: ఆయన మలయాళ డైరెక్టర్ అయినప్పటికీ తెలుగు సినిమాలు, ఇక్కడి స్టైల్ బాగా ఇష్టం. 'మలయాళంలో ఓ పాయింట్ పట్టుకుని వెళ్ళిపోతారు. కానీ ఇక్కడ అలా కుదరదు, కష్టం' అంటారు డైరెక్టర్ విజయన్. కాబట్టి తెలుగు ఆడియన్స్ తగ్గట్టుగా ఫైట్ సీన్స్ ని, సాంగ్స్ ను డిజైన్ చేశారు. తమిళ ఫైట్ మాస్టర్ ఢిల్లీ బాబు ఫైట్స్ డిజైన్ చేశారు.

### సినిమా అంతా క్రైమ్ జానర్ లో సాగుతుందా? లవ్ స్టోరీ కూడా ఉంటుందా?

సాయి రామ్ శంకర్: ఇది లవ్ స్టోరీ బెస్ట్ క్రైమ్ మూవీ.

### షూటింగ్ చేసేటప్పుడు ఏదైనా మర్చిపోలేని అనుభవం?

సాయి రామ్ శంకర్: షూటింగ్ కోసం 25 డాగ్స్ తెచ్చాము. ఆ క్లైమాక్స్ సీక్వెన్స్ ఏకంగా 4 రోజులు చేశారు. ఆ టైంలో డాగ్ పైకి బయటకు రావడంతో, గ్రిల్ ఎక్కేశాను. లక్కీగా ఎస్కేప్ అయ్యాను. ఆ ఫైట్ చాలా బాగుంటుంది. ముందుగా ఒక క్లైమాక్స్ సీన్ తీసి, సరిపోట్లేదని మళ్లీ ఎక్స్టెండెడ్ వెర్షన్ తీశారు డైరెక్టర్. ఏడెనిమిది రోజులు క్లైమాక్స్ కోసమే షూటింగ్ చేశాం.

### ఈ మూవీ తర్వాత సాయి రామ్ శంకర్ కంటిన్యూగా సినిమాలు చేస్తారా?

సాయి రామ్ శంకర్: నాకు ఈ సినిమా మీద గట్టి నమ్మకం ఉంది. మధ్యలో ఫెయిల్యూర్ వచ్చినప్పటికీ, నాతో సినిమాలు చేయడానికి నిర్మాతలు వస్తున్నారు. ఈ సినిమా సక్సెస్ అవుతుందని హోప్ ఉంది.

### హీరోగా నటిస్తారా? లేదంటే ఇతర క్యారెక్టర్స్ కూడా చేస్తారా?

సాయి రామ్ శంకర్: ఏదైనా చేస్తాను. నా క్యారెక్టర్ బాగుంటే ఎలాంటి రోల్ అయినా చేస్తాను.తెలుగు సినిమాల్లో హిందీ యాక్టర్స్ ఎక్కువగా ఉంటున్నారు. తెలుగు యాక్టర్స్ నటించడానికి ముందుకు రావట్లేదని అంటున్నారు.

సాయి రామ్ శంకర్: నేను ఆల్రెడీ 'నేనింతే' సినిమాలో చేశాను. నాకూ అవకాశాలు వచ్చాయి. కానీ చేయడం కుదరలేదు.

'ఒక పథకం ప్రకారం' హీరోసాయి రామ్ శంకర్ ఇంటర్వ్యూ

### ఈ సినిమాకు, ఇంతకు ముందు చేసిన సినిమాలకు మధ్య తేడా ఏంటి?

సాయి రామ్ శంకర్: గతంలో ఇలాంటి ఇలాంటి సస్పెన్స్ జానర్ సినిమా, ఇంటెన్స్ ఉన్న క్యారెక్టర్ నేను చేయలేదు. నెల ట్రైనింగ్ తర్వాత రియాలిస్టిక్ గా చేశామన్న సంతృప్తి లభించింది.

### తెలుగులో మాత్రమే విడుదల చేస్తున్నారా? మలయాళంలో కూడా రిలీజ్ అవుతుందా?

సాయి రామ్ శంకర్: ఇప్పటికి తెలుగులో మాత్రమే. నెక్స్ట్ ఇతర భాషల్లో ప్లాన్ చేస్తున్నారు. కెమెరామెన్ రాజీవ్ గారు ఇండియన్ టాప్ కెమెరామన్లలో ఒకరు. అలాగే మలయాళంలో రెండు సూపర్ హిట్ సినిమాలకు దర్శకత్వం వహించారు. తెలుగు కూడా నేర్చుకున్నారు.

### 'ఒక పథకం ప్రకారం' విడుదల రోజు 'తండేల్' కూడా రిలీజ్ కాబోతోంది. మీరేం అనుకుంటున్నారు?


సాయి రామ్ శంకర్: పోటీ ఏముంది? మేము 'తండేల్'తో పాటు రిలీజ్ చేయట్లేదు. 'తండేల్' పక్కన రిలీజ్ చేస్తున్నాం.

### ఇటీవల కాలంలో వచ్చిన సినిమాలు లేదా వెబ్ సిరీస్‌లలో ఏదంటే ఇష్టం?

సాయి రామ్ శంకర్ : దృశ్యం. కథ చాలా బాగుంటుంది. మైండ్ లో నుంచి పోవట్లేదు.

### వెబ్ సిరీస్‌లకు బాగా డిమాండ్ పెరిగింది. మీరు ఏమన్నా చేస్తున్నారా?

సాయి రామ్ శంకర్: ఓ మైథలాజికల్ సిరీస్ చేస్తున్నాం. అందులో 60 ఏళ్ల ఓల్డ్ రోల్ నాది. ఇప్పుడు చేస్తున్న సినిమాల లిస్ట్ లో 'రీసౌండ్' ఉంది. ఇంకొన్ని చర్చల దశలో ఉన్నాయి.



## ఐటెంసాంగ్‌లో శ్రియ



యంగ్ హీరోల దగ్గర నుంచి సీనియర్ హీరోల వరకు అందరి సరసన సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది వయ్యారి భామ శ్రియ. ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒకప్పుడు స్టార్ హీరోయిన్ గా రాణించింది ఈ ముద్దుగుమ్మ. తెలుగులో స్టార్ హీరోలు కూడా ఈ అమ్మడి డేట్స్ కోసం ఎదురుచూసేవారు అప్పట్లో అంత బిజీగా గడిపింది శ్రియ. తెలుగులోనే కాదు తమిళ్ లోనూ సినిమాలు చేసి మెప్పించింది. నటనతో పాటు అందంలోనూ ఈ అమ్మడు అదరగొట్టింది. ఇక ఇప్పుడు నాలుగు పదుల వయసులోనూ శ్రియ తన అందాలతో ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం శ్రియ సినిమాలకు గ్యాప్ ఇచ్చింది. అడపదడపా సినిమాల్లో నటిస్తుంది. మొన్నామధ్య ఆర్ఆర్ఆర్ సినిమాలో చిన్న రోల్ లో కనిపించింది. ఇక ఇప్పుడు భర్త కూతురితో సమయాన్ని గడుపుతుంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. హాట్ హాట్ ఫొటోలతో కుర్రాళ్లను కవ్విస్తుంది ఈ చిన్నది. ఇక ఇప్పుడు అంతగా అవకాశాలు లేక ఫ్యామిలీతో విదేశాల్లో గడుపుతోంది. ఇదిలా ఉంటే శ్రియ ఫామ్‌లో ఉన్నప్పుడు హీరోయిన్ గా చేస్తూనే స్పెషల్ సాంగ్స్ లోనూ మెరిసింది. ఇదిలా ఉంటే ఇప్పుడు మరోసారి శ్రియ స్పెషల్ సాంగ్ లో కనిపించనుంది. ఓ స్టార్ హీరో సినిమాలో ఐటెం సాంగ్ లో శ్రియ నటిస్తుందని తెలుస్తుంది. ఆ హీరో ఎవరో కాదు తమిళ్ టాప్ హీరో సూర్య. సూర్య ప్రస్తుతం కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో రెట్రో అనే సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమా యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతుంది. ఈ సినిమాలో స్పెషల్ సాంగ్ లో శ్రియ నటిస్తుందని తెలుస్తుంది. ప్రేమికుల రోజు సందర్భంగా ఫిబ్రవరి 14న విడుదల చేయనున్నారని తెలుస్తుంది. త్వరలోనే దీని పై క్లారిటీ రానుంది. సంతోష్ నారాయణన్ సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది సమ్మర్ లో విడుదల కానుంది. మే నెలలో ఈ సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# చిన్న చిత్రాలే పెద్ద సౌండ్ చేస్తున్నాయి..

## 'భవానీ వార్డ్ 1997' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి

హారర్, సస్పెన్స్, థ్రిల్లర్ కాన్సెప్ట్‌తో 'భవానీ వార్డ్ 1997' చిత్రాన్ని జీడీఆర్ మోషన్ పిక్చర్, విభూ మీడియా సమర్పణలో చంద్రకాంత సోలంకి, జీడీ నరసింహా నిర్మించారు. ఈ మూవీకి జీడీ నరసింహా దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో గాయత్రీ గుప్తా, గణేష్ రెడ్డి, పూజా కేంద్రే, సాయి సతీష్, జబర్దస్త్ అప్పారావు, ఈశ్వర్ బాబు ధూళిపూడి తదితరులు నటించారు. ఈ మూవీ ఫిబ్రవరి 7న రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో సోమవారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ ఈవెంట్‌లో.. ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి మాట్లాడుతూ.. ''భవానీ వార్డ్ 1997' ఈ మూవీ టైటిల్ పోస్టర్‌ను నేనే లాంచ్ చేశారు. సాయి సతీష్ పిలవడం వల్లే నేను ఇక్కడకు వచ్చాను. సినిమా రిలీజ్ టైం దగ్గర పడుతుంటే టీంకు ఓ టెన్షన్ ఉంటుంది. ఈ సినిమాను ఎంతో కష్టపడి చేశారు. అది వీళ్ల మాటల్లోనే అర్థం అవుతోంది. ఇక ఆడియెన్స్ ఇచ్చే రిజల్ట్ కోసం వీరంతా ఎదురు చూస్తున్నారు. వీళ్ల టెన్షన్ పోగొట్టేందుకు, మోరల్ సపోర్ట్ ఇచ్చేందుకు వచ్చాను. కంటెంట్ ఉన్న సినిమాలే ఇప్పుడు ఆడుతున్నాయి. ఈ చిత్రంలో కంటెంట్ ఉందని నేను నమ్ముతున్నాను. నాకు హారర్ చిత్రాలంటే చాలా ఇష్టం. ఈ మూవీ పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను. చిన్న చిత్రాలే పెద్ద సౌండ్ చేస్తున్నాయి. ఇలాంటి సినిమాలకు మీడియా సపోర్ట్ ఇవ్వాలి. ఫిబ్రవరి 7న రాబోతోన్న ఈ మూవీని అందరూ చూసి సక్సెస్ చేయండి' అని అన్నారు. దర్శకుడు జి.డి. నరసింహా మాట్లాడుతూ.. 'మా సినిమా ఈవెంట్‌కు వచ్చి సపోర్ట్ చేసిన రాజ్ కందుకూరి గారికి థాంక్స్. సీనియర్ జర్నలిస్ట్ రాంబాబు గారు మాకోసం వచ్చి సపోర్ట్ చేశారు. ఈ ప్రయాణంలో నాకు అండగా నిలిచిన సాయి సతీష్ గారికి థాంక్స్. మా సినిమాలో ప్రతీ ఒక్కరూ అద్భుతంగా నటించారు. గణేష్, పూజా కేంద్రే ఇలా అన్ని పాత్రలకు మంచి రెస్పాన్స్ వస్తుంది. మ్యూజిక్ మీ అందరినీ



భయపెట్టేలా ఉంటుంది. విజువల్స్ చాలా కొత్తగా ఉంటాయి. ఫిబ్రవరి 7న మా చిత్రం రాబోతోంది. అదే రోజున తండేల్ కూడా రాబోతోంది. అన్ని సినిమాలు చూసి సపోర్ట్ చేయండి. హారర్ చిత్రాలను ఇష్టపడే వారందరికీ మా భవానీ వార్డ్ 1997 నచ్చుతుంది' అని అన్నారు. గణేష్ రెడ్డి మాట్లాడుతూ.. 'మా ఈవెంట్‌కు వచ్చిన రాజ్ కందుకూరి గారికి థాంక్స్. సీరియల్స్ నుంచి సినిమాకి రావడానికి నేను చాలా కష్టపడ్డాను. మేం పడ్డ కష్టాన్ని ఎవ్వరూ చూడరు. అందరూ అవుట్ పుట్‌నే చూస్తారు. ఈ సినిమా ట్రైలర్ అందరికీ నచ్చింది. సినిమా కూడా అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను. వదినమ్మ సీరియల్‌లో నాని పాత్రతో అందరూ నన్ను గుర్తు పడతారు. నన్ను మొదటి నుంచి సపోర్ట్ చేస్తున్న సాయి సతీష్ గారికి థాంక్స్. జి.డి. నరసింహా నాకు దర్శకుడిగా మాత్రమే కాకుండా సొంత బ్రదర్‌లా మారిపోయారు. పూజా కేంద్రే అద్భుతంగా నటించింది. మా చిత్రం ఫిబ్రవరి 7న రాబోతోంది. అందరూ చూసి సపోర్ట్ చేయండి' అని అన్నారు. పూజా కేంద్రే మాట్లాడుతూ.. 'మా ఈవెంట్‌కు వచ్చిన రాజ్ కందుకూరి గారికి థాంక్స్. నాకు ఇంత మంచి అవకాశాన్ని ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. పూర్తి హారర్ ఎలిమెంట్స్‌తో ఈ చిత్రం ఉంటుంది. ప్రతీ సీన్ చాలా ఇంపార్టెంట్. ఈ చిత్రంతో నేనేంటో ఆడియెన్స్ అందరికీ తెలుస్తుంది. మా టీంను అందరూ సపోర్ట్ చేయండి' అని అన్నారు. పర్వతనేని రాంబాబు మాట్లాడుతూ.. 'రేవు సినిమా తరువాత ఈ చిత్రాన్ని చూశాను. దర్శకుడు చాలా తక్కువగా మాట్లాడతాడు. కానీ ఈ సినిమాను అద్భుతంగా తీశాడు. మా సాయి సతీష్ అద్భుతంగా నటించాడు. ఇకపై ఆర్టిస్ట్‌గా బిజీ అవుతాడేమో అని అనిపిస్తోంది' అని అన్నారు. సాయి సతీష్ మాట్లాడుతూ.. 'ఇండస్ట్రీలో రాజ్ కందుకూరి గారు నాకు ఎప్పుడూ సపోర్ట్ ఇస్తూనే ఉంటారు. మా పర్వతనేని రాంబాబు అన్న నాకు బ్యాక్ బోన్‌లా వెన్నంటే ఉంటారు. ఇంత మంచి పాత్రను నాకు ఇచ్చిన మా దర్శకుడు జీడీ నరసింహకు థాంక్స్. ట్రైలర్ అందరికీ నచ్చింది. సినిమా కూడా అందరికీ నచ్చుతుంది. ఫిబ్రవరి 7న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ నిస్సి జస్టిన్ మాట్లాడుతూ.. ''భవానీ వార్డ్ 1997' సినిమాను నాకు ఇచ్చిన దర్శకుడు జీడీ నరసింహ గారికి థాంక్స్. ట్రైలర్ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నా. సినిమా అందరికీ నచ్చేలా ఉంటుంది. ఫిబ్రవరి 7న మా సినిమాను చూసి సక్సెస్ చేయండి' అని అన్నారు. కెమెరామెన్ అరవింద్ మాట్లాడుతూ.. ''భవానీ వార్డ్ 1997' సినిమాకు ఎన్నో కష్టాలు పడ్డాం. ఎన్ని సవాళ్లు ఎదురైనా కూడా చివరకు సినిమాను ఫినిష్ చేశాం. ఫిబ్రవరి 7న ఈ మూవీని ఆడియెన్స్ ముందుకు తీసుకు రాబోతున్నాం. ఈ ప్రయాణంలో నాకు సపోర్ట్‌గా నిలిచిన దర్శక, నిర్మాతలకు, ఆర్టిస్టులకు థాంక్స్' అని అన్నారు.


Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756